సంపుటము - V
నెం. 1

23 ఏప్రిల్, 1998
గురువారము
(శక సం. 1920
వైశాఖ - 3)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

పేజి నెం.

1. సభాకార్యక్రమము : ... 1
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. లఘు చర్చ :
   రైతుల సమస్యం గురించి.
3. సభా సమక్షంలో ఉంచిన పత్రము ... 96

---

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1999

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ పి. చంద్రశేఖర్<br>శ్రీమతి కె. ప్రతిభా భారతి<br>శ్రీ కర్రా సుబ్బారెడ్డి<br>శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్<br>శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేషన్ |
| కార్యదర్శి | : శ్రీ ఎస్. డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ టి. వి. శర్మ<br>శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |
| ఉప కార్యదర్శులు | : శ్రీ కె. తుల్జానందసింగ్<br>శ్రీ అహమద్ అతావుల్లా<br>శ్రీమతి టి. అంజనీబాయి<br>శ్రీ టి. వి. సత్యనారాయణ<br>శ్రీ కె. వి. డేవిడ్ జ్ఞానకన్ |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఖాజామొయినుద్దీన్<br>శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ ల్తైకూర్ రెహమాన్ అన్సారి<br>శ్రీ ఆర్. అంజయ్య<br>శ్రీ సయ్యద్ అహమద్<br>శ్రీ ఎస్ వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి. కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణరావు<br>శ్రీ పి. వెంకటరామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదమూడవ సమావేశము: ఇరవై ఐదవ రోజు)

---

గురువారము, ఏప్రిల్ 23, 1998.

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

### వాయిదా తీర్మానము అనుమతి గురించి.

(అంతరాయం)

(కాంగ్రెసు, సి.పి.ఐ., సి.పి.ఐ. ఎం. సభ్యులు) శ్రీమతి లక్ష్మీపార్వతి మరియు తదితర సభ్యులు తమ ఎడ్జర్న్‌మెంట్ మోషన్ నోటీసుల అనుమతికై నిలబడినారు).

మిస్టర్ స్పీకర్:- దీనికి కేకలెందుకండి? You have given notices, you can ask for it. You are entitled to raise the issue. Why do you make the slogans? It is not correct.

I have received the notices of adjournment motion given by S/Sri P. Ramayya N. Raghava Reddy, J. Venkaiah, M.A. Gafoor, Ch. Raja Reddy, N. Ramamohana Rao, Smt. P. Bharathi, S/Sri N. Narasimha Reddy, S. Venkataveeraiah, K. Venkatnarasaiah Kunja Bojji, K. Ramulu, T. Chenchaiah, J. Ranga Reddy, D. Rajagopal, Ch. Rajeswara Rao, P. Nageswara Rao, V.Satyanarayana, Ch. Vittal Reddy, D. Chinamallaiah, K. Subba Raju, M. Anjaneyulu, G.M.N.V. Prasad, K. Rama Krishna, G. Mallesh, V. Abbaiah, U. Narayana Rao, M.B. Chowhan, P. Saraiah, B. Pullaiah, G. Demudu, G. Yadagiri Reddy, P. Janardhan Reddy, M. Kodanda Reddy, Gade Venkat Reddy, Dr. D.L. Ravindra Reddy, J.C. Diwakar Reddy, K. Lakshminarayana, D.S. Redya Naik, D. Nagender, E. Pratap Reddy, T. Jeevan Reddy, N. Varadarajula Reddy, S. Sambaiah, Y.S. Vevekananda Reddy, M. Sikhamani, G. Venkat Reddy, N. Venkata Rama Raju, K. Rambhupal Reddy, R. Damodhar Reddy, Devineni Rajasekhar, G. Muddukrishnama Naidu, Kothakota Prakash Reddy, Gade Lingappa, M. Narsimhulu, Smt. N. Lakshmi Parvathi, S/Sri T.S.L. Naiker H. Appaiah Dora, P. Indra Reddy,

and Y. Kista Reddy with regard to the observation of Bandh throught the State on 23-04-1998 in support of farmers to prevent continuing suicides by farmes in response to the Joint Call given by Rythanga Atmahatayala Nivaarana Akilapaksha Committee seeking urgent action to waive off farmers debt of both public financial institutions and private lenders following successive crop failures. It has been disallowed. If you want to discuss it, you come in another form.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):- రైతులు ఇప్పటికే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు సర్.

మిస్టర్ స్పీకర్:- మొన్న డిస్కస్ చేసారు కదా.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):- చర్చలు జరిగినప్పటికీ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది?

శ్రీ పి. ఇంద్రారెడ్డి (చేవెళ్ళ):— ఈ రోజు క్వశ్చన్ అవర్ వద్దు. పోలీసులు రైతులందరిని రాత్రికి రాత్రి అరెస్టు చేశారు.

శ్రీ కె. రామకృష్ణ:- సర్. మీరు కూడా రైతే కదా. అలా చేయండి.

Mr. Speaker:- The issue has been discussed in the House in this session itself. How can you discuss it again?

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగామ):- రైతులకు మద్దతుగా బంద్ ప్రకటించారు, మన అసెంబ్లీ కూడా మద్దతు ప్రకటించాలి రైతులను కాపాడాలి సర్.

Mr. Speaker:- I am sorry. I will permit you after question hour. You bring any new issue, I will definitely consider it. What is the new issue in this? With regard to the suicides by farmers we have discussed in the present session. Why do you repeat it again? Let the Bandh take place. If there is any untoward incident then you can raise the issue.

శ్రీ ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ):- మన రాష్ట్రంలో 70 శాతం మంది రైతులు, వ్యవసాయ కార్మికులు వున్నారు. ప్రస్తుతం నెలకొని వున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొని మీరు చర్చకు అనుమతించాలి. రైతుల ఆత్మహత్యలు 300కు పైగా పెరిగాయి.

Mr. Speaker :- I may tell you that under special circumstanes I will allow you to raise it after question hour, otherwise, rules do not permit us. I am not denying your right. You are entitled to raise it but I will allow you after question hour and it the Government wants they will reply.

Sri N. Narasima Reddy:- No, Sir. Other Members standing in the aisle of the House said "No Sir".

Mr. Speaker:- There is no new thing in this adjourment motion. It has been discussed earlier. Where is the new incident now?

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- సర్, మా అందరి డిమాండూ ఒక్కటే మీరు ఎలాగైనా చర్చకు అనుమతించాలి.

Mr. Speaker:- Yes, I will permit you after question hour but not now. I can wait upto 10' clock.

(Interruptions)

Kondanda Reddy Garu I will permit after question hour. One from each political party will be allowed to speak on the
9.10 ఉ. subject. You raise it after question hour, I will allow it since it is a serious issue.

శ్రీ డి. రాజగోపాల్:- అన్నీ వాయిదావేసి దీనిపై చర్చకు అనుమతినివ్వండి.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:-రైతులను కాపాడాలి.

శ్రీ డి. రాజగోపాల్:- రైతుల గురించి ఇప్పుడు చర్చించాలి క్వశ్చన్ అవర్ వాయిదా వేయండి రైతుల గురించి చర్చించేందుకు అవకాశం ఇవ్వండి--- రైతుల ఆత్మహత్యలు ఆపాలి, ఆపాలి, రైతుల అప్పులను మాపి చేయాలి రైతుల ప్రైవేటు అప్పులను రద్దు చేయాలని (ప్రతిపక్ష సభ్యులు నినాదాలు చేయసాగారు).

Mr. Speaker Why do you deviate? It was discussed earlier in the same session How can I take up? Let the Bandh take place. If there is any untoward incident then you can raise it. I request you all to take your seats.

(ప్రతిపక్ష సభ్యులు "రైతులపై అన్ని రకాల అప్పులు మాపీ చేయాలి" "రైతుల ఆత్మహత్యలు ఆపాలి ఆపాలి", అని నినాదాలు చేయసాగారు).

Once it was discussed. It cannot be allowed under adjournment motion. Don't waste the time of the House.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- మీరు కూడా రైతు కుటుంబం నుండి వచ్చారు. ప్రభుత్వం స్పందించడం లేదు. మీరయినా స్పందించి మాకు మాట్లాడడానికి అవకాశం ఇప్పించండి. అడ్జర్న్‌మెంట్ మోషన్ అలౌ చేస్తానని చెప్పండి, మేమంతా మా సీట్లలో కూర్చుంటాము.

(అంతరాయం)

Mr. Speaker:- I don't adjourn the House. I am very clear. Once again I am making it clear that this subject has been discussed earlier in the House. Evern then I will permit you to raise it after the Question Hour.

శ్రీ డి. రాజగోపాల్:- రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యవైఖరి నశించాలి, నశించాలి అన్ని రకాల అప్పులు రద్దు చేయాలి, రద్దు చేయాలి.

Mr. Speaker:- I am appealing to the Floor Leaders that I will permit you after question Hour. This has been discussed on the Floor of the House. It cannot be repeated through adjournment motion. It is incorrect.

(Interruptions)

Even then, I will permit you after question hour. I will go according to the procedure.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- మొట్టమొదటిసారిగా వాయిదా తీర్మానం కోరుతూ ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద 60 మంది ఎం.ఎల్.ఏలు సంతకాలు పెట్టారు. శాసనసభ చరిత్రలో ఇది మొట్టమొదటిసారి...

శ్రీ డి. రాజగోపాల్:- రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి, మొండి వైఖరి నశించాలి, నశించాలి.

Mr. Speaker:- Since the adjournment motion has been disallowed, it is not proper to allow it now. I will allow you after question hour.

(At this stage all the Opposition Party Members sat in the Well of the House.)

(శ్రీ డి. రాజగోపాల్, శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి పోడియంవద్దకు చేరి అంతరాయం కలిగించారు.)

మిస్టర్ స్పీకర్:- ఒక ఇష్యూ గురించి ఈ సెషన్‌లో మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన తరువాత మళ్ళీ ఎలా మాట్లాడడానికి ఉంటుంది, ఈ ఇష్యూ గురించి ఆల్‌రెడీ మాట్లాడడం జరిగింది.

(అంతరాయం)

I will wait upto 10'0 Clock. It was discussed earlier.

(Interruption by Sri N. Narsimha Reddy)

I am sorry. I do not allow.
9.20
ఉ. శ్రీ కె. యాదగిరిరెడ్డి:- రాష్ట్ర ప్రభుత్వం అప్పులపై మారటోరియం ప్రకటించాలి. డెట్ రిలీఫ్ యాక్ట్ తీసుకురావాలి.

(అంతరాయం)

Mr. Speaker:- I will wait upto 10'0 clock. I cannot deviate from the rules. I will stick to my procedure.

శ్రీ పి. సారయ్య (పర్కల్):- రైతుల ఆత్మహత్యలను ఆపాలి. ఇది ప్రభుత్వానికి మంచిది కాదు.

శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి):- పార్లమెంటు ఎన్నికల ముందు అప్పులపై మరటోరియం ప్రకటిస్తానని చెప్పారు.

(అంతరాయం)

Mr. Speaker:- If there is any new issue, I would have permitted you. Even then I will permit you after question hour.

(Interruptions)

It is left to you. I cannot relax anything. I request the Members to resume their seats.

(Interruptions)

I don't allow any one during question hour.. what is the new issue in this? During Bandh if any untoward incident takes place then you are entitled to raise it. You are not entitled to raise an issue which has already been discussed on the Floor of the House.

Sri Ch. Rajeswara Rao (Siricilla):- One submission, Sir.

Mr. Speaker:- What is your submission? Suggest me how to run the House. Before that you ask your Members to take their seats.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజిరెడ్డి:- రైతుల ఆత్మహత్యలు రోజు రోజుకి పెరుగుతున్నాయి.

శ్రీమతి పి· భారతి:- రైతులను ప్రయివేటు వ్యక్తుల పరం చేస్తుంటే ఈ ప్రభుత్వం ఎందుకు? రైతులను అవినీతి వ్యాపారస్థుల పాల్జేస్తున్నారు· రైతులను మధ్య దళారీలు దోపిడిలు చేస్తున్నారు సరైన మార్కెట్ కల్పించడంలేదు·

(అంతరాయం)

Mr. Speaker:- (Addressing Sir D. Rajagopal). I gave mike to your leader. You are not allowing your leader to speak.

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఈ రోజు ప్రత్యేకమైన వాయిదా తీర్మానం ఇచ్చాము· రాష్ట్ర వ్యాప్తముగా అన్ని రైతు సంఘాలు 9 రోజులుగా అనేక సంఘటనలను ప్రభుత్వం దృష్టికి తెచ్చాయి. రైతుల ఆత్మహత్యను అరికట్టాలని, అప్పులను రద్దు చేయమని మేము ఇక్కడా చెప్పాము· బి·ఎ·సి·లో కూడా చెప్పాము· ముఖ్యమంత్రిగారు వాగ్దానము చేశారు· ఈ రోజు రాష్ట్ర వ్యాప్తముగా మొత్తం రైతాంగం బంద్ జరుపుతోంది·

(అంతరాయం)

మమ్మల్ని మాట్లాడనివ్వరా?

Mr. Speaker:- I will not allow discussion. What is your submission in regard to running the House?

(Interruptions)

Why don't you listen to me?

శ్రీ సిహెచ్· రాజిరెడ్డి:- రైతులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారు· ఆత్మహత్యలు చేసుకొంటున్నారు·

Mr. Speaker:- (Addressing Sri Ch: Rajeswara Rao) you control your Members first, other wise, I am unable to hear your submission.

(Interruptions)

you are not following your leaders. Let the leaders express their opinion. Please take your seats.

9.30 ఉ. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, తమరు అధ్యక్ష స్థానంలో వున్నారు. ఈ సభా గౌరవాన్ని కాపాడేవిధంగా కార్యక్రమాలను నిర్వహించవలసిన బాధ్యత మీప్పైన వుంది. మేము మిమ్ములను ఇబ్బంది పెట్టము. మీతో అన్ని విధాలుగా సహకరిస్తాము. అయితే రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం బంద్‌ను పాటిస్తున్నారు. లక్షలాది మంది రైతులు బాధలు పడుతున్నారు. వారి మనస్సులలోని బాధను మీకు చెప్పవలసిన అవసరం ప్రజాప్రతినిధులుగా మాకు వుంది అందువల్ల ఈ సమావేశాలను ఉపయోగించుకుని వారి బాధలను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలన్నదే మా కోరిక. ప్రభుత్వం వారు ఎన్నికలకు ముందు రైతులకు చేసిన వాగ్దానాలను అమలు పరచడానికి ఇక్కడ ప్రకటన చేస్తే తప్పకుండా మేము శాంతిస్తాము. మౌనం వహిస్తే అందోళన చేస్తాము. అవసరం అయితే తమరు సభను అడ్జర్న్ చేయండి. మనమంతా చర్చించుకుందాము.

Mr. Speaker:- O.k., don't go into the subject.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, రైతుల ఆత్మహత్యల విషయంలో మేము యిక్కడ చెప్పడానికి అవకాశం కల్పించాలి. వారు అప్పుల భారంతో చనిపోవడం జరిగింది. కల్తీ పురుగుల మందుల వల్ల పంటలు నాశనం అయ్యాయి. విత్తనాలను కూడా వారు అప్పుగా తీసుకున్నారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- రైతు సమస్యల గూర్చి కూడా యిక్కడ మాట్లాడనియరా?

Mr. Speaker:- It is the duty of the Floor Leaders to suggest measures to run the House during critical situations. (Addressing Sri P. Janardhan Reddy) Don't raise the issue on which you have given notice.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- కల్తీ పురుగుమందుల వల్ల పంటలు నాశనం అయినాయి.

(అంతరాయం)

నేను అన్ పార్లమెంటరీగా ఏమి మాట్లాడటం లేదు. రాష్ట్రంలో రైతుల సమస్యలు చాలా వున్నాయి. అవి అతి తీవ్రంగా వున్నాయి. అందువల్ల వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. మొట్టమొదటిసారిగా అన్ని పార్టీలకు చెందిన వారము రైతు సమస్యల గూర్చి ఈ విషయమ్పై తమకు తెలుపాలనుకున్నాము. అందుకోసం ఇక్కడ అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాము. మాకు ఈ సమస్యప్పై చర్చించేందుకు

అవకాశం యివ్వండి. మేము మనవి చేసేది ఏమంటే రైతుల సమస్యల గూర్చి చర్చించవలసిన అవసరం వుంది కాబట్టి క్వశ్చన్ అవర్‌ను ప్రక్కనబెట్టి దీనిని తీసుకోండి. లేదా సభను అడ్జోర్న్ చేసి, చర్చ చేసి సమస్యను పరిష్కరించాల్సిందిగా మనవి చేస్తున్నాను. రైతులు, కార్మికులు ఓట్లు వేయడం వల్లనే మనం యిక్కడికి వచ్చాము. రైతుల సమస్యలు చర్చించడానికి, వారి బాధలు యిక్కడ చెప్పడానికి మాకు అవకాశం యివ్వండి. మైకు కట్ చేస్తున్నారండీ. మైకు కట్ అయింది.

మిస్టర్ స్పీకర్:- మీ మైకు రామయ్యగారికి పోయింది.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా న్యాయాన్ని, తమరిని కానీ ఇబ్బంది పెట్టడం మా ఉద్దేశ్యం కాదు. తమరు గమనించవలసిన విషయం ఒకటి వున్నది. రాష్ట్రంలో 70 శాతం రైతాంగం వుంది. వారంతా వ్యవసాయమే బ్రతుకు తెరువుగా జీవిస్తున్నారు. అప్పులు తీర్చుకోలేక దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు- అప్పుల భారంతో వారు ఆత్మహత్యలు చేసుకుంటే ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు.

(అంతరాయం)

అప్పుల భారాన్ని ప్రభుత్వం నుండి 20 శాతం, ప్రయివేటు నుండి 80 శాతం వారు తీసుకోనడం జరిగింది. దానిని తీర్చే పరిస్థితి లేక ఈ విధంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారలా వుంటే ఈ ప్రభుత్వం వారి సమస్యల గూర్చి యిక్కడ చర్చించేందుకు కూడా అనుమతించకపోవడం అన్యాయం.

Mr. Speaker:- You are a senior Member. I expected submission from you with regard to the running of the House during critical situations. This is not correct.

(Interruptions)

I am seeking opinion from the Floor Leaders whereas you are going into the subject. That is not the opinion at all.

9.40 ఉ.

(అంతరాయం)

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, రైతాంగాన్ని అరెస్టు చేశారు.

(అంతరాయం) (అంతరాయం)

(శ్రీ టి. జీవన్‌రెడ్డి మొదలైన శాసన సభ్యులు వెల్‌లో నిలబడి తెలుగుదేశం ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానం నశించాలని నినాదాలు చేశారు.)

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):- అధ్యక్షా, మిమ్ములను ఇబ్బంది పెట్టాలని లేదు. రాష్ట్రంలో 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొంటే ఈ రోజు బంద్ కాల్ ఇచ్చి రైతులు శాంతియుతంగా ఆందోళన చేస్తూవుంటే వాళ్లని హెరాస్ చేస్తున్నారు, ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- అసలు బంద్ మొదలు అయిందో లేదో మీకు తెలియదు, నాకు తెలియదు. మొదలుఅయితే సాయంత్రం వరకు బంద్ జరుగుతుంది. ఏదైనా ఇన్సిడెంటు జరిగితే మీరు రెయిజ్ చేయవచ్చు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, రైతులు శాంతియుతంగా ఆందోళన చేస్తున్నారు. పోలీసులు లాఠీ చార్జ్ చేయడం వాళ్లను అరెస్టు చేయడం జరుగుతున్నది. వాళ్లను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నారు.

Mr. Speaker:- You are misusing the opportunity given to you.

(Interruptions)

I have announced that the Adjournment Motions have been disallowed.

Sri Asaduddin Owaisi (Charminar):- Mr. Speaker Sir, hundreds of farmers are being arrested in view of the bandh called by the 13 farmers associations in the state today. I request you to kindly allow the Adjournment Motion or else adjourn the House and convene a meeting with all the Floor Leaders.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):-అధ్యక్షా, గతంలో కూడఏదైనా ఎడ్జర్నమెంటు మోషన్ [illegible] అవర్ [illegible] చేశారు. ఈ మ్యాటర్ [illegible] మీరు హౌస్‌లో చర్చకు పర్మిషన్ ఇచ్చారు. ఈ రోజు ఇంతమంది శాసన సభ్యులు ఆందోళన చెందుతున్నారు బయట రైతులు అంతా బంద్ నిర్వహిస్తున్నారు. వాళ్లకి సానుభూతితో మీరు స్పందించండి. చర్చకు పర్మిషన్ అడుగుతున్నాము తప్ప ఏమి లేదు.

(అంతరాయం)

Mr. Speaker· Please let me hear what the Government's view.

శ్రీ పి· అశోక్ గజపతిరాజు:- అధ్యక్షా, ఈ విషయాన్ని క్వొశ్చన్ అవర్ తరువాత చర్చించడానికి ఎటువంటి అభ్యంతరం లేదు·

(అంతరాయం)

శ్రీమతి ఎన్· లక్ష్మీపార్వతి:-అధ్యక్షా, ఈ రోజు ప్రతిపక్ష శాసన సభ్యులు అంతా పట్టుపడుతున్నారు· మీరు దయచేసి క్వొశ్చన్ అవర్ పోస్టుపోన్ చేసి చర్చ మొదలు పెట్టండి·

Mr. Speaker:- Please let me hear the view of the Government.

Sri P. Ashok Gajapthi Raju:- Immediately after the Question Hour, let us have a discussion on this issue. ప్రభుత్వానికి ఈ విషయంలో చర్చించడానికి ఎటువంటి అభ్యంతరం లేదు· చర్చించాలంటే మీరు ఖచ్చితంగా చర్చ పెట్టండి· దాంట్లో అనుమానం లేదు క్వొశ్చన్ అవర్ అయిన వెంటనే దయచేసి చర్చ పెట్టండి· ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు·

(అంతరాయం)

అధ్యక్షా, క్వొశ్చన్ అవర్ అయిన వెంటనే తీసుకోవచ్చు· వారు ఇష్టం వచ్చిన విషయాలు చెప్పవచ్చు· ప్రభుత్వం ఏమి చేస్తుందో తమరి ద్వారా ప్రజలకు చెప్పడానికి ఎటువంటి అభ్యంతరం లేదు· రైతుల సమస్యల పట్ల ప్రభుత్వం పట్టుదలతో ఉండడంవల్లనే ఏ రాష్ట్రంలో జరగని విధంగా రైతాంగానికి రాయితీలు ఇవ్వడం జరిగింది· వాళ్ళు ఏమైనా సలహాలు ఇస్తే స్వీకరించడానికి, స్వీకరించి పనిచేయడానికి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తుంది· దయచేసి వాళ్లను సీట్లలో కూర్చొమనండి· క్వొశ్చన్ అవర్ అయిన వెంటనే వారు చెప్పింది అంతా వినడానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు· సభకు తమ ద్వారా ఒక అప్పీలు చేస్తున్నాను·

Mr. Speaker:- Be serious about the issue.

(Interruptions)

Sri T. Jeevan Reddy:- You Adjourn the House and convene a meeting with the Floor Leaders.

(Interruptions)

Sri P. Ashok Gajapathi Raju:- Let the Question Hour be over. Immediately after Question Hour, we will discuss that issue Otherwise. అది వారికి శ్రేయస్కరం కాదు, ప్రజలకు అంత కన్నా శ్రేయస్కరం కాదు అని మీ ద్వారా నేను సభ్యులకు మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

(శ్రీ పి. ఇంద్రారెడ్డి మొదలైన సభ్యులు వెల్‌లో నుంచొని రైతు వ్యతిరేక వ్యవసాయ శాఖా మంత్రిని భర్తరఫ్ చేయాలని నినాదాలు చేశారు.)

(అంతరాయం)

(శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు మొదలైన వారు వెల్‌లో నుంచొని ఎలుకల మందు, 5 కోట్ల రూపాయలని నినాదాలు చేశారు.)

(అంతరాయం)

9.50 ఉ. ("ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు నశించాలి",

"రైతు ఆత్మహత్యలను ఆపాలి",

"రైతుల ఆత్మహత్యలపై ప్రభుత్వ వ్యతిరేక వైఖరి నశించాలి", అని ప్రతిపక్ష సభ్యులందరూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.)

(అంతరాయం)

("యూరియా కుంభకోణం నశించాలి", అని ఈ సందర్భంలో కొందరు తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు నినాదించారు.)

(అంతరాయం)

శ్రీ పి. సారయ్య:- "రైతుల ఆత్మహత్యలను వెంటనే ఆపాలి".

Mr. Speaker:- Let me tell my opinion. Why don't you hear the Chair.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- మీరంటే గౌరవం ఉంది సర్, వారి పద్ధతులే బాగోలేవు.

Mr. Speaker:- Why don't you have patience to hear the Chair? It is not good. I am following the rule. YOu should understand.

(Interruptions)

No, I am very sorry. Please take your seats.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- రాష్ట్రం అంతా రైతుల గోడుతో తగలబడుతుంటే మీరు మాకు మర్యాద చెబుతారా?

Mr. Speaker:- Please co-operate withe tthe Chair. You please listen to me atleast. After my decision, you can demand whatever you want.

(Interruptions)

You are all senior Members. You are supposed to control your Members.

(Interrutpions)

After hearing the Chair, you can demand whatever you want. You are at liberty to ask me. I have to respond what the Leaders have said.

(Interruptions)

If you want to listten to the Chair, you should all resume your seats and then only the House can be in order. Atleast you be silent. First you listen to me what I say.

(Interruptions)

There is a procedure that whenever such a situation arises, the Chair has to seek the opinion of the Leaders.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వానికి, కేంద్ర ప్రభుత్వానికి పట్టడంలేదు.

Mr. Speaker:- I cannot run away from the opinion of the House. I am with you. I am for the farmers.

(Interruptions)

After my decision, you can resort to any action. First you co-operate with the Chair.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- హోం మినిస్టర్‌గారు 20,000 మంది రైతులను అరెస్టు చేయించి మంచిగా కూర్చుని ఉన్నారు. ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలో చేయండి సర్.

Mr. Speaker:- You have to hear the Chair. I cannot argue with you individually. I have to obey the opinion of the House. I have got some system to be followed. You have made a demand for which I have already replied.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- హౌస్ ఎడ్జర్న్ చేయండి సర్.

Mr. Speaker:- You have demanded something and I have replied to it.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- దయచేసి రైతుల సమస్యలను అర్థంచేసుకోండి.

Mr. Speaker:- I have heard the opinion of the various political party leaders about the issue. Let me say my opinion.

(Interruptions)

Since Adjournment Motions have been disallowed I cannot take them up for discussion.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎలా చేయండి సర్. మీకు రైతులంటే అపేక్ష ఉందని నాకు తెలుసు. రైతుల మీద దయ ఉంచండి.

Mr. Speaker:- Yes, I am in favour of them. Already this subject has been discussed earlier in this House.

(Interruptions)

Sri T. Jeevan Reddy:- Adjourn the House and convene a meeting with the Floor Leaders.

Mr. Speaker:- The Question Hour is deemed to have taken place. Now, you discuss on that issue, I am permitting you.

(Interruptions)

I am telling you that all the questions are deemed to have been answered. I am permitting you, now you discuss on it and the Government will reply.

(Interruptions)

Straightaway I am allowing you, you discuss on the farmers' issue. It is already 10.00 a.m. All the questions are deemed to have been answered. Now you discuss on this issue.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- క్వశ్చన్ అవర్ డీమ్డ్ టు హావ్ బీన్ ఆన్సర్డ్ అంటే ఎట్లా?

Mr. Speaker:- When all the questions are deemed to have been answered, you have no right to ask again.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- హౌస్ ఎడ్జర్న్ చేయండి, తరువాత డిస్కషన్ పెట్టండి.

Mr. Speaker:- I am permitting you to discuss on the farmers' issue.

(Interruptions)

I will follow the procedure. When you have demanded a discussion, I am permitting you to discuss. Since time is over for Question Hour, all the questions are deemed to have been answered.

10.00 ఉ. శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, అధ్యక్షా ..

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, హౌస్‌ను అడ్జర్న్ చేయండి. తరువాత డిస్కషన్ చేయవచ్చు.

Mr. Speaker:- I am permitting for discussion. If you are interested you discuss. I have no objection. I am sorry. I do not adjourn the House at any cost. Why are you interested in adjourning the House? I do not understand. Do not go for competition. You stick to the procedure. I have allowed for discussion. You discuss. The question hour is deemed to have been answered. Earlier also I told the same.

శ్రీ పి. రామయ్య:- హౌస్‌ను అడ్జర్న్ చేయండి సార్. అంతా సర్దుకున్న తరువాత డిస్కస్ చేయవచ్చు.

Mr. Speaker:- I am sorry. You discuss. I will ask the Government to give reply. I cannot help. You have no right to ask for adjourning the House. Adjourning the House is the prerogative of the Speaker. How can you demand? How can you demand the Chair to adjourn the House?

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- హౌస్‌ను అడ్జర్న్ చేసి తరువాత డిస్కషన్ మొదలుపెట్టండి.

Mr. Speaker:- It is my prerogative to adjourn the House. You cannot demand to adjourn the House. If you are interested you discuss.

శ్రీ పి. అశోక్ గజపతి రాజు:- అధ్యక్షా, వారు చెప్పినట్లుగా రైతాంగం ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు. వారి ఇబ్బందులను తీర్చడానికి మేము ఎన్నో మెజర్స్ తీసుకున్నాము. వారి ఆత్మహత్యలపైన సలహాలు ఇవ్వమనండి.

(Interruptions)

Mr. Speaker:- Why should I adjourn the House? I have allowed for discussion. You start the discussion, otherwise, I have to ask somebody else to start the discussion. Mr. Janardhan Reddy, do you start the discussion? Ramaiah garu, do you start? Bal Reddy, do you start? Mr. Owaisi, do you start?

(Interruptions)

Adjourning the House is the prerogative of the Chair. I have already told it. How can you say it? it is most strange that you are asking for adjournment.

Sri P. Ashok Gajapathi Raju:- Sir.

Mr. Speaker:- Nobody wants to discuss the farmers' problems?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if it can be implemented I request you to start the debate. If they want I will also ask the Minister for Agriculture to give reply.

Sri Ch. Rajeswara Rao:- You adjourn the House.

Mr. Speaker:- Rajeswara Rao garu, adjourning the House is the prerogative of the Speaker. How can you demand since the adjournment motion has been disallwed there is a policy not to allow discussion on the adjournment motion. I will give you later. In the middle of the discussion I will give you opportunity. You start the discussion first. I have put it for discussion. I do not adjourn the House.

(స్పీకర్ పోడియం వద్ద బైఠాయించిన కాంగ్రెస్, సి.పి.ఐ., సి.పి.ఎం. సభ్యులు "రైతులపై ప్రభుత్వ వ్యతిరేక వైఖరి నశించాలి, రైతుల ఆత్మహత్యలను ప్రభుత్వం ఆపాలి, రైతు సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి", అంటూ నినాదాలు చేయసాగారు.)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అధ్యక్షా, ఈరోజు సభలో దురదృష్టకరమైన సంఘటనలు జరుగుతున్నాయి. రైతుల సమస్యలపై ఎన్నో మెజర్స్ తీసుకున్నాము. దీనిపైన డిబేట్ పెట్టండి. సమాధానం చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. అనేక కారణాల వల్ల రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందుల పరిష్కారానికి మేము చాలా చర్యలు తీసుకున్నాము. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా మేము చర్యలు తీసుకున్నాము. మేము తీసుకున్న చర్యలు గురించి చెప్పడానికి మేము సిద్ధంగా ఉన్నాము. రైతులకు మేము అనేక ప్యాకేజీలు ప్రకటించాము. మేము వాటిని చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. You kindly ask them to start discussion. Let them start the debate.

("రైతుల ఆత్మహత్యలపైన ప్రభుత్వ మొండి వైఖరి నశించాలి, రైతుల యొక్క అన్ని రకాల అప్పులను రద్దు చేయాలి", అని కాంగ్రెస్, సి.పి.ఐ., సి.పి.ఎం. సభ్యులు స్పీకర్ పోడియం వద్ద కూర్చొని నినాదాలు చేయసాగారు.)

Mr. Speaker:- Nageswara Rao garu, you are a senior Member. I have put it for discussion. Please. Please. Just wait.

("రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి. ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానం నశించాలి" అంటూ కాంగ్రెస్, సి·పి·ఐ·, సి·పి·ఎం· సభ్యులు మళ్ళీ నినాదాలు చేశారు·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- ప్లీజ్···, అధ్యక్షా, ప్రభుత్వం సిద్ధంగా ఉంది· మీరు చర్చించగలిగితే, మీరు మంచి సలహాలు ఇవ్వగలిగితే అవి ఏవిధంగా ఇంప్లిమెంట్ చేయడానికి ఉపయోగపడతాయో పరిశీలించి ఆచరణలో పెడతాము·

(అంతరాయం)

నేను అందరు ఫ్లోర్ లీడర్స్‌కు అప్పీల్ చేస్తున్నాను· డిస్కస్ చేద్దాము· అందుకు ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది· ఇమ్మీడియట్‌గా డిస్కస్ చేసి ఏవిధంగా రైతులను ఆదుకోవాలో చర్యలు తీసుకుందాము· దానికి ముందుకు రావలసిందిగా అందరికీ మనవిచేస్తున్నాను·

(మళ్లీ కాంగ్రెస్, సి·పి·ఐ·, సి·పి·ఎం·, సభ్యులు "రైతుల వ్యతిరేక విధానం నశించాలి· రైతుల ఆత్మహత్యలను నివారించాలి, రైతుల అప్పులను రద్దు చేయాలంటూ నినాదాలు చేశారు·)

(At this juncture, some Hon'ble Members from the Treasury Benches began to raise slogans.)

Mr. Speaker:- Please.

(Interruptions)

Please. Intentionally, you are deviating from the procedure. You are at liberty to start the discussion. Why donot you discuss if you are more interested? I have already permitted you to discuss the issue. I am sorry. I go according to the procedure.

(The Hon'ble Members belonging to Congress, CPI and CPM continued to raise slogans.)

Mr. Speaker:- I am sorry. I am permitting you to disucss. You please resume your seats. The questions are deemed to have been answered. I have already told. Please resume your seats therwise, I have to take action. You cannot prevent the proceedings for a long time.

Sri P. Nageswara Rao:- Sir, one submission.

Mr. Speaker:- Nageswara Rao garu, what is your submission?

శ్రీ పి· నాగేశ్వరరావు (ఖమ్మం):- అధ్యక్షా, సభా నాయకుడిగా ముఖ్యమంత్రి గారు స్పందించినందుకు ధన్యవాదాలు· అదేవిధంగా తమరు కూడా చర్చకు అవకాశం ఇస్తానని చెప్పినందుకు దన్యవాదాలు· అధ్యక్షా, సభానాయకులు చర్చకు అనుమతి
10·10 ఉ· తెలిపారు· ఆయన తన అంగీకారం తెలిపారు· అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను· కాని మీరు మా ఆవేదన అర్థం చేసుకోవాలి· మేము ఇచ్చినటువంటి వాయిదా తీర్మానాన్ని మీరు తిరస్కరించారు· మేము అడిగిందేమంటే బయట జరిగిన బందులు, అరెస్టులను దృష్టిలో వుంచుకొని, దాన్ని అసాధారణమయిన విషయంగా పరిగణించి, మీకున్నటువంటి రెసిడ్యుయరీ పవర్సును ఉపయోగించి చర్చను ఎలా చేయమని చెప్పాము· You please suspend the Question-Hour. Then, we are ready for discussion. If the Question-Hour is suspended we are ready for discussion.

Mr. Speaker:- I will put a question to you. You are a senior Member. When once the adjournment motion has been disallowed where is the question of suspending the Question-Hour? I am leaving it to the Members. I am sorry. It is not the procedure. You may deviate from the procedure. But, the Chair cannot deviate from the procedure. I am sorry Nageswara Rao garu, if you want, at best I can postpone the Question-Hour. Please resume your seats.

(At this juncture, the Hon'ble Members of Congress, CPI and CPM resumed their seats.)

Sri P. Nageshwar Rao:- We agree to start the discussion.

Mr. Speaker:- Ramaiah garu, you start the discussion.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- స్పీకర్ సార్, చర్చను వెంటనే ప్రారంభిద్దాము.

(అంతరాయం)

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- సార్, మీరు అడ్జోర్న్‌మెంట్ మోషన్ ఎలౌ చేయలేదు కదా.

మిస్టర్ స్పీకర్:- నాగేందర్‌గారూ, ఎందుకు ఇష్యూను వివాదాస్పదం చేస్తారు?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, they deserve to be congratulated because they, themselves, have announced bandh and are still participating in the discussion. I congratulate them.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):- అధ్యక్షా, రాష్ట్రంలో నూటికి డెబ్బెయ్ మంది వ్యవసాయం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు ఈరోజు వ్యవసాయరంగానికి మూలాధారమయిన రైతాంగం...

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షమయిన కాంగ్రెస్ పార్టీ వారు మొదటి నుంచీ యిక్కడ అల్లరి చేస్తున్నారు. వాళ్ళు యిప్పుడు ఎందుకు మాట్లాడడం లేదు. కనీసం వారు చర్చకు కూడా ప్రిపేర్ కాలేదు ఇక్కడికి వచ్చి అల్లరి చేయడమే తప్ప రాష్ట్రంలో రైతులు, ప్రజలు ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొంటున్నారో వారికేం తెలుసు?

(అంతరాయం)

Mr. Speaker:- I will answer. let me answer on behalf of you. It is reasonable. Since the notices are given by seven Members namely Sri P. Ramaiah and others discussion will start with P. Ramaiah.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ యివ్వడం జరిగింది అది మీరు డిస్సలౌ చేశారు. క్వశ్చన్ అవర్‌ను పోస్ట్‌పోన్‌చేసి ఇప్పుడు చర్చకు అనుమతించారు. సార్, అధికార పక్షానికి చెందిన మంత్రులకు ఫిజికల్‌గా ఇక్కడ ప్రెజెంట్ వుంటుందిగానీ మైండ్ మాత్రం ఎక్కడో వుంటుంది అందుకే మీరు ఏమి చెప్పారో దేవేందర్‌గౌడ్‌గారికి అర్థం కాలేదు. రాఘవరెడ్డిగారు మాట్లాడిన తర్వాత మమ్ములను మాట్లాడవలసిందిగా మీరు చెప్పారు. సరే, తర్వాతనే మాట్లాడతామని చెప్పాం, అడ్జర్న్‌మెంట్ మోషన్స్ యిచ్చిన ఆర్డర్ ప్రకారం ఎందుకు మమ్ములను ఎలౌ చేయలేదని కూడా మిమ్ములను ప్రశ్నించడం జరిగింది. మంత్రులుగానీ ముఖ్యమంత్రిగారు గానీ ఈ ఇష్యూను సీరియస్‌గా తీసుకోవడం లేదు. ముఖ్యమంత్రిగారు ఒక గంట ముందు హౌస్‌కు వచ్చివున్నట్లయితే బాగుండేది, ఒక గంట సభా సమయం వృధా అయివుండేదికాదు, యిదంతా జరిగివుండేది కాదు. దీన్ని బట్టి చూస్తుంటే, ప్రభుత్వానికి రైతుల పట్ల ఏవిధమయిన అవగాహన వుందో మనకు అర్థం అవుతోంది. రైతుల సమస్యల పట్ల రెవెన్యూ మినిస్టర్‌గారు, ముఖ్యమంత్రిగారు కేవలం 'మొసలి కన్నీరు' కారుస్తున్నారే తప్పే మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీతరపున ఆయనకు నేను సమాధానం చెప్పాను, మీరు కూర్చోండి, రాఘవరెడ్డిగారూ మీరు మాట్లాడండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, మన రాష్ట్రంలో నూటికి డెబ్బైయ్ మంది వ్యవసాయంపై ఆధారపడి బ్రతుకుతున్నారు. అటువంటి వ్యవసాయానికి మూలాధారమయిన రైతులు ఈనాడు బ్రతుకు భారమై దీనావస్థలో వున్నారు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు రైతుల ఆత్మహత్యలను ఆపుచేయాలి. ఇంకా వరుసగా జరుగుతూనే వున్నాయి. ఇది అందరికే తెలిసిన విషయమే. ఈ ఆత్మహత్యలను ఆపుచేయడానికి మీరు ఏమి చేస్తున్నారని ప్రభుత్వాన్ని అడిగితే, మేము లక్ష రూపాయలను యిస్తున్నామని చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకున్న తర్వాత లక్ష రూపాయలు యిస్తున్నారే తప్ప, అవి జరుగకుండా వుండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. రైతులకు మీరు ఏమేరకు సహాయం చేశారో ఒకసారి లెక్కలను తీసిచూడండి. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే.....

(అంతరాయం)

శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):- మీరు సలహాలు ఇవ్వండి. దానిమీద ప్రభుత్వం ఆలోచిస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- భద్రయ్యగారూ మేము సలహాలే ఇస్తున్నాము, మీరు ఎందుకు తొందరపడుతున్నారు. మీరు ఈవిధంగా అల్లరి చేయడం ద్వారా ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నామని అనుకుంటున్నారేమోగానీ, ప్రభుత్వం పట్ల ప్రజలకు దురభిప్రాయం కలిగేవిధంగా వ్యవహరిస్తున్నారే తప్ప మరొకటి కాదు.

మిస్టర్ స్పీకర్ (సభ్యులు శ్రీ టి. భద్రయ్యను ఉద్దేశించి):- మెంబర్ మాట్లాడుతున్నారు కాదా, మీరెందుకు మధ్యలో జోక్యం చేసుకుంటారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఈ రోజు మన రాష్ట్రంలో ఉన్న రైతు కుటుంబాలను చూస్తే, అందులో నూటికి తొంభై కుటుంబాలు అప్పులపాలైనట్లు తెలుస్తుంది. ఏ ఏ సంస్థల నుంచి అప్పులు తీసుకుంటున్నారో మనకు తెలుసు, ఒకసారి లెక్కలు తీసి చూడండి. మీకే అర్థం అవుతుంది. ఎందుకంటే వారు ఈరోజు పడుతున్నటువంటి బాధలు అన్నీయిన్నీ కావు. ఒక వైపు ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు సరిగా పండక నానా అవస్థలు పడుతున్నారు. మరొవైపు మధ్య దళారీల బెడద మిరప పండించి దాన్ని మార్కెట్‌కు తీసుకపోతే 50 కిలోలు వున్నది ఆరు, ఏడు కిలోలకు వస్తున్నది. పత్తి పండిస్తే, దానికి గిట్టుబాటు ధర లేక దాని పరిస్థితి అంతే, కందులు పండిస్తే, దాని పరిస్థితి అదే, ఆఖరికి కూరగాయలు పండిస్తే, పదిపైసలు దొరకని పరిస్థితి ఈనాడు వున్నది. మధ్య దళారీలు ఈవిధంగా రైతులను మార్కెట్‌లో మోసం చేస్తున్నారు. నేను ప్రభుత్వాన్ని అడిగేదేమంటే, రైతులు పండించిన ఫలానా పంటకు ఫలానా ధర మార్కెట్‌లో లభిస్తుందని ప్రభుత్వంవారు గుండెలమీద చేయి వేసుకొని చెప్పగలరా? ఫలానా పంటకు ఫలానా ధర వస్తుందని చెప్పే పరిస్థితి వుందా? ఆఖరుకు వడ్లతో సహా మీరు నిర్ణయించిన ధరకన్నా మార్కెట్‌లో తక్కువగా కొంటుంటే రైతులు ఏవిధంగా బాగుపడతారు? కనీసం ఎఫ్.సి.ఐ. వాళ్ళు కొనమంటే, వాళ్ళు వచ్చే లోపలే ఇక్కడ రైతులు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. ఎఫ్.సి.ఐ. వాళ్ళు సరైనా సమయంలో వచ్చి కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు అప్పుల బాధను తట్టుకోలేక వాళ్ళు వచ్చే లోపలే ధాన్యాన్ని అమ్ముకోవలసి వస్తోంది. పేదరైతులు, మధ్యతరగతి రైతులు ధాన్యాన్ని కల్లంలోనే అమ్ముకోవలసివస్తోంది. పొగాకును పండిస్తే, పంట పండిన తర్వాత సరుకు కంపెనీకి పోకముందే మధ్య దళారీలు అడ్డుపడి, రైతులను మభ్యపెట్టి తక్కువ ధరకు కొనుగోలుచేసి అంతస్తుల మీద అంతస్తులు కడుతున్నారు. రైతు మాత్రం కృంగిపోతున్నాడు. రాష్ట్రంలో ఉన్న రైతాంగం కేవలం
10-20 ఉ. వ్యవసాయం మాత్రమే చేసి మేడ కట్టిన రైతు ఉన్నాడా అని అడుగుతున్నాను. ఏరైతు అయినా పిల్లలను చదివించుకోగల స్థితిలో ఉంటే చెప్పమనండి. ఈ రోజు రైతు సరైన వైద్యం చికిత్స చేయించుకునే స్థితిలో ఉన్నాడా చెప్పమనండి మీరు సర్వే చేసి చూడండి- ఈ పరిస్థితి ఏమిటి? మధ్యదళారీలు, ఇతరత్రా వ్యవహారాలు చేసే వారు మాత్రమే పైకి ఎదగగలుగుతున్నారు. 50 సంవత్సరాలుగా నేను వ్యసాయం చేస్తున్నాను. నాకు వ్యవసాయం అనుభవం ఉంది. బోరు వేస్తే ఎకరంన్నర పారింది. ఆ ఎకరంన్నంలో వరి చేను వేస్తే నష్టం వస్తుందని అంటే నమ్మి, ఈ సంవత్సరం కూరగాయలు పెట్టాను. బీరకాయలు పండితే, వాటిని అమ్మటానికి మార్కెట్‌కు పెళితే, కిలో రూపాయి అంటే కూడా ఎవడూ కొనలేదు. తీసుకువెళ్ళడానికి అయిన ఖర్చు కూడా రాలేదు. బస్తా సొరకాయలు తీసుకువెళితే పది రూపాయలు వచ్చాయి. వాటిని తెంపి, మార్కెటుకు తీసుకువెళ్ళిన ఖర్చు మందం కూడారాలేదు. పాల సంగతి చూస్తే, ఇక్కడ 3 శాతం వెన్న వున్న పాలు 12 రూపాయలు పెట్టి కొంటున్నాము. అది కూడా పౌడరు పాలు. నేను మంచి పాలు అమ్మితే రు. 9-00 లేక

కొంటున్నాము. అది కూడా పౌడరు పాలు. నేను మంచి పాలు అమ్మితే రు. 9.00 లేక రు. 9.50 లు వస్తున్నాయి. ఇంకా వ్యవసాయం ఎలా చేయాలి? వ్యవసాయంచేస్తే అప్పు రోజురోజుకూ పెరుగుతుంది. ఈ లోపల బోర్లు పాడైతే రు. 12,000లతో మోటారు పెట్టవలసి వచ్చింది. ఉదాహరణకు నా అనుభవం చెబుతున్నాను. అదే విధంగా కరెంటు విషయానికి వస్తే, ఈ మధ్య సెలవులకు ఇంటికి వెళితే, పగలు రాత్రి కూడా కరెంటు లేదు. ఛైర్మన్‌గారిని ఇదేమి పరిస్థితి అని అడిగాను. వ్యవసాయానికి కూడా ఇవ్వవలసి ఉంది. ప్రతిదాని మీద జరిమానా విధిస్తూ, రైతును వేధించుకు తినేవాడే. అప్పుల దగ్గర తిప్పలు తప్పవు. సి.సి. బ్యాంకులు, అప్కాబ్ ఏమి చేస్తున్నారు? రాష్ట్రంలో 860 మండలాలు కరువులో అల్లాడుతుంటే, రు. 240 కోట్లు, తీసుకువెళ్లి వేరే బ్యాంకులో దాచుకోవలసిన అవసరం అప్కాబ్‌కు ఉన్నదా? రైతులకు అప్పు ఇవ్వకూడదా? నాకు తెలవక అడుగుతున్నాను. ఇంకో బ్యాంకులో దాచుకోవడమెందుకు? దానియొక్క ఉద్దేశ్యం ఏమిటి? కోపరేటివ్ బ్యాంకులో జనరల్ మేనేజర్ నిజాయితీగా ఉండి, అప్పులు చక్కగా వచ్చేలా చూశాడు. ఇంతకుముందు ఉన్న అతను కోటి రూపాయలు మేశాడు. మొత్తం రైతుల పేరు మీద వ్రాసిన వ్యవహారాన్ని బయట పెట్టినందుకు, నిజాయితీగా ఉన్న జనరల్ మేనేజరును మార్చారు. రొయ్యలలో మోసం చేసిన అతనిని తీసుకువచ్చి పెట్టారు. ఎవరికి చెప్పాలి. ఏమి చెప్పుకోవాలి? కరెంటు పోతే, రాత్రి పూట స్వతం పనిచేసే డివిజినల్ ఇంజనీర్ ఉంటే, అతనిని మార్చి పని చేయని డివిజినల్ ఇంజనీర్‌ను నియమించారు. ప్రజల కొరకు చేస్తున్నామని చెబుతున్నారు. రైతాంగం బాధ పడుతుంది. దీనివల్ల రైతులలో డిస్కంటెంట్‌మెంట్ వస్తుందనేది మనం గ్రహించవలసిన అవసరం ఉన్నది. అందరం కలిసి రైతును స్వయంగా దొంగను చేశాము. ఎందుకంటే, రైతు అడిగినపుడు కరెంటు ఇవ్వము. కొత్త కనెక్షన్‌లు ఇవ్వరు. నీటికోసం విధిలేక అడిగినప్పుడు కూడా కరెంటు ఇవ్వము. బోరు ఎండి పోవడంవల్ల మరల బోరు వేసుకోవలసిన పరిస్థితి వస్తుంది. దానిని మారిస్తే అనుమతి లేదని అంటున్నారు. ఎస్టిమేట్ ప్రైసటు ఇవ్వలేదని, కరెంటు వాళ్లకు డబ్బులు ఇవ్వలేదని, ఆఖరికి ట్రాన్స్‌ఫార్మర్ ఇస్తే ట్రాన్స్‌ఫార్మర్ ఎరక్ట్‌చేసే దిక్కులేదు. ఈ విధంగా ఒక్క సమస్య కాదు. అనేక సమస్యలు. ఈగ శ్లేషంలో పడి ఎలా కొట్టుకుంటుందో, రైతు పరిస్థితి కూడా దీనావస్థలో ఉన్నది. ఈ రైతు కొట్టుమిట్టాడుతున్నాడు. రైతు అప్పుకు పోతే అప్పు దొరకదు. తమరు కాస్త గమనించాలి. ఇద్దరు అన్నదమ్ములు చేరి పది ఎకరాలు భూమిని పంచుకున్నారు. అందులో ఒకడు పది ఎకరాలు అమ్మితే రు. 50,000 వచ్చాయి. ఒక దగ్గర రు. 50 వేల భూమిని కొని, దానిని లక్షకు రిజిష్టరు చేయించికొని, అక్కడ ఇండస్ట్రీ పెడతానంటే, రు. 50 లక్షలు అప్పు దొరుకుతుంది. అలాగే రు. 50 లక్షలలో, రు. 40 లక్షలలో ఇండస్ట్రీ పూర్తిచేసి, పది లక్షల రూపాయలు ఎస్టిమేటు ఎక్కువచేసి, రు. పదిలక్షలు మిగుల్చుకోగలుగుతున్నాడు. అలాగే 10 శాతం సబ్సిడీ. రు. 50 లక్షలలో రు. 75 వేలు కూడా వెనక వేసుకోగలుగుతున్నాడు. అలాగే పది ఎకరాలు ఉన్న తోటి తమ్ముడు బజారున పడి అవస్థ పడుతున్నాడు. పది ఎకరాలక్కు రు. 50 వేలు అప్పు దొరికే పరిస్థితి గగనంగా ఉంది. ప్రకృతి వైపరీత్యాలు వస్తే దిక్కు లేదు. పరిశ్రమలకు ఎంత నష్టం వచ్చినా ఇన్సూరెన్సు తీసుకునే వారు ఉన్నారు. వారి

పరిస్థితి అది, వీరి పరిస్థితి ఇది. రైతులను ఉద్ధరిస్తున్నామని కబుర్లు చెబితే ఎలా? రైతాంగ ప్రతినిధులం ఇంతమంది శాసనసభలో కూర్చున్నాము. రైతులకు చేసే మేలు ఏమిటో చెప్పమని అడుగుతున్నాను. రాళ్ల వర్షంవచ్చి లక్ష ఎకరాలు ఒక్క నల్గొండలోనే నష్టపోతే, ఏమీ అందచేయలేదు. చివరకు తిప్పి, తిప్పి ఎకరానికి రు. 250 ఇస్తామని తేల్చారు. రు. 250 లకు ఎడ్లను సాదుకొనేందుకు రెండు గడ్డి మోపులు కూడా రావు. ఇటువంటి స్థితిలో మన సహాయాలు అర్థం లేకుండా ఉన్నాయి. అన్ని పంటలకు ఇన్సూరెన్సు సౌకర్యం కల్పించాలి. రైతుకు నీటి వసతి గురించి కమిటీ వేశామని అంటారు. అంటే నీటి కమిటీ మాత్రమే నీటివసతి చూసుకుంటుందా? రు. 50 వేలు పెడితే కట్టమీద మన్ను పోయడానికి చాలలేదు.

నాగార్జునసాగర్ ఏర్పడినప్పుడు హైదరాబాద్, మద్రాసు ప్రభుత్వాలు ఒక ఒప్పందం చేసుకున్నాయి. లక్షల ఎకరాలకు తెలంగాణాలో నీళ్లు పారడం లేదని అందువల్ల లిఫ్టుల ద్వారా ఇవ్వాలని ఆ రోజు ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందం ప్రకారం లిఫ్టు ఏర్పాటు చేయాలి. నాగార్జునసాగర్ ఎప్పుడో ఏర్పడింది. లిఫ్టులు ఏర్పాటు చేసుకుంటూనే వస్తున్నాము. తీరా ఆ లిఫ్టులు రైతులు నడుపుకునే పరిస్థితి వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు వాటికి కావలసిన మరమ్మత్తులు వేయిస్తామని, రైతులకు కావలసిన రెండవ దశను పూర్తి చేయించడానికి అవసరమైన నిధులు నాబార్డు నుంచి కేటాయిస్తామని చెప్పారు. ఆ రెండూ పూర్తి అయిన తరువాత మీరు నడుపుకోండని అన్నారు. కరెంటుకు సంబంధించి ఇతర రైతులతోబాటు మీకు కూడా ఫ్లాట్ రేటు ఏర్పాటు చేస్తామని చెప్పారు. తీరా ఆ రిపెయిర్లు జరగలేదు. రెండవ దశ కాలేదు. కరెంటు తొమ్మిది గంటలు ఇస్తామనే సరికి, నూటికి నూరు పాళ్లు, ఐదు వేల ఎకరాలకు ఉన్న లిఫ్టు, ఐదు వేల ఎకరాలకు బదులు మూడవ వంతు మాత్రమే పారింది. అంటే 1000, 1500 ఎకరాలకు మాత్రమే పారింది. దానితో 1500 ఎకరాలకు మొత్తం భారం పడితే, ఎకరానికి రు. 1000, రు. 1200 ఖర్చు పెట్టి కరెంటు ట్రాన్స్‌ఫార్మర్ పెడితే, అది పనిచేసే దిక్కులేక పైరులు ఎండిపోయి, రైతు ఏమి చేయాలో తోచక వీధిన తిరుగుతున్నాడు. ముఖ్యమంత్రిగారికి వినతిపత్రం సమర్పించుకున్నారు. మంత్రిగారిని రెండుసార్లు కలిశారు. అప్పుల పాలై ఏమీ తోచక తిరుగుతున్నాడు. రైతు ఏ ఒక్క పంట పండించినా, ఏమి చేసినా దిక్కులేని స్థితిలో ఉంది.

ఇకపోతే సహకార బ్యాంకుల నుంచి ఇచ్చే అప్పులు నూటికి 75 చొప్పున సన్నకారు రైతులకు ఇవ్వమని కోరుతున్నాము. ఇచ్చారా? ఇవ్వడం లేదు. ఎవరైతే డబ్బు ఇస్తారో, ఎల్.టి. లోన్ వాళ్లకే పోతున్నాయి ఒక్క మాటలో చెప్పాలంటే ఎల్.టి. లోన్లు అన్నీ డబ్బులు ఇచ్చిన వాళ్లకే పోతున్నాయి.

10-30 ఉ. పేదవాడికి అప్పులు దొరకవు. ఇక మిగిలింది ప్రైవేటు వడ్డీ వ్యాపారులు. ఇదివరకు ప్రైవేటు వడ్డీ వ్యాపారాన్ని నిషేధిస్తూ చట్టం వుండింది. ప్రైవేటుగా వున్న అప్పులను రద్దు చేస్తూ డెట్ రిలీఫ్ ఆక్టు అనేది ఇదివరకు వుండింది. ఇప్పుడు ఆ ఆక్టు కూడా లేదు. దానికి బదులు ఒక కొత్త ఆక్టు మన ముందుకు వచ్చింది. అప్పులు ఇచ్చే వాడికి రక్షణ కల్పించడానికి. ఇక రెండవది అసలు విత్తనాలు, క్రిమిసంహారక మందులు చూస్తే అంతా కల్తీ, వాడు తాగి చనిపోవడానికే అవి పనికివస్తాయి తప్ప పంటలకు పనికిరావడంలేదు. గత సంవత్సరం ముఖ్యమంత్రిగారు రైతు సదస్సును బ్రహ్మాండంగా, భారీగా జరిపించారు. మేము సంతోషించాం. తప్పనిసరిగా ఏదో ప్రయోజనం కలుగుతుందని అనుకున్నాం. ట్రెయినింగ్ పెడుతున్నామన్నారు. కాని జరిగిందేమిటి? ఏదో 'టాటా' అన్నట్లు వుంది తప్ప, ఖర్చు జరిగింది తప్ప దానివల్ల ప్రయోజనం కలుగలేదు. నేను అధికారులకు పదిసార్లు చెప్పాను. కలక్టరు ముందు చెప్పాను. రెండు ఊళ్ళకు, మూడు ఊళ్ళకు వ్యవసాయ శాఖ అధికారి ఉన్నారు. వారు రైతులకు సహాయం చేయలేరా? రైతుకు మీరు చెప్పి వ్యవసాయం చేయించండి అని చెబితే వాడు మందులు ఎక్కువ వాడుతున్నాడు. ఎరువులు ఎక్కువ వాడుతున్నాడు అని వాడిమీద నెట్టి ఊరుకొనే ప్రయత్నమే తప్ప వీడు చేసే పని ఏమీలేదు. అట్లాగే రక్షిత కౌలుదార్లు వున్నారు. ఈవేళ రెండు వంతులు, మూడు వంతుల భూమి కౌలుదార్ల చేతులలో సాగు అవుతున్నది. కౌలుదార్లను నమోదు చేసి వారికి అప్పు ఇప్పించే ధైర్యం వుందా అంటే ఆ ధైర్యం లేదు. అట్లాగే విద్యుత్ సంస్కరణలు అంటూ లేవు. ప్రైవేటు వాళ్ళకు అప్పగించాక సర్కారువాడే రైతులపై ప్రేమ చూపనప్పుడు ఇంకా ఎవరో చూపుతారని అనడం సవ్యంగా లేదు. కరెంటు కనీసం 12, 13 లేక 18 గంటలైనా ఇవ్వాలని మేమంతా ఇదివరలో ఆందోళన చేశాం. అట్లాగే పంటల భీమా పథకాన్ని ప్రవేశపెట్టారు. అసలు ఫలానా పంటకు ఫలానా ధర వస్తుందని ముందే గిట్టుబాటు ధరను నిర్ణయించి వర్తింపజేస్తే ప్రయోజనం వుంటుంది. ఇప్పుడు సహకార రంగంలో వున్న చక్కెర, నూలు, నూనె మిల్లుల ప్రైవేటీకరణను విరమించుకోవాలి. వాటిని లాభాల బాటలో నడిపించే విధంగా ఏర్పాటు చేయాలి. పెండింగు ప్రాజెక్టులను నిర్ణీత కాలంలో పూర్తి చేయాలి. కరువు ప్రాంతాలకు అదనపు నిధులు కేటాయించాలి. అదే విధంగా విద్యుచ్ఛక్తి బకాయిల వసూళ్ళను ఆపివేయాలి. నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి. ఇప్పుడున్న ఋణాలకు సంబంధించి ఏడు సంవత్సరాల వరకు మారిటోరియం ప్రకటించండి. బాగా నష్టం జరిగిన ప్రాంతాలలో ఋణాలను మాఫీ చేయండి. ఆ విధమైన చర్యలు తీసుకొంటేనే రేపు రైతు వ్యవసాయం చేసుకొంటారు. రైతులు వ్యవసాయం చేసుకోవడానికి కొత్తగా అప్పులు ఇవ్వాలి. అట్లాగే పెద్దవాళ్ళ చేతులలో వున్న దేవాలయ భూములను తీసుకొని పేదవాళ్ళ కౌలుకు ఇవ్వాలి. అదే విధంగా ప్రాజెక్టుల క్రింద వున్న భూముల్ని, ఇతర భూముల్ని వర్గీకరించలేదు. వాటిని వర్గీకరించాలి. అట్లాగే మిగులు భూములుగా తేలిన భూముల్ని పేదలకు పంపిణీ చేయాలి. రైతులకు అవసరమైన తక్షణ సహాయంచేస్తేనే వారికి ముందుకుపోవడానికి మార్గం ఏర్పడుతుంది. ఈ సమస్యల మీద రైతాంగ సంస్థలన్నీ కలిపి బంద్‌ను

నిర్వహిస్తున్నాయి. అందువల్ల దీనిని సహించకుండా అరెస్టులు చేయడం అన్యాయం. అక్కడక్కడా ప్రశాంతంగా కూర్చుని బంద్‌ను నిర్వహిస్తున్న వారిని అరెస్ట్‌చేసి హింసించడం జరుగుతున్నది. ఇలాంటి చర్యలు రైతులకు ప్రభుత్వంమీద చెడు అభిప్రాయాన్ని కలుగజేస్తాయని నేను హెచ్చరిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, గతంలో ఎప్పుడూలేని విధంగా ఈ రోజున రాష్ట్రంలోని రైతులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. పోయినసారి కూడా ఈ విషయంమీద చర్చ జరిగింది. ప్రభుత్వం కొన్ని ప్రకటనలు చేయడం కూడా జరిగింది. అయితే ప్రభుత్వం ప్రకటనలు చేసినా తమకు అందాల్సింది అందడంలేదనే ఆవేదన రైతులలో తీవ్రంగా వుంది. ఈ రోజున వారు ఎందుకు బంద్ కాల్ ఇచ్చారో అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం దీనిని చాలా సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుకంటే రైతులు కేవలం వ్యవసాయంమీదే ఆధారపడి బ్రతుకుతున్నారు. అందులోనూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో 53 శాతం వ్యవసాయ రంగంనుంచే వస్తోంది. అలాంటప్పుడు ఆ వ్యవసాయ రంగం దెబ్బతింటే ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకూ నష్టం జరిగే ప్రమాదకరమైన పరిస్థితి ఉంది. కాబట్టి రైతు సమస్యల పట్ల కేంద్ర ప్రభుత్వమూ, రాష్ట్ర ప్రభుత్వమూ స్పందించి యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకొంటే బాగుంటుంది. ఈ రోజు రైతు నాయకులు కొన్ని డిమాండ్స్ చేస్తున్నారు. గతంలో వీటి గురించి చర్చించాం కనక మళ్లీ మళ్లీ ఏకరువుపెట్టేకంటే ప్రభుత్వం వెంటనే స్పందించి చర్య తీసుకొంటే బాగుంటుంది. ఈ రోజున ప్రత్తి రైతులూ, పొగాకు రైతులూ, మినుము, ఆముదం-ఇలా అన్ని రకాల పంటలను పండించే రైతులంతా నష్టపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా రైతులు ఇలాంటి పరిస్థితులలో బాధపడుతుంటే ఈ రోజున రైతులు బాధపడే మరొక విషయం ఏమిటంటే ఐ.ఎం.ఎఫ్., ప్రపంచ బ్యాంకు సూచనలమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయంలో నూతన విధానాలను ప్రవేశపెట్టినందువల్ల వ్యవసాయ రంగం పూర్తిగా నష్టపోతున్నదనేది ఈ రోజున రైతులు బాధపడుతున్న సమస్య. ఈ రోజున మన పొరుగున వున్న కేరళ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఛార్జీలను పూర్తిగా తీసివేసి రైతులను ఆదుకొంటున్నారు. కానీ మనరాష్ట్రంలో అసలు రైతు సమస్యమీద మనం స్పందిస్తున్నామా? ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది తప్ప రైతులకు అది అందడంలేదు. అదే విధంగా బహుళ జాతి సంస్థలకు, విత్తనాలు, పురుగు మందుల ఉత్పత్తిదారులకు, వ్యాపారులకు అనుగుణంగా చట్టాలు చేస్తున్నారు. దీనివల్ల మన స్వదేశీ వ్యవసాయ రంగం నష్టపోతున్నదనేది ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. అదేవిధంగా ప్రభుత్వ సమాచారం ప్రకారం 1997-98లో రాష్ట్రంలో కల్తీ విత్తనాల వ్యాపారులు 208 మంది వుంటే వారిలో కేవలం ఇద్దరిపై మాత్రమే కేసులు బుక్ చేయడం జరిగింది. మిగతా వారిని ప్రభుత్వం విడిచిపెట్టడం జరిగింది. అదేవిధంగా కల్తీ మందులు అమ్ముతున్న వారిపై 7148 కేసులను బుక్ చేస్తే కేవలం 14 మందికి మాత్రమే శిక్ష పడింది. మిగిలిన వాళ్లు తప్పించుకొన్నారు. ఈ రోజు ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు, ప్రభుత్వం విధించిన పన్నులు మరొకవైపు - ఇలా రెండు విధాలుగా నడ్డి విరిగి

అల్లాడుతున్న రైతులకు అదనంగా ఈ కల్తీ మందుల, కల్తీ ఎరువుల బాధ ఎక్కువై పోయింది. చేతికి రావలసిన పంట నష్టపోతుంటే అలాంటి రైతుల్ని ప్రైవేటు వడ్డీ వ్యాపారులు జలగలలాగా పట్టి పీడిస్తున్నారు. ఈ విషయం మీద ప్రభుత్వం చర్య తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ రకంగా రైతులకు 5 రూపాయల వడ్డీకి, 10 రూపాయల వడ్డీకి అప్పులు ఇస్తే అంత డబ్బు కట్టడానికి రైతు ధనవంతుడా? ఈ రోజున ఎంతమంది రైతులు ధనవంతులయ్యారు? ఇది ప్రధానంగా ఆలోచించాలి. పైగా అధిక శాతం ఉత్పత్తులవల్ల వచ్చే ఆదాయంవల్లే ప్రభుత్వ ఖజానాకు లోటు భర్తీ అవుతున్న పరిస్థితులలో రైతులకు నష్టం వాటిల్లితే ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చిపెట్టే వ్యవసాయ రంగం నష్టపోతోందన్న విషయం ప్రధానంగా గమనించాలి. ఆ రంగంమీద అధిక భారం మోపితే ప్రభుత్వానికే నష్టం. ఇంతవరకూ రైతులు ఏనాడూ బయటకు వచ్చి ధర్నాలు చేయడం, ఈ రకంగా బంద్‌కు పిలుపు ఇవ్వడం ఎప్పుడూ చేయలేదు. పోరాటాలు చేయాలని కూడా తెలియని అమాయక పరిస్థితి రైతులది. అలాంటి రైతులు గత కొన్ని సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాలవల్ల కొంత, అదేవిధంగా ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొన్న నిర్ణయాల మేరకు పడిన పన్నుల భారంవల్ల రైతులు అన్ని విధాలుగా ఇబ్బందులకు గురౌతూ, చితికిపోతూ ఆత్మహత్యలకు

10·40 గురౌతున్నారు ఇప్పటికే మూడువందల మంది వరకూ ఆత్మహత్యలు చేసుకోవడం
ఉ· జరిగింది. దీనిమీద ప్రభుత్వం స్పందిస్తున్నాము అంది కానీ ప్రభుత్వ స్పందన రైతులకు అందడంలేదనేది వాస్తవం. ఇమీడియెట్‌గా ప్రభుత్వం కొన్ని మార్పులు చేసి, కల్తీ ఎరువులు, విత్తనాలు అమ్మేవారి మీద తీవ్రంగా, కఠినంగా చర్యలు తీసుకుంటే కొంతవరకూ సమస్యప పరిష్కారం అవుతుంది. వడ్డీ వ్యాపారులమీద ఒక కమిటీ వేసి, కంట్రోల్ వెయ్యవలసిన అవసరం ఉంది. దాదాపు 5 శాతం నుంచి 10 శాతం వరకూ వడ్డీకి ఇస్తున్నారు. సి.పి.ఐ., మార్క్‌ఫెడ్‌వంటి ప్రభుత్వ సంస్థలు రైతులు పండించే పంటలను సరిగ్గా కొనుగోలు చెయ్యడం లేదు. దానివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. 1994–95 నుంచి ప్రత్తి ధర ఇంతవరకూ పెరగలేదు. మార్కెట్‌లో క్వింటాలు ధర రు. 1800 ఉంటే కేంద్రం నిర్ణయించిన ధర రు. 1540 మాత్రమే. దీనివల్ల రైతులు పెట్టుబడి పెట్టిన దానికి గిట్టుబాటు ధర లేక, అమ్మేసరికి నష్టపోవడం జరుగుతోంది. ప్రభుత్వాలు ముందుకు వచ్చి, రైతులను ఆదుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం ఒక విషయం గమనించాలి. ఈ దిగుమతి విధానం రైతుకు అనుకూలంగా లేదనేది ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. విదేశాలలో ప్రత్తిని స్వేచ్ఛగా దిగుమతి చేసుకునే అవకాశం ఉంది కానీ ఎగుమతి స్వేచ్ఛగా చేసుకునే అవకాశం రైతులకు లేక పోవడంవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అనేది ప్రభుత్వం గమనించాలి. మార్కెట్‌లో కమిషన్ ఏజెంట్స్ జలగలలాగా పీడిస్తున్నారు. అధిక శాతం కమిషన్ వసూలు చేస్తూ రైతులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారు. రాఘవరెడ్డిగారు చెప్పారు.

బీరకాయల రైతు పండించి అమ్మేనే రు. 1 కిలో చొప్పున కొంటున్నారు. అదే మార్కెట్‌కు చేరే సరికి కిలో రు. 20 అవుతుంది. పండించే రైతే, కొనే ప్రజలూ కూడా నష్టపోతున్నారు. మధ్యలో దళారులు, వ్యాపారస్థులు బాగుపడుతున్నారు. దీనిమీద ప్రభుత్వం కఠినంగా కొన్ని చర్యలు తీసుకునే అవసరం ఉంది. సాగునీరు వసతి సరిగ్గా లేక, కరెంటు వసతి సరిగ్గా లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వ్యవసాయ రంగంమీద సరైన పరిజ్ఞానం సక్రమంగా రైతులకు ఉండడం లేదు. గత సంవత్సరం ప్రభుత్వం శాసనసభలో ప్రకటించింది. రైతులను ఎడ్యుకేట్ చేయడానికి కమిటీనే వేశామనీ, ఊరు ఊరు తిరుగుతున్నారు అని అన్నారు. దానికి ప్రాధాన్యత ఇచ్చి, వారిని ఎడ్యుకేట్ చేసే అవసరం ఉంది. ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారకాలలో కల్తీ నివారించి, రైతులకు వాటిని సక్రమంగా అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ప్రత్యేకంగా రైతులు ఈ రోజున బంద్ పాటిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు రైతు కూలీలుగా మారుతున్నారు. కూలీలు అడుక్కునే స్థితికి వస్తున్నారు. వారంతా యునానిమస్‌గా బంద్ పాటిస్తూ, వారి డిమాండ్స్ ప్రభుత్వ దృష్టికి తేవాలనీ, ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేశారు. వారి డిమాండ్స్‌ను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

రైతుల సంస్థాగత రుణాలను రద్దుచేసే అవసరం, కొత్త రుణాలను ఇవ్వవలసిన అవసరం ఉంది అప్పులు 75 శాతం పేద రైతులకు ఇవ్వాలి. ప్రయివేటు అప్పులు రద్దుచేసి, అధిక వడ్డీకి ఇస్తూ, అక్రమంగా వడ్డీ వ్యాపారం చేసే వారి మీద చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నాను.

ప్రయివేటు అప్పులు రద్దుచేసి, అధిక వడ్డీకి ఇస్తూ, అక్రమంగా వడ్డీ వ్యాపారంచేసే వారిమీద చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం దీనిని జాతీయ విపత్తుగా ప్రకటించింది కనుక వెంటనే దెబ్బతిన్న రైతాంగానికి సహాయం అందించడానికి కేంద్ర ప్రభుత్వం రు. 500 కోట్లు విడుదల చెయ్యాలి. వచ్చే సీజన్‌కు విత్తనాలు, పురుగు మందులు రైతులకు ఉచితంగా ఇవ్వాలి. 1997-98కి చెందిన బకాయిలు, ఛార్జీలు కరెంటుకు సంబంధించి రద్దు చెయ్యాలి.. కొత్తగా కరెంటు కనెక్షన్స్ ఇవ్వాలి. 13 గంటల పాటు కరెంటు ఇవ్వాలని రైతులు అడుగుతున్నారు. నష్టపోయిన రైతులందరికి రు. 4 వేల చొప్పున ఇవ్వవలసిన అవసరం ఉంది. వారికి రుణ సౌకర్యం కల్పించాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని రైతులకు సహాయం చేసే పంటల భీమా పథకం అమలు చెయ్యాలి.

(శ్రీమతి కె. ప్రతిభా భారతి అధ్యక్షా స్థానంలో ఉన్నారు.)

కల్తీ విత్తనాలు ఉత్పత్తిచేసే వారిమీద చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సీజన్‌కు ముందే వ్యవసాయ పంటల గిట్టుబాటు ధరను నిర్ణయించాలి. ప్రత్తికి క్వింటాలుకు రు. 3 వేలు ధర నిర్ణయించి, ప్రభుత్వ సంస్థలతో కొనిపించే విధంగా గ్యారంటీ ప్రకటించాలి. మిర్చికి రు. 4,500 ధర నిర్ణయించాలి. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు రు. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తే బాగుటుంది. సాగునీరు సౌకర్యం, కరెంటు సౌకర్యం కల్పించాలి. పొగాకు బోర్డులాగా ప్రత్తికి, మిర్చికి బోర్డులు ఏర్పాటు చెయ్యాలి. ఇవి కనీస హక్కులు. రైతులకు న్యాయంగా ఇవ్వవలసినవి ప్రభుత్వ దృష్టికి మీ ద్వారా తెస్తున్నాను. దయచేసి ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక మీద స్పందించి, వెంటనే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి, రైతులకు ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతుల రుణాలను మాఫీచేసి, క్రొత్త రుణాలు ఇచ్చే ఏర్పాటు చెయ్యాలి. వచ్చే పంట కాలానికి సాగునీరు, రుణాలు కూడా ఇచ్చి, కల్తీ విత్తనాలు, ఎరువులు లేకుండా, మంచి విత్తనాలు, ఎరువులు ప్రభుత్వం సరఫరాచేసి, వారిని ఆదుకుంటే తప్ప, రైతుల సమస్య నివారించలేము. ప్రధానంగా రైతులు చనిపోవడానికి రు. 1 లక్ష ఎక్స్‌గ్రేషియా ప్రకటించడంవల్ల, డబ్బు కోసం ఆశపడి, ఆత్మహత్యలు చేసుకుంటున్నారనేది అవాస్తవం. రైతు ఎప్పుడూ పరువు కోసం ప్రాకులాడుతాడు. మధ్య తరగతి రైతులకి పరువు ముఖ్యం కనుక అప్పులపాలయి. కుటుంబాన్ని పస్తులతో ఉంచలేక, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు తప్ప రు. 1 లక్ష కోసం ప్రాణాలు ఎవరూ తీసుకోరు. ఇటువంటి దురభిప్రాయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం స్థిరంగా ఉంది అనడానికి; గిట్టుబాటు ధర రైతులకు ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకురావాలి. రైతే ప్రధానం అనుకున్నప్పుడు, రైతు సమస్యలు ప్రధానంగా పరిగణిస్తే, తప్ప న్యాయం జరుగుతుంది అని ఆలోచనకు వచ్చి, ఈ ప్రభుత్వం తక్షణం, ఈ చర్యలు తీసుకోవాలని మా పార్టీ తరఫున నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- మేడం స్పీకర్, రాష్ట్రవ్యాప్తంగా బంద్‌లో పాల్గొంటూ, రైతులు, వారికి సానుభూతిగా పట్టణ ప్రజలు ఆందోళన చేస్తున్న సందర్భంగా ఈ సభలో కొంత ఆందోళన జరిగిన తరువాత, మళ్లీ మనమంతా ఆ సమస్యపై చర్చించడం, పరిష్కార మార్గం కనుక్కోడానికి ముఖ్యమంత్రిగారు కోరడం. చర్చ జరపడం చాలా అభినందనీయమైన విషయం. చాలా చాలా సమస్యలు ఉన్నాయి. వాటి గురించి చెప్పవలసిన అవసరం ఉంది కానీ పరిమితమైన సమయంలో కూలంకుషంగా రైతుల వ్యవసాయ, ఆర్థిక విధానాన్ని గురించి, సంపూర్ణంగా చర్చించడానికి సాధ్యం కాకపోవచ్చు. నేను మౌలికమైన కొన్ని అంశాలను గురించి ముఖ్యమంత్రి, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి, గౌరవ అధికారపక్ష సభ్యులందరినీ కోరుతున్నాను. ఇది పార్టీలకు అతీతంగా, మేము చెప్పినే సమస్యల గురించి అనుభవిస్తున్నారు. కాకపోతే వారు అటూ ఇటూ రాజకీయాలలో ఉన్నాము. కాసేపు చర్చిస్తున్నాము తప్ప, తప్పకుండా ముక్త కంఠంతో రైతు సమస్యలు సత్వరం పరిష్కారం చేస్తే వ్యవసాయం అభివృద్ధి

ఉంటుంది అనేది నా ఉద్దేశ్యం. వ్యవసాయం అభివృద్ధి అయితేనే పారిశ్రామికంగా అభివృద్ధి ఉంటుంది. ఆ రకంగా లేనప్పుడు, ప్రజా జీవితం పూర్తిగా దెబ్బతింటుంది అనేది మీకు తెలియనిది కాదు. ఒకటి మాత్రం చెబుతాను. రైతును ఆందోళన చేస్తున్నారు. ఇప్పుడే దేవరకొండ నుంచి టెలిఫోన్ వార్త వచ్చింది. రైతుల మీద లాఠీఛార్జీ చేశారని వచ్చింది. ముగ్గురిని అరెస్టు చేశారు. ఇబ్బంది పెడుతున్నారు. అదిలాబాదనుంచి ధర్నాకు వస్తున్న లారీని లాక్కొని, ఇబ్బంది పెడుతున్నారు. వారి ఆందోళన సామాన్యంగా న్యాయంగా, శాంతిగా ఉంటే, ప్రభుత్వం, పోలీసులు వారిని ఇబ్బంది పెట్టకుండా, దానిలో జోక్యం చేసుకోకుండా సహకరించాలి అటువంటిది ఏదయినా ఉంటే వెంటనే హోం మంత్రిగారు కాంటాక్ట్‌లో ఉండి, రైతుల మీద సానుభూతి ఉంది కాబట్టి ప్రజల సమస్య కాబట్టి, పోలీసులు వారిపై చెయ్యి చేసుకోరాదని అందరు ఎస్.పిలకు చెప్పడం మంచిగా ఉంటుంది. నేను కొన్ని నిమిషాలు అన్‌డివైడెడ్ అటెన్షన్‌ను ముఖ్యమంత్రిగారి నుండి కోరుతున్నాను. వారిని ఇబ్బంది పెట్టడం కాదు. వారు స్వయంగా ఈ సమస్యలు ఆలోచించి, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వారిని ఆదుకోడానికి ముందుకు రావాలి. వందలు, వేల, కోట్ల రూపాయలు ఖరువుపడే విధానంలో సమస్య పరిష్కారాలు ఉన్నాయి. చాలా మంది చెబుతున్నారు. ప్రపంచ బ్యాంకు చర్చకు వస్తోంది. ఐ.ఎం.ఎఫ్. చర్చకు వస్తోంది. తాపీగా ఆలోసించవలసిన విషయాలు కనుక నేను ప్రస్తుతానికి ఆ విషయాల్లోకి పోను. డబ్బు లేకుండా, కొద్దిగా డబ్బు ఖర్చుచేసే ప్రయత్నం లేకుండా, వ్యవస్థాపూర్వక మార్పు తెచ్చి, రాజకీయ కార్యకర్తలు, రైతు సంఘాల కార్యకర్తలు అన్ని పార్టీల వారు కూర్చుని, ఏ పద్ధతిలో వ్యవసాయ వ్యవస్థలో మార్పు తేవడానికి ప్రయత్నించాలో, దానికి అవసరమయిన, చట్టబద్ధమైన చర్యలు ఆలోచిస్తే, చాలా ఉపశమనం కలుగుతుంది. సహాయం దొరుకుతుంది. గ్రామాలలో డబ్బు లేదని కాదు. రైతుల వద్ద లేదు. సన్నకారు, చిన్నకారు రైతుల వద్ద లేదు. అదే పైన గల 5 శాతం 10 శాతం ఉండే వ్యాపారస్థులు, ధనిక రైతులు, భూస్వాముల వద్ద వందల కోట్ల రూపాయలు ఉన్నాయి. లేవనే సమస్య లేదు. బ్యాంకులలో పెట్టుకున్నారు. ఆ విధంగా ఉన్న డబ్బును ఆకర్షించడానికి, మళ్లించడానికి, మన వ్యవస్థాపూర్వకమైన ఆలోచనతో, స్వయం సంపూర్ణమైన పద్ధతిలో ఆలోచించాలని, కాంక్రీటుగా ప్రభుత్వానికి సలహా చెప్పదలచుకున్నాను. ప్రధానమైన విషయం మీకు తెలియనిది కాదు. రైతుల ఆత్మహత్యల గురించి, అతి పెద్ద మీమాంసగా పెట్టి రు. 1 లక్ష, రు. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా కోసమా, హిస్టీరియాతోనా చనిపోతున్నారు అనడం రైతాంగాన్ని అవమానపరచడానికి తప్ప మరొకటి కాదు. ఆ చర్చకి పోవడం వద్దు. నా మనవి ఏమంటే పేరుకుపోయిన అప్పులవల్ల, వాటి వడ్డీ భారంవల్ల, వ్యవసాయం కావచ్చు. కాకపోవచ్చు కానీ వ్యవసాయ కారణంగా డబ్బు లేకపోతే, ఇతర కుటుంబ ఖర్చులకు, పిల్లల జీవితాలకు, ఆరోగ్యానికి తదితర అవసరాలకు డబ్బులేక, తీర్చలేక అప్పు చెయ్యడం జరుగుతుంది. రు. 10 వేలు తీసుకుంటే మరు సంవత్సరానికి రు. 15 వేలు, ఆ తరువాత రు. 20 వేలు, రు. 30 వేలు – ఈ మాదిరిగా అప్పుల భారం పెరుగుతుంది. ఎంతచేసినా, ఇంకా మిగిలిపోతుంది. కనుక రైతు రోజురోజుకూ క్రుంగిపోతున్నాడు. నిన్న, మొన్న చనిపోయిన వారి కథలు చూస్తుంటే, మూడు ఎకరాలు ఉన్న వ్యక్తికి రు. 1,50,000 ఉంటే, అందులో

ఎవరికయినా పోరాడి వాయిదా వెయ్యవచ్చు కానీ, కొంతమందికి మొహం చూపలేని పరిస్థితి ఉంటుంది·

ఎవరికయినా పోరాడి వాయిదా వెయ్యవచ్చుకానీ, కొంతమందికి మొహం చూపలేని పరిస్థితి
10·50 ఉ· ఉంటుంది· అవమానంతో భరిస్తున్నాడు· ఆ అవమానాన్ని భరించలేక చప్పుడు చేయక ఆత్మహత్య చేసుకోవాలనే నిర్ణయానికి వస్తున్నాడు ఎసెన్షియల్ పాయింటు ఏమంటే వ్యవసాయ పరిశ్రమలో ఏమాత్రం గిట్టుబాటు ధర లేకపోవడంవల్ల ముఖ్యంగా సన్నకారు, చిన్నకారు రైతుల గురించి నేను చెప్పనక్కర్లేదు 70, 80 శాతంఉన్న సన్నకారు, చిన్నకారు రైతులను ఆదుకోండి· వ్యవసాయం బాగుపడుతుంది· వారు సంతృప్తిగా ఉంటారు· వారిప్పైననే కేంద్రీకరించవలసిన అవసరం ఉంది· వారి అప్పుల బాధ గురించి మొట్టమొదటిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను· ఇప్పుడున్న కో ఆపరేటివ్ బ్యాంకుల గురించి మీకు తెలియయనిది కాదు· బహిరంగ రహస్యం అయింది· ఇది రైతులను ఆదుకునే కోఆపరేటివ్ బ్యాంక్ కాదు· ఎన్నికలు చేస్తున్నాము· పోటీలు పెడుతున్నాము· సి·సి· బ్యాంక్, ఆప్కాబ్ చేసుకుంటున్నాము కాని ఫలితం శూన్యం· రైతాంగానికి దక్కడంలేదు· అవి కూడా ఇన్‌స్టిట్యూట్స్ అయిపోయాయి· మధ్య దళారీలు బ్రతకడానికి కమీషన్ పొందడానికి, ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు తీసుకోవడానికి ఉపయోగపడుతున్నాయి తప్ప, సన్నకారు, చిన్నకారు రైతులకు సమయానికి అప్పు ఇచ్చేదానికి లేదు· వడ్డీ లేకుండ తగిన సహాయం ఎవరూ ఇవ్వరు· మెకానికల్‌గా బుక్ అడ్జస్టుమెంట్ చేస్తున్నారు తప్ప రైతాంగానికి రుణాలు ఇచ్చే సంస్థలుగా లేవు·

మనం 1970 లో మూట్యుయల్ ఎయిడ్ కోఆపరేటివ్ చట్టం పాస్ చేశాము· అది అందరికంటే ఎక్కువ ఉపయోగం రైతాంగానికి ఉంది· అది ఉపయోగించే శక్తి ఉంది· చాలామంది డబ్బు ఉన్నవారు· పట్టణాలలో ఉన్నవారు, గ్రామాలలో పుట్టిన వ్యాపారస్థులు కూడా జన్మభూమి స్ఫూర్తితో వారి గ్రామాలను బాగుచేద్దామనే స్ఫూర్తితో చాలామంది తమ పెట్టుబడులను ఈ మూట్యుయల్ ఎయిడ్ కోఆపరేటివ్ సొసైటీలలో పెట్టుకునే అవకాశం ఉంది· ఇప్పుడున్న కోఆపరేటివ్ సొసైటీలను పక్కకు పెడతారో, వీటిని రద్దు చేస్తారో, ఎలా ఉంచుతారో, పాడుచేస్తారో వాటి గురించి నాకు ఎక్కువ తెలియదు కాని వాటివల్ల ప్రయోజనం దాదాపు శూన్యం· మూట్యుయల్ ఎయిడ్ కో ఆపరేటివ్ అన్నవి ప్రతి గ్రామానికో, రెండు, మూడు గ్రామాలకో మీరు ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేయండి· మనం అందరం వెళ్ళి ప్రయత్నం చేద్దాము· ప్రభుత్వం ఒక టార్గెట్ తీసుకోండి ఆ ఊరిలో కో ఆపరేటివ్ సంస్థను రిజిస్టర్ చేసుకుంటే ప్రభుత్వ అధికారులకు జోక్యం ఉండదు· అందరూ కూడా అందులో డబ్బు పొదుపు చేసుకుంటారు· సన్నకారు, చిన్నకారు రైతాంగానికి తప్పనిసరిగా సకాలంలో అప్పు ఇవ్వడానికి అవకాశం ఉంది· రిజర్వ్ బ్యాంక్ ఇచ్చేది, మిగతా చోట్లనుంచి వచ్చేది కోఆపరేటివ్ బ్యాంక్ ద్వారా, కమర్షియల్ బ్యాంక్ ద్వారా ఆ రూల్స్, నిబంధనలు పెట్టి రైతాంగానికి చెబుదాము· గుప్తా కమిటీ రిపోర్టు వచ్చింది· ఇవ్వాళే న్యూస్ పేపర్లలో చూశాము· రిజర్వ్ బ్యాంక్ కో ఆర్డినేషన్ కమిటీ చేసిన రిపోర్టులో 18 శాతం వరకు షరతు అక్కర్లేదు· ఎక్కువ కూడా ఇచ్చుకోవచ్చు· తక్కువ కూడా

ఇచ్చుకోవచ్చు అన్నారు. 18 శాతం 20 శాతం కాదు ఇవ్వాళ కావలసిన 80 శాతం రైతాంగం ప్రైవేటు అప్పులు తెచ్చుకుంటున్నారు. మన కోఆపరేటివ్ సంస్థ, కమర్షియల్ బ్యాంక్స్ ఇవ్వడం లేదు. పెద్ద వ్యాక్యూమ్ వచ్చింది. రైతు భార్య పుస్తెలు, పిల్లల నగలు తాకట్టు పెట్టుకుని, నోటి మాటలు తాకట్టు పెట్టుకుని, ప్రాణాలు తాకట్టు పెట్టుకుని డబ్బు తెచ్చుకుంటున్నాడు. చివరకు విధిలేకపోవడంవల్ల నష్టపోతున్నారు. కోఆపరేటివ్ సిస్టం, కమర్షియల్ బ్యాంక్ సిస్టం మీరు చేసి జనరల్ చట్టాలను సవరించి మ్యూచ్యువల్ ఎయిడ్ కోఆపరేటివ్ సొసైటీస్‌ను పెట్టండి. ప్రతి మండలానికి ఒకటి కాదు పదయినా పెట్టడానికి సంసిద్ధం చేసి మనం అంతా కార్యకర్తలుగా బయలుదేరి వచ్చే సంవత్సరంలో కొన్ని వందలు వేలు కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటు చేద్దాము. చట్టం చేసేటప్పుడు చక్కని ఉపన్యాసాలు చేశాము. చక్కని వాగ్దానాలు చేశాము. ఆచరణలో శూన్యం. అధికారులు చట్టాలను అమలుపరచడం లేదు. చేస్తున్నామని చెబుతున్నారు కాని అధికారులకు దానిలో ఇంటరెస్టు లేదు. వారికి అంగులో జోక్యం ఉండే అవకాశం లేదు కాబట్టి 1970 చట్టాన్ని ఇంప్లిమెంట్ చేయడం లేదు. దానివల్ల పరపతి వ్యవస్థ దెబ్బతిందని మనవి చేస్తున్నాను.

రెండవది అగ్రికల్చర్‌లో ప్రైవేట్ మనీ లెండర్స్ రైతులను చాలా దోపిడీ చేస్తున్నారు. అగ్రికల్చర్ రిలీఫ్ డెట్ లాస్ చాలా ఉన్నాయి. తెలంగాణా ఏరియాలో ప్రత్యేక చట్టం ఉంది. అది 1953 నుంచి వచ్చింది. 1990, 1991 లో రెండుసార్లు పొడిగించారు. ఎప్పుడో ల్యాప్స్ అయిపోయింది. ల్యాప్స్ అయిపోయిన చట్టాలను పునరుద్ధరించాలని మేము అడిగాము. ముఖ్యమంత్రిగారిని అడిగితే తప్పక చేస్తామని, ప్రజాభిప్రాయం తీసుకుంటామని అన్నారు. ప్రజాభిప్రాయం బాగా వచ్చి మరిగి మరిగి మన అందరి దృష్టికి వచ్చి నిశ్చయంగా ఉంది. ప్రజలకు అభ్యంతరం లేదు. కోఆపరేటివ్ డెట్ రిలీఫ్ యాక్టు ప్రకారం - ప్రైవేట్ మనీ లెండర్స్ ఇచ్చిన అప్పుల భారాన్ని వారి ఇష్టం వచ్చిన వడ్డీ కాకుండా, ఇష్టం వచ్చిన రీతిలో కాకుండా, ఇష్టం వచ్చిన చర్యలు తీసుకునే విధంగా కాకుండా క్రమబద్ధం ప్రకారం అప్పులు ఇవ్వాలి. అప్పులు పుచ్చుకున్నా అసలు కంటే వడ్డీమించి ఉండకూడదు. సుప్రీం కోర్టు, హైకోర్టు జడ్జిమెంటులు ఎన్నో వచ్చాయి. వడ్డీ రేటు ఎంత ఉండాలి, ఎంత వసూలు చేయాలి. ఏ విధంగా వసూలు చేయాలని ఏదయితే నిశ్చయిస్తున్నామో మారిటోరియం ఎట్లా ప్రకటించాలి అని అనేకానేక చట్టాలున్నప్పటికీ కూడా వాటి గురించి పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం వెంటనే ల్యాప్స్ అయిపోయిన చట్టాన్ని పునరుద్ధరించడానికి ఈ సెషన్‌లోనే తీసుకురండి. చాలా ఉపయోగం ఉంటుంది. కనీసం రైతులు చనిపోయే ముందు లక్ష, 70, 80 వేల రూపాయలు బాకీ ఉన్నా నేను కోర్టుకి వెళ్లి అప్లికేషన్ పెట్టుకుంటే సగానికి సగం అయినా న్యాయం జరుగుతుంది. వచ్చే సంవత్సరానికో లేక రెండు, మూడు సంవత్సరాలకో చెల్లించుకుంటాననే ఆత్మవిశ్వాసం ఉంటుంది. ఆత్మ విశ్వాసానికి ఇప్పుడు ఆస్కారం లేదు. ముందు నుయ్యి వెనుక గొయ్యిలాగ ఉండి. భరించలేకపోతున్నారు. అటువంటి దీనావస్థలో ఉన్న రైతులు ప్రాణాలు కోల్పోయేదానికి నిర్ణయించుకుంటున్నారు. అటువంటి వారికి ఈ చట్టం ఉంది. ఈ చట్టాన్ని ఉపయోగించి నేను అప్పుల భారంనుంచి తొలగగలుగుతాను. క్రమక్రమంగా ఇవన్నీ తీర్చుకోగలుగుతాను అనే విశ్వాసం ఉంటే ప్రాణాలు కాపాడుకుంటాడు. తీవ్రమైన

చర్యలకు పూనుకోదు. అందుకే అగ్రికల్చర్ డెట్ రిలీఫ్ యాక్ట్లు ఎ.పి.లో మొత్తం 3, 4 ఉన్నాయి. తెలంగాణాలో ఒకటి ఉంది. వాటిని అన్నిటిని క్రోడీకరించి, వీటిని ఆధునీకరించి అందులో అవసరమైన సవరణలు తెచ్చి త్వరగా ఈ సెషన్‌లోనే చట్టం తీసుకురండి. పబ్లిక్ ఒపీనియన్ దీనికి వ్యతిరేకంగా లేదు. ఆలోచించాలి, చర్చించాలి అని ఆలస్యం చేయడంవల్ల లాభంలేదు. దయచేసి తక్షణమే డెట్ రిలీఫ్ యాక్టు తీసుకురావాలని మనవి చేస్తున్నాను.

వ్యవసాయంలో పంటలు పండించడానికి ఎరువుల కంటే క్రిమిసంహారక మందులకంటే విత్తనాల పాత్ర నూటికి 20 శాతం ఉంది. మంచి విత్తనం విత్తడంవల్ల అమాంతం 10 క్వింటాల్స్ పండే పంట 11, 12 క్వింటాల్స్ పండుతుంది. మన సమాజం కూడా పాడు సమాజమై పోయింది. ఎంతోమంది డబ్బు సంపాదించుకోవాలని, బాగా లక్షలు కోట్లు కూడబెట్టాలని అనుకుంటే అది రైతులను తప్ప ఇంకెవరినీ మోసం చేయడానికి వీలు కాదు. రైతులు మోసపోవడం తెలిక. శాస్త్రీయ జ్ఞానంవల్ల, మన వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు బాగా చెప్పడంవల్ల రైతులు ఆధునిక వ్యవసాయం వైపు దృష్టి పెడుతున్నారు. తప్పకుండా మంచి విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు కావాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇంతా అంతా ప్రయత్నం కాదు. పట్టణాలలో చూడండి. మమార్కెట్లలో చూడండి. వందల వేలమంది రైతులు క్యూలు కట్టుకుని మంచి మందులు కావాలని కోరుతున్నారు. వ్యవసాయం కోసం కష్టపడే రైతు, రక్తాన్ని చమటగా మార్చే రైతు, మన అందరికీ అన్నంపెట్టే రైతు, ఈ రాష్ట్రానికి, ఈ దేశానికి భవిష్యత్తు చూపే రైతు ఇవ్వాళ కాదు దశాబ్దాలు కాదు శతాబ్దాలు వరకు రైతుకు ప్రధాన వృత్తి వ్యవసాయం. ప్రధాన జీవనోపాధిగా వ్యవసాయం ఉంటుంది. ఎంప్లాయ్‌మెంట్ అపర్చ్యూనిటీ ఉంటుంది. వారందరూ అ విద్యతో, అజ్ఞానంతో, అనుభవాలు లేకపోవడంవల్ల సనాతన పద్ధతులు చేయడంవల్ల ఉపయోగం లేకపోవడంతో చితికిలబడ్డారు. ఇబ్బందుల పాలౌతున్నారు. వారి ఇబ్బందులు ఆసరా చేసుకుని అమాయకత్వాన్ని ఆసరా చేసుకకొని, అవినీతిని ఆసరా చేసుకొని మధ్యదళారీలు, సగం సగం చదువుకున్న వారు కనికరంలేని వారు, దయా దాక్షిణ్యం లేనివారు రైతాంగాన్ని పోట్టన పెట్టుకుంటున్నారు. కష్టాలపాలు చేస్తున్నారు. కల్తీ విత్తనాలను బాగా అమ్ముతున్నారు. నిన్నటి వరకు కల్తీ ఎరువులు అమ్ముతున్నారు. కల్తీ ఎరువులే కాదు, అన్నిటికంటే ప్రమాదకరమైన కల్తీ క్రిమిసంహారక మందులు అమ్ముతున్నారు. ప్రత్తిపంట పైన మందు కొట్టాలంటే ఫలానా మందు కొట్టాలని ఒకటి ఇస్తారు. అది రెండు, మూడు రోజులైనా ఆ పురుగు చావదు. మళ్లీ అదే దుకాణానికి వెళ్లి అది కాదు వేరే తీసుకోండని ఇంకోటి ఇస్తాడు. అప్పుడే డబ్బు కట్టనక్కర్లేదు. ఆ రైతు వెళ్లినప్పుడల్లా రు. 300, 500, 1200 లు ఇలా పెంచుకుంటూపోయి ఇది కాదని అది, అది కాదని ఇది ఎన్నో మందులిచ్చి ప్రత్తిపంట చేతికి వచ్చేసరికి ఈ క్రిమిసంహారక మందులకు ఎరువులకు రు. 12, 15 వేలు బాకీ పెడతాడు. విత్తనాలకు, క్రిమి సంహారక మందులకు పండిన పంట అమ్మినా సరిపోక బాకీలు తీర్చుకోలేక సరయిన ధరలురాక ధరల విషయం తరువాత చెబుతాను, రైతు బాధ పడుతున్నాడు. సమస్య చెప్పడంకాదు పరిష్కారం కూడా చెప్పాలని నా ఉద్దేశ్యం. నేను

ముందుగా మనవి చేసినట్లు రైతులే స్వంత కోఆపరేటివ్ సొసైటీస్ ప్రతి రెండు, మూడు గ్రామాలకు పెట్టుకుంటే దాని ద్వారా సహకారం చేద్దాము. ప్రభుత్వంచేత మంచి సొసైటీలుగా గుర్తింపు పొందిన తరువాత వారికి వివరించి రైతులే మందులు తెచ్చిపెట్టుకుని వారే అమ్ముకుని వారే లాభపడేలా చేయగలిగితే దోపిడీదారులు జోక్యం చేసుకునే అవకాశం ఉండదు అధ్యక్షా, దీనికి చట్టం వున్నది. క్రిమి సంహారక మందులలో
11.00 ఉ. కల్తీ, ఎరువులలో కల్తీచేసిన వారికి శిక్షించడానికి అనేక కమిటీలు, లోకల్‌గా పరిశీలనలుచేసే సంఘాలుకూడా వున్నాయి. కానీ శిక్షించడం అనేది జరగడంలేదు వేల కేసులు పట్టుకుంటే అందులో 10, 12, 13 కేసుల వరకయినా శిక్షలు పడకుండా విడుదల అయిపోతున్నారు. ఆ చట్టంలో ఏమివున్నదంటే దుర్మార్గం చేసినా, దొంగతనం చేసినా, కల్తీచేసినా పత్రికలకు ఎక్కడానికి వీలులేదు. ప్రచారం చేయడానికి వీలులేదు. రెండుసార్లు, మూడుసార్లు శిక్షపడినా పత్రికలలో రావద్దు. బహిరంగం చేయవద్దు. ఆయనకు రహస్యంగా వుండాలట. వ్యాపారం రహస్యమట. ఇలాంటి సెక్షను పెట్టినా, ఇలాంటి వివరణవున్న చట్టం రైతాంగానికి ఉపయోగపడేది కాదు. వాళ్లకు ఏ మాత్రం శిక్షలేదు. మనం కూడా ఏమి చేస్తున్నాం. శాసనసభలో రిపీటెడ్‌గా చెబుతున్నాము. మంత్రులు కూడా గ్రామాలకు వెళ్లినప్పుడు చెబుతున్నారు. శాసన సభ్యులు కూడా చెబుతున్నారు. కానీ రైతులకు న్యాయంచేసే నాథుడేలేడు. మంచి క్రిమి సంహారక మందులు రైతులకు సమయానికి అందడంలేదు అనే బాధతో రైతులు వున్నారు. అందుకనే మ్యూచ్యువల్ ఎయిడ్ కోఆపరేటివ్ సొసైటీలుపెట్టి వాళ్ళ గ్యారెంటీగా హోల్‌సేల్ ధరప్మైన సరఫరాచేసే ఏర్పాటుచేస్తే తప్పనిసరిగా ఈ సమస్య పరిష్కారం అవుతుందని మనవి చేస్తున్నాను.

వ్యవసాయ రంగంలో కొన్ని పంటలు పండుతున్నాయి. పంటలు పండేప్పుడు మార్కెటింగ్ చేయాలి. మార్కెటింగ్ శాఖ వున్నది. మార్కెటింగ్ మంత్రి వున్నారు. మార్కెట్లు వున్నాయి. ప్రతిసారి మనం సభలో చర్చిస్తున్నాం. మనందరికి తెలియనిది కాదు. మార్కెటింగ్ వ్యవస్థ ఇవాళ 100కి 5 శాతం కూడా రైతాంగానికి సహకరించడం లేదు. 95, 99 శాతం మార్కెట్‌లో వున్న మధ్యదళారీలు తూకంలో, సెక్రటరీగారి లంచాలు, కమీషన్ ఏజెంట్లయొక్క కమీషన్ ఇలా రకరకాలుగా వాళ్ళంతా డబ్బు తింటున్నారు తప్ప రైతుకు రావడంలేదు. జీరో అవుతున్నది. దీనిని ఎవరు కంట్రోల్ చేస్తారు? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికి మూడు సంవత్సరాలు అయింది. మార్కెట్ కమిటీనుంచి ఎంత ఆదాయం వచ్చింది? జీరో మార్కెటింగ్‌చేసి ధాన్యం, మిర్చి, ప్రత్తి మార్కెట్‌లోకి రాకుండానే బ్రోకర్లు వెళ్ళి మధ్యలోనే కొని అవసరం అయితే మార్కెట్‌కు నామ్‌కేవాస్తే 50 క్వింటాళ్ళకో, 100 క్వింటాళ్ళకో పన్నులు చెల్లించి వేల క్వింటాళ్ళు అమ్ముకుంటున్నారు. రైతాంగాన్ని మోసంచేసి డబ్బులు సంపాదించు కుంటున్నారు. మార్కెట్ వ్యవస్థలో మార్పు ఎందుకు రాదు? నాయకత్వం కొరకు మార్కెట్ కమిటీలు తప్ప రైతులకు చేసేవచేసి, రైతుల సమస్యలు పరిష్కరించి, వ్యవసాయోత్పత్తి పెంచే పరిస్థితులు లేవు. ఇన్ని జరిగిన తరువాత మొన్న ముఖ్యమంత్రిగారు,

చెప్పారు. ప్రత్యేకించి ప్రతి మార్కెంట్ కమిటీలో రైతులకు విజ్ఞానం కల్పించడానికి డబ్బు ఖర్చు పెట్టించి ప్రతి సంవత్సరం ట్రయినింగ్ పెడతామని అన్నారు. అది చాలా అవసరం. అత్యంత అవసరమయినది. ఈ డబ్బు చాలకుంటే పరిష్కార మార్గంచెప్పే జ్ఞానంవున్న వాడు ఎవరు? ఈ విశ్వాసంవున్న వాడు ఎవరు? ఎందుకు మనం చేయడం లేదు? ప్రజాప్రతినిధులమయి మనం ఎందుకు పూనుకోవడం లేదు? ఇదంతా అధికారి చేస్తాడా? అధికారికి ఏమి పని? కాబట్టి సగము సమస్యల పరిష్కారం ప్రజల హృదయంలో ప్రజా సేవకులుగా పనిచేసే వాళ్ళం చేయాలి తప్ప అధికారులకు అప్పజెబితే లాభంలేదు. మార్కెట్‌లో డబ్బు సంపాదించుకోవడం, కమీషన్ సంపాదించుకోవడం, రైతుల నెత్తిన బురద పులమడం తప్ప మార్కెట్లద్వారా రైతాంగానికి ప్రభుత్వానికి లాభం లేదు. పన్నులు రావడం లేదు. కొన్ని వ్యవస్థలను అలాగే వదిలిపెట్టారు. 'మీరు, మీరు భోంచెయ్యండి'. 'మీ ఏరియా, మీరు బ్రతకండి' అని చెబుతున్నాము. సంస్కరణలు చేస్తామన్నారు కానీ చేయడం లేదు. ఎందుకు యుద్ధ ప్రాతిపదికప్సైన చెయ్యరు? కమిటీలు వేస్తూనే సరిపోదు? కమిటీల యొక్క ప్రయోజనం ఏమిటి ఎన్ని మార్కెట్లలో ఎంత అమ్ముకున్నారనే వివరాలు విశ్లేషణ చేయకపోతే ఏ మాత్రం లాభంలేదు.

ఇక ధరల విషయానికి వస్తే దీని గురించి చాలా సుదీర్ఘమైన చర్చ చేయాలంటే ఇప్పుడు సాధ్యంకాదు. నిత్యావసర వస్తువుల చట్టం 1953 వ సంవత్సరంలో వచ్చింది. ధాన్యం ప్రత్తి, మిర్చి ఇవన్నీ కూడా నిత్యావసర వస్తువుల చట్టం క్రింద పెట్టారు. మరి ''నేను ఒక చిన్న పెన్సిలు కానీ, పెన్ను కానీ కొనుక్కుంటే సేల్‌ట్యాక్స్‌తో సహా దానిమీద వున్న ధర చెల్లించి తీసుకుంటున్నప్పుడు మరి నేను పండించిన మిర్చికి కానీ, పొగాకుకు కానీ నేవు ఇచ్చిన ధర తీసుకోవలయునా? ఇది ఫండమెంటల్ క్వశ్చన్ కాదు", కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికి బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అనండి లేకపోతే దేశంలోని పెద్ద, పెద్ద బడా పెట్టుబడిదారులు అనండి వ్యవసాయాన్ని తమయొక్క పారిశ్రామికాభివృద్ధి కొరకు, వ్యాపారాభివృద్ధి కొరకు ముడిసరకుగా వాడుకొంటున్నారు. ఆ మౌలికమైన ఆలోచనల్లో మార్పు రాకపోతే వ్యవసాయం బాగుపడే సమస్య లేదు. కేంద్రానికి ఆలోచన లేకపోతే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి చేయకూడదా? రాష్ట్ర ప్రభుత్వానికి ఆ అధికారం లేదా? రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని ధిక్కరించే హక్కు లేదా? కేంద్రానికి లేని మంచి ఆలోచన రాష్ట్రానికి వస్తే అందులో తప్పు ఏమి వున్నది? వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధర యివ్వక తప్పదు. సబ్సిడీ ఇస్తాము అంటున్నారు. నేను మనవి చేస్తున్నాను. విద్యుచ్ఛక్తి మరియు నీటి పారుదలమీద సబ్సిడీలు అన్ని రాష్ట్రాలలో ఇస్తున్నారు. సబ్సిడీల భారం తగ్గుతుంది. పండిన పంటకు ప్రభుత్వం సరైన ధర ఇస్తే రైతు ప్రభుత్వం పైన ఆధారపడి సబ్సిడీ కొరకు బ్రతిమిలాడే వాడు కాదు. లోన్స్‌మీద సబ్సిడీ అక్కరలేదు. మిగతా విషయాలలో సబ్సిడీ అక్కరలేదు. ఆఖరుకు విత్తనాలమీద, పురుగు మందుల మీద సబ్సిడీ అక్కరలేదు. తప్పకుండా వాళ్ళ కాళ్ళమీద వాళ్ళు నిలబడగలరు. కానీ గిట్టుబాటు ధర ఇచ్చే నాథుడే లేడు. ధరల దోపిడీలు చేస్తున్నారు. ధరలు పూర్తిగా నిలువరిస్తున్నారు. బయట,

అంతర్జాతీయ మార్కెట్‌లో వేరే ధర అయితే, బొంబాయి, నాగపూర్ మార్కెట్లలో వేరే ధరవుంటే మా ఊరిలో ధర ఎందుకు పడిపోతున్నది? కాబట్టి ఇది ప్రభుత్వం నిర్ణయించిన ధరలు కావు. అందుకొరకు మనం అంతా కలిసి ఈ మార్కెటింగ్ సొసైటీలను సక్రమంగా పని చేయించి రైతు పండించిన పంటను అక్కడ గోడౌన్‌లో కాపాడాలి. అలాగే నేను మనవి చేసినట్లు మ్యూచ్యువల్ ఎయిడ్ కోఆపరేటివ్ సొసైటీల ద్వారా బాగా విస్తృతంగా గోడౌన్ సౌకర్యాలు కల్పించి వాటియొక్క శీతల సంరక్షణ కోసం వస్తువులను ఒక నెల లేక రెండు నెలల కాలం కాపాడుకొని అమ్ముకుని లాభం సంపాదించుకునే విధంగా ఒక వాలంటరీ వ్యవస్థను తయారు చేయించే ప్రయత్నం ప్రభుత్వం చేయాలి. అధికారుల ద్వారా కాదు. ప్రభుత్వం స్వయంగా రాజకీయ నాయకులనందరిని పిలిచి ఇది చర్చించి చేయాలి. అది జరుగుతుందా? ప్రభుత్వమే చేయాలి అంటే ప్రభుత్వానికి సమయం లేదు. ఇక్కడ పరిష్కారం చేయలేదు. కాకపోతే ఫ్రీ మార్కెట్‌కు ఇచ్చివేయండి ఇస్తాము అంటారు. ఇవాళ ఫ్రీ మార్కెట్‌కు ఇస్తే అందరు చేసుకుంటామంటారు. ఎవరిది వాళ్ళు చేసుకుంటామంటారు. బడా పెట్టుబడిదారులు అమెరికా నుంచి వచ్చి డబ్బులు ఇచ్చి సహాయం చేస్తారు. కానీ దానికి ఆస్కారం లేదే. అందుకొరకు మనకువున్న యంత్రాంగాన్ని ఉపయోగించి కోఆపరేటివ్ సొసైటీలను పెట్టించి గిట్టుబాటు ధరలు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలి. గిట్టుబాటు ధరలు నిర్ణయించేప్పుడు ఆశ్చర్యం కలుగుతుంది. గుడ్డల ధరల విషయంలో ఎక్స్‌పర్ట్స్, సైంటిస్టులు చెప్పారు. పారిశ్రామిక వేత్తలు అంగీకరించారు. ఈ వాళ మార్కెట్‌లో మీటరు బట్ట ధర రు. 200 లు వుంటే అందులో రు. 100 లు రైతుకు భాగం. రైతుది సగ భాగం. ఇవాళ సగంలో సగంకూడా రావడంలేదు. ఇంత దోపిడీ జరుగుతున్నది. అందుకొరకు దీనిని అర్థం చేసుకోకూడదా? దానిని ఏమి చేయాలి? అవసరం అయితే ఎక్స్‌పోర్ట్ లైసెన్స్ ఇవ్వండి. మేము ఎక్స్‌పోర్ట్ చేయమన్నాము. అది చేయరు. నిత్యావసర వస్తువులు కాబట్టి మేము ఇవ్వమని ఢిల్లీ వాళ్ళు అంటారు. అంతేకాదు, ఈ దేశంలో వున్న జౌళి పారిశ్రామిక వేత్తలు కేంద్ర ప్రభుత్వాన్ని నిలవరించి ఇంతకంటే ధరలు పెంచడానికి వీలు లేదన్నారు. చివరకు కేంద్ర ప్రభుత్వం కూడా ధరలు పెంచడానికి ఆలోచించి, కమీషన్ వాళ్ళు ఆలోసించి బయటనుంచి దిగుమతి చేసుకున్నారు. సుడాన్‌నుంచి పత్తి దిగుమతి చేసుకున్నారు. సుడాన్‌నుంచి దిగుమతి ఏమిటి? ఆ మంచి పత్తి ఎం.సి.యు-5. పత్తి. మంచి రకం పత్తి మేము పండించమా అని అంటే తమరు ఎవరయ్యా అడగడానికి, మేము దిగుమతి చేసుకుంటాము అని దిగుమమతి పర్మిషన్ వాళ్ళకు ఇస్తారా? ఎగుమతి పర్మిషన్ వారికి ఇవ్వరా? కేంద్ర ప్రభుత్వం ఎగుమతి, దిగుమతి వ్యాపారం ఈ దేశంలోవున్న జౌళి పారిశ్రామిక వేత్తల స్వార్థ లాభాలకొరకు వున్నది. అమ్ముడు పోయివున్నది. ఆనాడు, ఈనాడు వున్నది. మరి ప్రభుత్వం ఏమి చేయగలుగుతుంది? పోరాడండి అవసరం అయితే స్వతంత్రించి వ్యాపారంచేసి ఎగుమతి చేయించండి. రాష్ట్రం ధిక్కరిస్తే ధిక్కరిద్దాము. పోరాడితే పోరాడుదాము. అంతేకాని వున్న వ్యవస్థలోనే సమస్య పరిష్కారం కావాలంటే కావడంలేదు. ఓపెన్ లైసెన్స్ సిస్టం కావాలి. వ్యాపారంలో ఎగుమతి అనేది లేకపోతే ధరలు రావు. ధరలు రాకపోతే ఎవ్వరయినా ఏమి చేస్తారు? అందుకొరకు గతిలేక చచ్చిపోవాలి. పోరాడి చస్తామనే ఒక

వ్యతిరేకత రైతాంగంలో వస్తున్నది అది తప్ప ఇక మార్గం లేదని నాగు [illegible]

చివరకు నేను మనవి చేసేది ఇరిగేషన్ విషయంలో ఎక్కువ చెప్పనక్కరలేదు.. ఇరిగేషన్ చాలా అవసరమే. విద్యుచ్ఛక్తి అవసరమే. సబ్సిడీలు చాలా అవసరమే. సత్వరం నీటిపారుదల వుంటే వ్యవసాయం అభివృద్ధి అవుతుంది. ఉత్పత్తి పెరుగుతుంది.
11.10 ఉ. వ్యవసాయోత్పత్తి లేకపోతే దేశానికి భవిష్యత్తు లేదు. తక్షణ సమస్య రైతుల అప్పుల నివారణ ప్రైవేటు వ్యక్తులు జలగల్లాగా చేసి దోపిడీని అరికట్టే చట్టం 'ఎగ్రికల్చర్ డెట్ రిలీఫ్ యాక్ట్'. తీసుకురండి. ఈ సెషన్‌లోనే తీసుకువచ్చి, అవసరమైన సవరణలుచేసి ఆమోదించి పీడిత రైతాంగానికి ఊరట కలిగించండి. అంతేకాకుండా కోఆపరేటివ్ రంగంద్వారా విత్తనాలు, ఎరువులు మొదలైనవి సమకూర్చండి. క్రొత్త కోఆపరేటివ్ చట్టం ప్రకారం విస్తృతంగా మ్యూచువల్ కోఆపరేటివ్ ఎయిడ్‌పెట్టి వేయండి. మీరు డబ్బు ఇవ్వనక్కరలేదు. వారిచే సృష్టించబడిన డబ్బును వారే తిప్పుకొని బాగుపడుతారు. క్రియేటివ్ థింకింగ్ అనేది మన రాష్ట్రంలో చాలా అవసరం. మన ముఖ్యమంత్రిగారు చాలా స్ట్రగుల్ చేస్తున్నారు. ప్రయత్నం ఒంటరిగా చేస్తే లాభంలేదు. ఇంప్లిమెంటేషన్ చాలా అవసరం. ఇంప్లిమెంటేషన్‌లో అధికారులను పెడితే లాభంలేదు. ప్రజాప్రతినిధులు వుండి, యుద్ధప్రాతిపదిక మీద ఈ దీనావస్థను తొలగించాలని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలోని రైతులు చాలా దురవస్థలో వున్నారు. ప్రకాశం జిల్లాలో రెండు, మూడు సంవత్సరాలుగా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తెలంగాణా ప్రాంతంలో కూడా యిది వచ్చింది. బయటి చావులు, ఇంటి చావులు, ఆత్మహత్యలు జరుగుతున్నాయి. ఈయొక్క మెట్టప్రాంతాలు, కరువు ప్రాంతాలలో హత్యలు, ఆహుతులు తప్ప మరొక మార్గంలేని పరిస్థితులు వున్నప్పుడు ఎవరి మనసులో కూడా శాంతి అనేది వుండదు. రాజకీయాలపైన, రాజకీయ పార్టీలపైన విశ్వాసం వుండదు. వారి ఆలోచనలను సరియగు స్థాయికి తీసుకురావాలంటే, వారికి శాంతియుత జీవనం కావాలంటే, స్వయం-పోషకత్వం కావాలంటే, వారికి వ్యవసాయమే ప్రధానమైన పరిశ్రమ కనుక ఆ పరిశ్రమను కాపాడడానికి ప్రయత్నం చేయాలి. వారి రుణభారాన్ని తగ్గించడానికి, వారు రుణభారంవల్ల చావకుండా చట్టాలను తెచ్చి, వాటిని అమలు జరిపి, వారికి ప్రత్యామ్నాయ మార్గాలను చూపవలసిందిగా కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. సాంబయ్య (చిలకలూరిపేట) :- అధ్యక్షా, జనాభాలో నూటికి 66 మందిగా వున్న రైతులు అందరికి కావలసినటువంటి వారే. కానీ సమస్య వచ్చినప్పుడు మాత్రం ఎవరికి పట్టనివారుగా వున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం అంటే మామూలు విషయం కాదు. వారు అప్పుల బాధతో కృంగిపోయి తెచ్చిన అప్పులకోసం తాకట్టు పెట్టిన బంగారం, హామీ పెట్టిన పొలం వేలంవేస్తారనే భయంతో, ఆత్మాభిమానంతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణాలు యివి

అయినప్పుడు, రైతులను ఈ ఆత్మహత్యలనుండి ఏ విధంగా కాపాడాలనేది ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రతిరోజూ ఒకరో, యిద్దరో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ వున్నట్లుగా పత్రికలో మాస్తున్నాము. దీన్ని అరికట్టాలి. ఆత్మహత్యలను ఆపాలంటే రైతులకు ప్రభుత్వంమీద విశ్వాసం కలగాలి. ప్రభుత్వం మాకు సహాయం చేస్తుంది. కాబట్టి మేము ఆత్మహత్యలు చేసుకోవలసిన అవసరం లేదు అనే భావన రైతుల్లో కలగాలి. ఈ రోజువరకు వారిలో ఆ భావన కలగలేదంటే చాలా దురదృష్టకరమైన విషయం. తీసుకున్న నిర్ణయాలు ప్రభుత్వపరంగా, చాలినంతగా లేవు. ప్రభుత్వ నిర్ణయాలు రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని కలిగించలేదనేది ఈ ఆత్మహత్యలను చూస్తూ వుంటే అర్థం అవుతోంది. రైతు తాను పెట్టిన పెట్టుబడిని బ్యాంకుల నుండి తెచ్చి వుంటాడు. ఒక వ్యాపారస్థుడు కూడా బ్యాంకుల నుండి పెట్టుబడిని తెస్తాడు. ఇంతకుముందు రైతు వేరు. ఇప్పటి రైతు వేరు. బ్యాంకుల ద్వారా తీసుకురావలసిన అవసరం లేనప్పుడు రైతుకు యిటువంటి పరిస్థితి ఎప్పుడూ ఎదురుపడలేదు. పైగా సకాలంలో వర్షాలు పడడంవల్ల రైతులు యిబ్బందులు పడేవారు కాదు. ఈనాడు ఈ పరిస్థితుల్లో పూర్తిగా మార్పు వచ్చింది. ఎకలాజికల్ యింబ్యాలెన్సువల్ల ఎప్పుడు వర్షాలు పడతాయో, ఎప్పుడు పడవో తెలియని పరిస్థితి వుంది. కొన్నిసార్లు ఎండాకాలంలో వర్షాలుపడి పైర్లు నష్టపోయిన పరిస్థితిని గత సంవత్సరం చూశాము. గత సంవత్సరం అకాల వర్షాలు కురిసాయి. ఇటు రైతు, అటు వ్యాపారస్థుడు ఒకే ఏజన్సీనుండి అప్పు తెచ్చినప్పుడు, రైతుకు యిచ్చే ప్రొటెక్షన్, వ్యాపారస్థుడికి యిచ్చే ప్రొటెక్షన్ వేరుగా వుండడాన్ని మనం చూస్తున్నాము. రైతు పండించే పంటకు కేవలం నాలుగవ వంతు మాత్రమే రుణంగా యివ్వడం జరుగుతోంది. ప్రత్తిని పండించడానికి ఒక ఎకరానికి రు. 12,000 ఖర్చయితే రు. 3,000 కు మించి యిచ్చే పరిస్థితి లేదు. మిర్చి పండించడానికి ఎకరానికి రు. 15,000 దాకా ఖర్చవుతుంది. అందులో నాల్గవ వంతుకు మించి అప్పుగా యిచ్చే పరిస్థితి లేదు. అదే ఏజన్సీలు, బ్యాంకులు వ్యాపారస్థునికి నూటికి 75 వ వంతు అప్పుగా యివ్వడం మనం చూస్తున్నాము. వ్యాపారస్థునికి యిన్సూరెన్సు సౌకర్యం వుంది. రైతు పరిస్థితి గాలిలో పెట్టిన దీపంవలె వుంది. అతనికి యిన్సూరెన్సు లేదు. కల్తీ పురుగు మందులతో, కల్తీ ఎరువులతో, ఎంతో కష్టపడి పండించిన పంట–గాలిలోని దీపంలాంటి పంట–ఇంటినుండి మార్కెట్టుకు చేరుతుంది. ఎటువంటి ప్రొటెక్షన్ లేని మార్కెట్టుకు చేరుతుంది. అక్కడ రైతుకు రక్షణలేదు. మనం ఒక మార్కెట్ విధానాన్ని ప్రవేశపెట్టామని అన్నాము. హాలెండ్‌లోనో, హాలెండ్‌లోనో ఆ విధానం సక్సెస్ అయిందని అంటున్నాము. అక్కడి పరిస్థితులకు భిన్నంగావున్న పరిస్థితులు వున్న భారతదేశంలో, ఆంధ్రరాష్ట్రంలో రైతు ఏ విధంగా అణచివేయబడు తున్నాడనేది ప్రభుత్వం గుర్తించాలి. ప్రభుత్వం ఒక ఏజన్సీద్వారా రైతు పండించిన పంటను కొనిపించవలసిన అవసరం వుంది. దానికి డబ్బు ఎక్కడనుండి వస్తుంది? కొన్నా, ప్రత్తి, మిర్చి నష్టాలపాలు అవుతుందనే పరిస్థితి వుంది. దీనికి కూడా ఒక మార్గం వుంది. మనసు వుంటే మార్గం వుంటుందన్నట్లు మార్కెట్ సెస్ రు. 100 కు ఒక రూపాయి చొప్పున వసూలు చేస్తున్నది. సంవత్సరానికి రు. 175 కోట్లవరకు వస్తోంది. ప్యాడీద్వారా రు. 120 కోట్లు, మొత్తం దాదాపు రు. 300 కోట్లు సంవత్సరానికి

వస్తోంది. ఈ డబ్బును ట్రెజరీలో పెట్టుకొని, రైతు పండించిన పంటమీద వచ్చిన సెస్సును మరలా రైతుకు ఉపయోగపడే విధంగా చేయాలనే విషయం తెలుసుకోకుండా,, మామూలు పన్నులాగా వాడుకుంటూ, వారికి న్యాయం చేయడం లేదు. కనీసం లింక్ రోడ్లు ఏర్పాటుచేసే దిక్కు, దివాణం లేదు. రైతులు సరుకులు తీసుకువెళ్ళడానికి లింక్ రోడ్లు వేసుకోవాలంటే, 20 శాతం ఆదాయంతో వేసుకోవాలని కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటుచేస్తే దానికి దిక్కులేదు. రైతు పంట కార్యక్రమాన్ని 1993-94 లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దాన్ని నీరు కార్చారు. రెండు, మూడు సంవత్సరాలుగా లింక్ రోడ్లను శాంక్షన్ చేయడంలేదు. రైతు పంట పథకం క్రింద డబ్బు యిచ్చే పరిస్థితిలేదు. రైతుకు మార్కెట్ రేటుకు అమ్మే పరిస్థితి వచ్చేదాకా తాకట్టు పెట్టుకొని, రైతు పంట పథకం క్రింద డబ్బు తీసుకుందామంటే, గోడౌన్ లేదు. మార్కెట్ కమిటీలో డబ్బులేదు. రాష్ట్రప్రభుత్వం యిచ్చే పరిస్థితిలేదు. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు రైతులను ప్రభుత్వం ఆదేశించింది. 'ప్రొడ్యూస్ ఆర్ పెరిష్' అవడం జరిగింది. పండించండి. లేకపోతే నాశనమౌతారు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చాక రైతు పరిస్థితి 'ప్రొడ్యూస్ అండ్ పెరిష్' అన్నట్లుగా వుంది. పండించి నాశనం కండి అని అంటున్నారు. అధ్యక్షా, తమరు కూడా చూస్తున్నారు. 1996-97 సంవత్సరపు పరిస్థితి యిప్పటికీ కొనసాగుతోంది. స్వాతంత్ర్యం వచ్చాక కూడా గిట్టుబాటు ధరకు ధాన్యం కొనడానికి దిక్కులేని అధోగతి వుంది. మనం ఎలా పరిపాలిస్తున్నామో కూడా అర్థంకాని పరిస్థితి వుంది. అన్ని రేట్లు క్రిందినుండి పైకిపోతే ప్రత్తిరేటు పైనుండి క్రిందికి పోతోంది. 1994-95 లో ప్రత్తిరేటు రు. 1800 (క్వింటాలుకు) కాగా 1995-96 సంవత్సరంలో రు. 1,000 లకు దిగింది. ఈ సంవత్సరం రు. 2,300 దాకా వుంది. ఆ తరువాత రు. 1,400. 1,500 లకు దిగింది. ఈ విధంగా పైనుండి క్రిందికి ధరలు రావడం, ఎగ్రికల్చరల్ ప్రొడ్యూస్ ప్రైసెస్ విషయంలోనే జరుగుతోంది. రైతులుచేసే కొనుగోళ్ళ విషయంలో ఒక్క రూపాయి తగ్గడం ఎప్పుడైనా చూశారా? పురుగు మందులు, ఎరువులు, ఎగ్రికల్చరల్ యింప్లిమెంట్స్ ధరలు పెరిగే పరిస్థితిలోనే వుంటాయి తప్ప తరిగే పరిస్థితి లేదు. నేను మనవి చేసేది ఏమంటే ఏ ప్రభుత్వం అయినా సరే, ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా సరే 'బలవంతుని నుండి బలహీనుడిని రక్షించాలి' అనే బేసిక్ ప్రిన్సిపల్‌ని అవగాహన చేసుకోవాలి. రైతు ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురి కాకుండా కాపాడవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వంపైన వుంది. బేసిక్ ప్రిన్సిపల్‌ను ప్రభుత్వం మరచిపోయి ప్రవర్తిస్తే రైతులు ఆత్మహత్యలు చేసుకోక ఏమవుతారు? 1997 లో పాలధర రెండుసార్లు మార్చారు. మొదట లీటర్ పాలధర రు. 14.60 వుంటే దాన్ని రు. 13.60 చేసి ఆ తరువాత రు. 12.60 చేశారు. మంచినీరు లీటర్ రు. 18 వుంటే పాలధర రు. 12 వుంది. ఇది ఎక్కడయినా వుందా? చెరుకు ధరను రు. 600 పర్ క్వింటాల్‌గా మీరు నిర్ణయించారు. వుప్పుకంప, పౌల్ట్రీలో పెట్టే కంపధర టన్ను రు. 8 00 దాకా వుంది. ఇటువంటి మరెక్కడైనా వుందా? రైతు విషయంలో ఇది సాధ్యపడుతుంది తప్ప, సంఘంలోని మరెవరి విషయంలో అయినా యిలాచేసి ప్రభుత్వం బ్రతుకుతుందా అని అడుగుతున్నాను. అప్పుడు బ్రతికకే పరిస్థితి వుండదు. రైతులది అసంఘటిత రంగమైనందువల్ల ప్రభుత్వానికి ఆడింది ఆట, పాడింది పాటగా పరిస్థితి వుంది.

11-20 ఉ. మీరు ఇంకొక విషయం కనుక చూస్తే, మనకు స్వరాజ్యం రాకముందే, మనకు ధాన్యం లేనప్పుడు ఎక్కడో బర్మానుండో బియ్యం, ధాన్యం దిగుమతి చేసుకుంటున్న రోజుల్లో బియ్యాన్ని, ధాన్యాన్ని ఎసెన్షియల్ కమాడిటీస్ క్రింద ఏర్పాటు చేశారు. ఇవాళటికీ కూడ ఒక జిల్లానుండి మరొక జిల్లాకు ధాన్యాన్ని మార్చుకోవడానికి వీల్లేదు. ఎఫ్.సి.ఐ. వాళ్ళ ఫిక్స్‌చేసిన రేటుకు కొంటే కొన్నట్లు లేకపోతే లేదు. ఎఫ్.సి.ఐ. వాళ్ళు టార్గెట్ ఎక్కడ ఫిక్స్ చేస్తున్నారు? మిల్లర్స్ దగ్గరనుండి లెవీ తీసుకొంటున్నారు తప్ప రైతులనుండి లెవీ తీసుకోరు. ఆ మిల్లరు కనుక కొనడం మానివేస్తే ఆ రైతు నాశనం అయిపోతాడన్న మాట. జిల్లాకు జిల్లాకు తిరిగి ధాన్యం అమ్ముకొనే పరిస్థితి లేదు. ఆ విధంగా రైతును ట్రాబిల్ చేసి, ఎటూ పోలేని పరిస్థితిలో ఈనాడు రైతును పెట్టి తక్కువ రేటుకు ధాన్యం తీసుకొంటున్నారు. మీ ఇష్టం వచ్చిన రేట్లకు తీసుకొంటున్నారు. అదే పురుగుల మందుల రేటు, విపరీతంగా పెంచేస్తే, దానిని ఆపడంలేదు. ఈ విధంగా ఎందుకు చేయాలి? ఓపెన్ జనరల్ లైసెన్సింగ్ క్రింద మీరు ప్రత్తిని ఇంపోర్టు చేసుకొంటారే తప్ప, ఎక్స్‌పోర్టు కానేయరు మళ్ళీ, ఎంత అన్యాయం రైతులమీద పెడుతున్నారు? అదే పంటను ఎక్కువ పండించినపుడు ఎందుకు ఓ.జి.ఎల్. క్రింద ఎక్స్‌పోర్టు చేయనేయరు? ఇదంతా ఎందుకు జరుగుతున్నది అంటే టాక్స్‌టాల్ మిల్లర్స్ చెప్పుచేతుల్లో ప్రభుత్వాలు ఉంటాయి కాబట్టి ఈ విధంగా చేస్తున్నారు. ఇంకొక దారుణమైన విషయం ఏమిటంటే, ఈ దేశంనుండి జరిగే ఎక్స్‌పోర్టులో 40 శాతం ఒక్క టెక్స్‌టైల్ రంగంనుండే ఉంది. ఆ విధంగా టెక్స్‌టైల్‌కు మూలాధారమైనటువంటి ప్రత్తి రైతు ఆత్మహత్య చేసుకొంటున్నాడు అంటే అసలు మనం ఎక్కడ ఉన్నాం. ఏమి చేస్తున్నాం? ఈనాడు టెక్స్‌టైల్స్ పరిశ్రమల వారు కొన్ని కోట్లాది రూపాయలు సంపాదించే పరిస్థితిలో ఉంటే, ప్రత్తి రైతు మాత్రం ఆత్మహత్య చేసుకొంటున్నాడు అంటే మనమందరం ఒకసారి వెనుకకు తిరిగి చూసుకోవాలి? ఎట్లా జరుగుతున్నది, ఏమి జరుగుతున్నది మనం ఆలోచించాలి. అటు పార్లమెంట్‌లోగాని, ఇటు అసెంబ్లీలో కాని రైతుల గురించి మాట్లాడే పరిస్థితి లేదు. ఏ పార్టీ అయినా కానివ్వండి. ఏ పార్టీ కేంద్రంలోకి, రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చినా రైతుల ఇబ్బందుల గురించి పట్టించుకునే పరిస్థితి ఇవ్వాలటికీ కలుగలేదు. అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే పద్ధతులు మార్చుకోవాలి. ఇంతకుముందు 1937 వ సం.లో అంటే స్వరాజ్యం రాకముందు అప్పులన్నీ రద్దు చేయడం జరిగింది. ఆనాటి పరిస్థితులు వేరు. ఆనాడు బ్యాంకులు జాతీయం చేయబడలేదు. బ్యాంకులు అప్పులు ఇచ్చే పరిస్థితి లేదు. అయితే అప్పుడు ప్రయివేట్ అప్పుల్ని రద్దు చేయడం జరిగింది. అయితే ఇప్పుడు ఆ చట్టం వర్తించకపోవచ్చు. కాని దానిని సవరించి, ఇలాంటి కెలామిటీస్ వచ్చినపుడు, అప్పులు తీర్చలేక ఈ విధంగా రైతులు సర్వనాశనం అయి, అప్పుల కోసమే ఆత్మహత్యలు చేసుకొంటున్న పరిస్థితుల్లో అప్పుల్ని రద్దుచేసే విధానాల్ని తీసుకొనిరావడం చాల అవసరం. ఎందుకంటే మనం చూస్తూనే ఉన్నాం. సెంట్రల్ గవర్నమెంట్ బడ్జెట్‌లో కొన్ని వందల, కోట్ల రూపాయల్ని, బ్యాంకులకు సబ్సిడీ ఇస్తున్నాం. కార్పొరేట్ సెక్టార్‌లో బ్యాడ్ డాట్స్‌ను రైట్ ఆఫ్ చేస్తూ బ్యాంకులకు సబ్‌సిడైజ్ చేయడం మనం చూస్తూనే ఉన్నాం. కాని రైతులు ఈ విధంగా ఆత్మహత్యలు చేసుకొంటున్న పరిస్థితులలో రైతుల

అప్పుల్ని మాత్రం కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడంలేదు. కాబట్టి వట్టాల్ని మార్పు చేయవలసిన అవసరం ఉంది. రైతుల్ని కాపాడుకోలేకపోయినపుడు పరిస్థితులు చాల దారుణంగా ఉంటాయని మనవి చేస్తున్నాను.. ఎందుకంటే ఇవ్వాళ మనకు అది కనిపించడం లేదు. ఎందుకంటే మన రాష్ట్రం పారిశ్రామిక రాష్ట్రం కాదు కాబట్టి. అందరం కూడ వ్యవసాయం మీద ఆధారపడుతున్నాం. కాబట్టి మనం ఇచ్చినా, ఇవ్వకపోయినా, మీరు చూసినా, చూడకపోయినా, మనం సహాయం చేసినా, చేయకపోయినా ఏదిక్కులేక రైతు వ్యవసాయం మీదే ఆధారపడుతున్నాడు. అయితే ఫుడ్ ప్రొడక్ట్సు పండించే వారి విషయంలో నూటికి 40 నుండి 60 శాతం వరకు సబ్సిడీ ఇస్తున్నారు. అదే రైతు విషయం వచ్చేసరికి నూటికి అయిదున్నర శాతం సబ్సిడీ ఇచ్చేటప్పటికి గగనం అయిపోతున్నది. రైతులకు ఇప్పటికే చాల సబ్సిడీలు ఇస్తున్నాం అనే వాదనలు కూడ అక్కడక్కడ వినపడుతున్నాయి.

ఎలక్ట్రిసిటీ బోర్డు విషయానికి వచ్చేసరికి, బోర్డుకు వచ్చే నష్టాలనన్నింటిని రైతుమీదే తోసేస్తున్నారు. బోర్డులో అందరూ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు, ఇతర అధికారులు కూర్చుని చర్చించుకొని భారాన్ని రైతుమీద మోపుతున్నారు. ఎందుకంటే బోర్డులో రైతు ప్రతినిధి ఎవరూ లేకపోవడంవల్లే ఇది జరుగుతున్నది. కాబట్టి ఎలక్ట్రిసిటీ బోర్డులో రైతు ప్రతినిధి కనుక ఉంటే ఇటువంటి తోసివేయడానికి వీల్లేని పరిస్థితి ఉంటుంది ఇక ఎలక్ట్రిసిటీ విషయానికి వచ్చేసరికి నేను చెప్పవలసిన పనిలేదు. గతంలో హార్స్‌పవర్ 50 రు. ఉంటే దానిని 400 రూ.లకు చేశారు తరువాత 60, 80రూ.లు ఉన్న నీటితీరువాను వాను 250 రు.లు చేశారు చేసినప్పటికీ రైతు దగ్గరనుండి ఇదాంతా వసూలు కావాలి కదా. రైతుల మీద మీరు వేసిన పన్నుల మేరకు అయినా మీరు రైతులు పండించిన పంటకు రైతుల తెప్పించకపోతే రైతులకు ఇబ్బంది కల్గుతుంది. దాని జోలికి పోకుండా అసలు రెమ్యునరేటివ్ ప్రైజ్ వస్తున్నదా, లేదా చూడకుండా మనం పన్నులు వేసుకొంటూ పోయే పరిస్థితి కల్పించడంవల్లే ఇలాంటి దురాగతాలకు అవకాశం కల్గుతున్నదని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను. కాబట్టి ఇటువంటి విషయంలో కూడ రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకోవాలి.

బ్యాంకులు ఇచ్చే అప్పుల విషయానికి వస్తే, 70 వ దశకంలో రైతులకు, పారిశ్రామిక వేత్తలకు ఇచ్చే మొత్తం అప్పులో, 17.5 శాతం మాత్రమే రైతులకు ఇస్తున్నారు. 80 వ దశకంలో చూస్తే, 11.6 శాతంకు తగ్గింది. అది ఇప్పుడు 90 వ దశకంలో వచ్చేటప్పటికి 10 శాతంకంటే తగ్గింది. ఇక రైతు ఏమయిపోతాడు? ఇంకొక విషయం ఏమిటంటే, ఎప్పుడయినా సరే అగ్రికల్చరల్ ప్రొడక్ట్సు సమృద్ధిగా లేనప్పుడే దిగుమతి చేసుకోవడం చాల అవసరం. పోయినసారి కమర్షియల్ క్రాప్స్ కాకుండా, కందులు, మినుములు వంటి అపరాలు క్వింటాల్‌కు 1800, 2000 రూ.లు ఉండేది. అకస్మాత్తుగా ఏదో ఒక దగ్గరనుండి మనం ఇంపోర్టు చేసుకోవడంతో అది 1000, 1200 రూ.లకు పడిపోయింది. ఇక ఎట్లా రైతు బ్రతకాలి? ఎంతో ఖర్చుపెట్టి

సబ్సిడీలు ఇచ్చి మన రైతులచేత పామ్‌ఆయిల్ తోటల్ని పెంచే ఏర్పాటు చేశారు. అయితే మళ్లీ మలేషియా నుండో ఇంపోర్ట్ చేసుకోవడంతో, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకుండా రైతు అల్లాడిపోయే పరిస్థితి వచ్చింది. అదే విధంగా కాటన్‌ను ఇంపోర్ట్ చేస్తున్నారు. అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే, అగ్రికల్చరల్ ప్రొడక్ట్స్ ఎక్కడయితే సమృద్ధిగా పండిస్తున్నారో వాటిని కనీసం ఇంపోర్ట్ చేసుకోకుండా ఉంటే పరిస్థితిని కల్పించవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా డిమాండ్‌కంటే సర్‌ప్లస్‌గా ఉన్నప్పుడు ప్రభుత్వం సేకరించవలసిన అవసరం ఉంది. అందువల్ల అగ్రికల్చరల్ సెస్‌ను ఇంకొక పర్సెంట్ ఎక్కువచేసి, ఆ మేరకు 600, 700 కోట్ల రూ.లు సేకరించినా రాష్ట్ర ప్రభుత్వం సెస్ జోలికి పోకుండా ఉంటే మంచి ఫర్టిలిటీ వస్తుంది. గుంటూరు జిల్లా ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాలలకన్నా పురుగుల మందు తయారీలో మంచి పేరు సంపాదించింది. మార్బన్ కంపెనీవంటి మాన్యుఫాక్చరింగ్ కంపెనీలనుండే పురుగుల మందులు కొని ఇస్తే ఇటువంటి పరిస్థితి లేకుండా పోతుంది. అయితే కల్తీ విత్తనాల తయారీలో కర్నూలు జిల్లా అన్ని జిల్లాల్లోకెల్లా ప్రథమం. ఈనాడు దానిని అదుపు చేయలేని పరిస్థితి ఉంది. రైతుకు ఏమి తెలుస్తుంది. ట్రూత్‌ఫుల్ లేబుల్స్ అనుకొని పాపం మంచి విత్తనాలు అనుకొని నాటి, ఎరువులు, పురుగుల మందులు కొని, కష్టపడి నీళ్ళుపోసి కష్టపడి వ్యవసాయంచేస్తే, సరైన పంటరాక సర్వనాశనం అయ్యే పరిస్థితులు ఈ రోజున ఉన్నాయి. ఇటువంటి విషయాల్లో తప్పకుండా శ్రద్ధచూపిస్తే ఇటువంటి దారుణాలు జరగకుండా ఉంటాయి. కాబట్టి ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండేందుకు రైతుల్ని రక్షించడానికి పూనుకోవలసిన అవసరం ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించకపోవడంవల్లే ఇటువంటి దారుణం జరిగింది. ఇంతకు ముందు నేను

11.30 ఉ. మనవి చేశాను. కాంగ్రెసు ప్రభుత్వం యిక్కడ ఉన్నపుడు ప్రత్తి విషయం ఈ విధంగానే వచ్చింది అప్పుడు కాటన్ కార్పొరేషన్‌ను యిక్కడకు తెప్పించి, గట్టిగా వత్తిడితెచ్చి కొనిపించడం జరిగింది. కాని అటువంటి పరిస్థితి యిప్పుడు జరగలేదు. మళ్లీ నిన్న పేపర్లలో చూశాం. వరంగల్‌నుంచి సి.సి.ఐ. ఎత్తేశారని, దానిని ఎత్తివేస్తే, మార్క్‌ఫెడ్ వుంది. వారికి యింతకుముందు కొనే-స్థాయి చాలా చిన్నది. వారేం కొంటారు? ఆటోమేటిక్‌గా రేటు పడిపోయింది. వేరే మార్గంలేదు. అదే విధంగా మిర్చికి రూ. 500 లేక 600 వుంటే ఆనాడు నేఫెడ్‌ని, మార్క్‌ఫెడ్‌ని పిలిపించి రూ. 1500 లకు కొనిపించింది. అదే విధంగా ఆయిల్‌సీడ్స్ ఈ ప్రభుత్వాలతో వత్తిడి పెట్టించి, సెంట్రల్ ఏజన్సీలను తెప్పించి, కొనిపించే ఏర్పాటు చేయడంలేదు. దానిమీద శ్రద్ధ చూపించడంలేదు. మీరుచేసే కార్యక్రమాలు ఏ మాత్రం రైతుకు సరిగ్గా ఉపయోగపడే పరిస్థితి కనబడడంలేదు. కర్షక విజ్ఞాన వేదికలు పెట్టారు. సంతోషం. ప్రభుత్వంనుంచి వెడుతున్నారు కాబట్టి, అన్ని పార్టీలనుంచి రైతుల సమస్యలను తెలుసుకున్నవారి చేత మాట్లాడిస్తారనుకుంటే, తతిమ్మా వారి విషయం వదిలిపెట్టండి. కనీసం తెలుగుదేశం పార్టీలో రైతుల పరిస్థితి తెలిసిన వారిచేత మాట్లాడించే పరిస్థితి కూడా లేదు. ఒక విషయం, మన ఆంధ్రరాష్ట్రంలో ఉన్న రైతులు చాలా ఎంటర్‌ప్రయిజింగ్ నేచర్ కలిగిన వారు. భారతదేశంలోనే యిటువంటి రైతులు లేరు. చాలామంది సెక్యూరిటీలలో పెట్టుబడులు పెడతారేమో గాని, యిక్కడ చాలామంది రైతులు యిన్‌సెక్యూర్డ్‌గా వున్న అగ్రికల్చర్‌లో పెట్టుబడులు పెట్టి గాలిలో దీపంలాగా

ఇన్సూరెన్సు కూడా లేని దానిలో పెట్టుబడులు పెట్టి, ఎక్కువ దిగుబడులు సాధిద్దాం అనుకునే మన రైతులకు ఉపన్యాసాలు చెప్పాల్సిన అవసరం లేదు. సైంటిస్టులను పిలవాల్సిన పనిలేదు. ఎరువులు, పురుగుమందులు, మంచి విత్తనాలు, సకాలంలో నీళ్ళు, ఎలక్ట్రిసిటీ ఏర్పాటుచేస్తే, మనం ఆయన జోలికి పోవాల్సిన అవసరం లేదు. ఆయనను ఆదుకోవాల్సిన అవసరం ఒక మార్కెటింగు వ్యవహారంలోనే. మార్కెటింగ్ వ్యవహారం జాగ్రత్తగా చేస్తే, రైతును పట్టించుకోవలసిన అవసరం లేదు.

(అధ్యక్ష స్థానంలో శ్రీ పి. చంద్రశేఖర్ ఉన్నారు.)

రైతులను పట్టించుకోకుండా, పంటమీద వేసిన సెస్సును రైతుకోసం ఖర్చు పెట్టకుండా ట్రెజరీలో మీరు వేసుకుంటే రైతులు దిక్కులేని వాళ్ళయిపోతారు. ఆ విధంగా కాకుండా, కనీసం రైతుమీద పంటమీద వేసిన సెస్సును ఆయన బాగోగులకు ఖర్చుచేయాలి.

తర్వాతి విషయం ఏమిటంటే, తక్షణం మీరు ఆత్మహత్య చేసుకున్న రైతులకు లక్ష రూపాయలు యిస్తున్నారు. వెంటనే డబ్బు రావడం, అప్పులవారు వచ్చి మా సంగతి ఏమిటని అడుగుతున్నారు. మరి మీరెందుకు డబ్బిస్తున్నారు? కుటుంబంలోని వ్యక్తి ఆకస్మికంగా చనిపోయాడు కాబట్టి ఆ కుటుంబం వీధిన పడకుండా వుండటానికి లక్ష రూపాయలు యిచ్చారు. ఆ కాస్త కూడా అప్పులవారు తీసుకుపోతే కుటుంబం గతి ఏంకాను? మీరిచ్చే లక్ష రూపాయలు విలువ లేకుండా పోతున్నాయి. మీరు ఆ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఈయన ఎందుకు చనిపోయాడు? ఈయన ప్రత్తి రైతా లేక జొన్నవేసి చనిపోయిన రైతా? అది కాదు. రైతు అనేవాడు అప్పుల బాధతో చనిపోతే అతనికి సహకారం ఇవ్వాలి. ఈ రోజు పొగాకు రైతుల పరిస్థితి కూడా అదే విధంగా తయారైంది. రూ. 7,500/- క్వింటాలకు కొన్నారు. మళ్ళీ రూ. 4.500 లకు యిప్పుడు వచ్చింది అదే లోగ్రేడు అయితే రు. 2000 లకు వచ్చింది. అతనింక ఎలా బ్రతుకుతాడు? అతడు రూ. 15 వేలు, 16 వేలు ఎకరానికి క్యూర్ చేయడానికి ఖర్చుచేసి, 2 - 3 క్వింటాల్సు అయితే ఆయన ఏ విధంగా బ్రతుకుతాడు? ఆత్మహత్య చేసుకోడా? వారికి మార్కెటింగు విషయంలో శ్రద్ధచూపించాలి అగ్రికల్చర్ ప్రాజెక్టుకు మార్కెటింగ్ లేకపోతే యిక ఆయన లేనేలేడు. అదే విధంగా ఎన్నో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని, ఇన్సూరెన్సు కూడా లేకుండా యింటికి చేరుచకున్న పంటను వ్యాపారస్తులు గద్దలాగా తన్నుకుపోతే అది కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోతే మరి యిక్కడ మన ఎగ్జిస్టెన్సుకు విలువ ఏమిటి? ప్రభుత్వం వీరిని రక్షించాల్సిన అవసరం వుంది. దానిలో శ్రద్ధ వహించాల్సిన అవసరం వుంది. ముఖ్యంగా ఈ ఆత్మహత్యలు చేసుకున్న వారికి సహాయం చేయాలి. ఎలక్ట్రిసిటీ, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు వంటి విషయాలలో సహకరించి పంట వేసుకోడానికి తప్పకుండా అతడికి సహాయపడాలని హృదయపూర్వకంగా కోరుతూ మనవి చేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు :– ఒక క్లారిఫికేషను అధ్యక్షా. సమాధానం తర్వాత వివరంగా చెబుతాను. పెద్దలు పాంబయ్య గారంటే నాకు చాలా గౌరవం. వారు మాట్లాడుతూ కొన్ని విషయాలను వక్రీకరించి చెప్పారు. ఈ హౌసులో దానిని సెపరేట్ చేయాల్సిన బాధ్యత నాపై వుంది. అది వారి దృష్టికి కూడా తేవాలి. కాటన్ కార్పొరేషను ఆఫ్ ఇండియాను మేము తీసుకువచ్చామని, మేమే కొనుగోలు చేయించామని, కాని ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ఆనాడు కొనుగోలు చేసిన దానికంటే 3 రెట్లు గత సంవత్సరం మేము కొనుగోలు చేశాము. ఆ సంగతి అందరికీ తెలుసు. నాఫెడ్ ద్వారా రూ. 1500/– క్వింటల్‌తో వారు మార్కెటింగ్ ఇంటర్‌వెన్షన్ పెడితే యిదే ప్రభుత్వం మార్కెఫెడ్ ద్వారా రూ. 22,050 యిచ్చి కొనుగోలు చేయించాము. అదే విధంగా మార్క్‌ఫెడ్, నాఫెడ్ కొనుగోలు చేయలేదని అన్నారు. ముఖ్యమంత్రిగారు రెవ్యూచేసి 35 శాతం పై విధంగానైన కొనుగోలు చేయాలని చెప్పడం జరిగింది అంతే కాకుండా లక్ష్మీపార్వతిగారు మాట్లాడుతూ, 75 శాతం బ్యాంకులలో డిపాజిటు చేస్తున్నారన్నారు. లక్ష రూపాయలు క్యాష్ యిస్తే 6 గంటలు చర్చ జరిగితే....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (ఎదకూరపాడు) :– అధ్యక్షా....

(అంతరాయం)

Chairman:-This is not the way. He has just given clarification. Please sit down.

శ్రీ పి. ఇంద్రారెడ్డి :– అధ్యక్షా, ఈ రోజు రాష్ట్రంలో అన్నంపెట్టే రైతన్న ఆత్మహత్యలు చేసుకుంటున్న ఈ సమస్యను అన్ని రాజకీయపార్టీలు వాయిదా తీర్మానాన్ని కోరుతూ గౌరవ సభాపతిగారిని అడిగితే వారు అనుమతించడం జరిగింది. ప్రభుత్వం కూడా సీరియస్‌గా స్పందించి ముందుకు రావడం కూడా హర్షించదగ్గ విషయం. స్పీకర్ సార్, 50 సంవత్సరాలుగా పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో పాలన సాగిస్తున్న ఈ ప్రభుత్వాలు, ఆత్మస్థైర్యం కోల్పోయి జాతీయ ఆదాయానికి 70 శాతం రూపాయలు అందిస్తున్న, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వార్షిక ఆదాయాన్ని సమకూరుస్తున్నటువంటి, అన్నంపెట్టే రైతన్న రమారమి 3 మాసాలనుంచి 300 మందికి పైగా ఆత్మహత్యలు చేసుకుంటున్న సమయంలో ఈ సభలోవున్న అన్ని రాజకీయ పార్టీలు తమ ఆవేదనను వెలిబుచ్చడం జరిగింది. ముఖ్యంగా నేను ఎక్కువ సమయం తీసుకోకుండా చెబుతున్న పరిస్థితి. ఈ రోజు దేశంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, యింకా 50 సంవత్సరాలకు పైగా పార్లమెంటరీ పాలన సాగిస్తున్న ప్రభుత్వాలు, నిర్దుష్టంగా, రైతు విధానాన్ని రూపొందించడంలో నేషనల్ అగ్రికల్చర్ పాలసీని రూపొందించడంలో వైఫల్యం చెందాయి. ఐ.ఎం.ఎఫ్. విధించిన ఆంక్షలకు లోబడి, ఆ విధానాలవల్ల, అగ్రికల్చర్ ఇన్‌పుట్స్‌మీద టాక్సు పెంచినందువల్ల, వ్యవసాయ రంగంపై జీవిస్తున్న రైతులు, ఎరువులపైన, క్రిమిసంహారక మందులపైన, విత్తనాలపైన విధిస్తున్న టాక్సులు వలన, సకాలంలో బ్యాంకులనుంచి అప్పులు అందించలేని

విధానంలోను, శాస్త్రీయమైన పద్ధతులను నిర్దిష్టంగా రూపొందించలేకపోవడం వల్ల ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నోగ్రామాలలో 300 లకు పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమైన విషయం. అనేక సందర్భాలలో రైతులు ఇబ్బందిలో
11.40 ఉ. వున్నప్పుడు వారిని ఆదుకొనేందుకు రైతులకు అనుకూలమయిన నిర్ణయాలు తీసుకొన్న దాఖలాలు వున్నాయి. గతంలో వి.పి. సింగ్ కేంద్రంలో ప్రధానమంత్రిగా దేవీలాల్ ఉప-ప్రధానిగా ఉన్నప్పుడు సుమారు పది వేల కోట్ల రూపాయలు సన్న, మధ్యకారు రైతులకు మాఫీచేయడం జరిగింది. ఎన్.టి. రామారావుగారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రైతుల ప్రయోజనాలు కాపాడడం కోసం 100 కోట్ల రూపాయల ఋణంపై వడ్డీ మాఫీచేయడం జరిగింది. నిన్న మొన్నటి వరకు కేంద్రంలో వున్న గుజ్రాల్ ప్రభుత్వం పోతూ పోతూ ఒక కలంపోటుతో పంజాబ్ [illegible] కేంద్ర ప్రభుత్వ ఋణాలు, బ్యాంకు ఋణాలు సుమారు 10 వేల 750 కోట్లు మాఫీ చేయడం జరిగింది. ఈ రోజు ఉన్న పరిస్థితిని అర్థం చేసుకొని ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో ఋణాల మాఫీకి ఈ సభలో ఒక తీర్మానం ప్రవేశపెడితే సమస్య పరిష్కారం అవుతుంది. నష్టపోయిన రైతులు ఆత్మస్థైర్యం కోల్పోయి దిక్కుతోచని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు వారు కూడా తీసుకోవాలి. ఈ మధ్యకాలంలో అన్ని రైతు సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయాలని పిలుపు ఇచ్చాము. ఢిల్లీ వెళ్ళి ప్రధానమంత్రిగారిని కలిసి, వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి వివరించినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించివచ్చిన భగత్‌సింగ్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకొంటామని ప్రధానమంత్రిగారు చెప్పారు. When we have approached the Central Government, We were assured that measures would be taken. But, we were disappointed very much. We have held discussions with the Hon'ble Prime Minister as well as with the Hon'ble Minister for Agricultue. But there are no developments. రాష్ట్ర ప్రభుత్వం స్పందించవలసిన రీతిలో స్పందించిన కారణంగా కేంద్ర ప్రభుత్వం స్పందించవలసిన విధానంలో స్పందించని కారణంగా అన్నంపెట్టే రైతన్నను ఆదుకొని ఋణం తట్టి ఆత్మహత్యలు నివారించగలిగామా అనేది ఆలోచించాలి. ప్రకటనలు చేసి నిర్ణయాలు చేసి 780 మండలాలు కరువు మండలాలుగా డిక్లేర్ చేసినందున ప్రయోజనం లేదు. ఉన్న దౌర్భాగ్యకర పరిస్థితిని సభద్వారా మీద్వారా ప్రభుత్వం ముందు ఉంచడానికి వాయిదా తీర్మానాన్ని ఇచ్చాము. ప్రభుత్వం చేసే కార్యక్రమాలు ఏమిటి అని అడుగుతున్నాము. అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఉంది. వరంగల్ జిల్లాలో 100 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నారు. నకిలీ పురుగుల మందులు నకిలీ విత్తనాలు కారణం. వ్యవసాయ శాఖ ఏమి చేస్తుంది. గత 88 మాసాల నుండి రైతు సంఘాలు పని చేస్తున్నాయి. ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాయి. ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక మీద చర్యలు తీసుకోకపోతే ఆకలిచావులు, ఆత్మహత్యలు తప్పవు అని ప్రజా ప్రతినిధులు హెచ్చరించారు. వరంగల్ జిల్లాలో నకిలీ పురుగుల మందు వ్యాపారం చేస్తున్న వ్యక్తి అగ్రికల్చర్ ఆఫీసర్‌కు సలహాదారుగా వున్నారు. పురుగుల మందు సరఫరా చేస్తున్నారు నకిలీ విత్తనాలు సరఫరా చేసినవారు రైతాంగానికి సలహాలు ఇస్తున్నారు. అగ్రికల్చర్, రెవిన్యూ,

సలహాదారుగా వున్నారు. పురుగుల మందు సరఫరా చేస్తున్నారు. నకిలీ విత్తనాలు సరఫరా చేసినవారు రైతాంగానికి సలహాలు ఇస్తున్నారు. అగ్రికల్చర్, రెవిన్యూ, మార్కెటింగ్ శాఖలు ఏమయ్యాయి. ఇంత ఘోరంగా వైఫల్యం చెందడానికి కారణం ఏమిటి? రైతన్న ఆత్మస్థైర్యం కోల్పోయి సకాలంలో రుణాలు అందక, ప్రభుత్వం కరువు పరిస్థితిని శాస్త్రీయంగా అంచనా వేయని కారణంగా వారికి తక్షణ సహాయం అందనందున ఆత్మహత్యల పరిస్థితి ఎదురయిందని మనవి చేస్తున్నాను. నకిలీ పురుగుల మందు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 12,650 నమూనాలు సేకరిస్తే 7,750 నమూనాలు కల్తీవని తేలింది. కల్తీ క్రిమిసంహారక మందులు సరఫరా చేసిన వారిలో కేవలం 12 వందల మందిపైన మాత్రమే చార్జిషీటు పెట్టారు. మీరు లీగల్‌గా అపారమయిన అనుభవం కలిగిన వారు. 7,750 కేసులలో ఎఫ్.ఐ.ఆర్. ఫైలుచేస్తే దానికి 200 మందిపైన మాత్రమే చర్య తీసుకొన్నారు. దీనివలన కోట్ల రూపాయలు పత్తి, ఆముదం, మిర్చి, పొగాకు, పొద్దుతిరుగుడు పువ్వువంటి పంటలపై 7 వేల కోట్ల రూపాయల నష్టం జరిగింది. సెక్షను 52 ప్రకారం నకిలీ పురుగుల మందు వ్యాపారులపై ఈ సెంట్రల్ యాక్టును అమలుచేయవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంమీద వుంది. విత్తనాల విషయంలో 2 వేల మందిపైన కేసులు బుక్‌చేస్తే 17 మందిపైన చార్జిషీటు ఫైల్ చేశారు. అగ్రికల్చర్ డిపార్టుమెంట్ ఈ విధంగా పనిచేస్తున్నదని మంత్రిగారికి, ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో ప్రధానంగా రబీ పంటకు, పునాస పంటకు 2,300 కోట్లు రైతులకు రుణం కావలసి ఉండగా కేవలం 2,300 కోట్లు మాత్రమే ఇస్తున్నాము. 9 వేల కోట్ల రూపాయలు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల నుండి పొందుతున్నారు. దీనిని క్రమబద్ధీకరణకు ప్రభుత్వం ఇంతవరకు ఒక చట్టం తేలేకపోయింది. విద్యుత్ కోత విపరీతంగా ఉంది. తెలంగాణా జిల్లాలో బోర్లు, వ్యవసాయ పంపుసెట్ల ఆధారంగా వ్యవసాయం చేస్తున్న రైతాంగం కోరినట్లు కనీసం 12 గంటలు కరంటు ఇవ్వలేక పోతున్నాము. వరిపంట, కూరగాయలు వ్యవసాయ పంటలు కాపాడుకోడానికి కనీసం 12 గంటలు కరంటు సరఫరా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను. రాష్ట్ర పరిస్థితిపై ముఖ్యమంత్రిగారు స్పందించి కేంద్రంలో గుజ్రాల్ ప్రభుత్వం పంజాబ్‌కు 10 వేల కోట్ల రూపాయల వ్యవసాయ రుణాలు ఏ విధంగా మాఫీ చేశారో మన ఆంధ్రప్రదేశ్‌లోని మొత్తం రైతాంగం అప్పులు మాఫీచేయడం కోసం ఈ శాసనసభలో ఒక తీర్మానం చేయాలని కోరుతున్నాను. రాజకీయాలకు అతీతంగా సలహా తీసుకొని రైతు సమస్యల పరిష్కారం కోసం జాతీయ, సహకార బ్యాంకులు ఇచ్చిన అప్పులు మాఫీచేసే విధంగా తీర్మానం ప్రవేశపెట్టాలి. ఆత్మహత్యలు చేసుకొన్న రైతులకు 1 లక్ష ఎక్స్‌గ్రేషియా ముఖ్యమంత్రిగారు ప్రకటించారు గానీ ఇవ్వలేదు. దానిని 2 లక్షలకు పెంచాలని ముఖ్యమంత్రిగారిని తమద్వారా కోరుతున్నాను. 850 కరువు మండలాలలో రైతాంగం పునాస పంటకు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకోడానికి బ్యాంకుల నుండి ఆర్థిక సహాయం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలి. రిజర్వుబ్యాంకు 2 సంవత్సరాలకుగాను మారిటోరియం ఇవ్వడం జరిగింది. దానిపై ముఖ్యమంత్రిగారు స్పందించి దాని కాలపరిమితి 10 సంవత్సరాలకు పెంచాలని కోరుతున్నాను.

ఛైర్మన్ :- శాసనసభ కమిటీహాలు నెం. 3 లో శ్రీ అల్లూరి సీతారామరాజుగారి చిత్రపటాన్ని ముఖ్యమంత్రిగారు ఆవిష్కరించు నిమిత్తం మరియు టీ విరామం నిమిత్తం సభను 15 నిముషాలు వాయిదా వేస్తున్నాను.

ఉదయం 11.48 లకుగాను 15 నిముషాల కొరకు సభ వాయిదా వేయబడినది.

(సభ తిరిగి మధ్యాహ్నం 12-30 గంటలకు సమావేశమైనది)

(శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్ష స్థానంలో వున్నారు.)

Chairman:— Matters under Rules 304 and 74 are postponed.

సభ్యులందరికి ఒక మనవి. మధ్యాహ్నం 2.00 గంటలలోపల మినిస్టర్ రిప్లయి కూడా అయిపోవాలి. He will take half-on-hour for giving reply. 1.30 లోపల సభ్యులందరూ ముగించడానికి ప్రయత్నించాలి.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి (బాన్సువాడ):- అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో రాష్ట్ర రైతాంగం ఏ సమస్యలన్నైతే ఎదుర్కొంటున్నారో ఆ సమస్యల యొక్క పరిష్కారం కోసం చర్చించడానికి అవకాశం కలిగించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

మీద్వారా గౌరవ సభ్యులందరికి మనవి చేసేదేమిటంటే, ఈ రాష్ట్రంలో నూటికి 75 మంది రైతులే వున్నారు. అదే విధంగా ఈ శాసనసభలో కూడా శాసన సభ్యులు నూటికి 75 కంటె ఎక్కువమంది రైతు కుటుంబాలనుంచి వచ్చిన వారున్నారు. మనమందరమూ ఈ శాసనసభలో ఒక మంచి వాతావరణంలో చర్చించి, ఆ చర్చల ద్వారా రైతాంగానికి ప్రయోజనకరంగా వుండే విధంగా మనం నిర్ణయాలు తీసుకోవలసిన అవసరం వుంది. అంతే కాని ఈ సమస్యలను మనం ఒక రాజకీయ దృక్పథంతో, రాజకీయ ఉద్దేశ్యంతో చర్చించుకోవడం అంత మంచి పద్ధతి కాదు. రాష్ట్ర రైతాంగం ప్రకృతి వైపరీత్యాలవల్ల
12.40 మ. నష్టాలకు గురవుతున్నప్పుడు వారిని ఎలా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఆ విధంగా తోడ్పడుతూ, రాష్ట్ర రైతాంగంపట్ల మంచి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. ఇంకా నిర్ణయాలు తీసుకోవడానికి అవకాశం ఉంటె ఆ నిర్ణయాలని సభ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చును ఆ విధంగా రైతాంగాన్ని కాపాడవలసినదిగా కాపాడవలసినదిగా కోరుతున్నాను. మొట్టమొదటిగా ఒక్క విషయం చెప్పదలచాను.

1997 లో ప్రకృతి వైపరీత్యాలవల్ల, వర్షాభావ పరిస్థితులవల్ల ఈ రాష్ట్రంలో కరువు వచ్చినప్పుడు ఎటువంటి జాప్యం లేకుండా ఈ రాష్ట్రంలోని సుమారు 872 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించిన ఘనత ఈ రోజు తెలుగుదేశ ప్రభుత్వానికి దక్కింది. 1994 లో అసెంబ్లీ ఎన్నికల ముందు కరువు వచ్చినప్పుడు ఏమీ చేయలేదు. 1995 లో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తరువాత కరువు ప్రాంతాలను ప్రకటించింది. కానీ 1994 లో ఖరీఫ్‌లో కరువువస్తే వెంటనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించలేదు. ఇది గమనించాలి. 1997 లో కూడా కరువు వచ్చిన వెంటనే రిపోర్ట్స్ తెప్పించుకొని కరువు ఉన్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడమే కాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా స్పందించి అనేక మంచి నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

ఈనాడు పంట వేసుకున్న రైతు ఈ క్రిమిసంహారక మందులు మొదలైన వాటివల్ల ఏ విధంగా నష్టపోతున్నారనేది ఒక రైతుగా నేను మనవి చేయదలచాను. ఆనాడు కాంగ్రెసు ప్రభుత్వం ఇక్కడ, కేంద్రంలోనూ అధికారంలో ఉన్నప్పుడు కాంప్లెక్స్ ఎరువుల ధరలు విపరీతంగా పెంచి, యూరియా ధరను కంట్రోల్ చేయడంవల్ల అంటే ఒకటికి నాలుగింతలు రేటు పెంచడంవల్ల రైతాంగం నష్టపోయారు. అందుచాటులో ఉన్న తక్కువధర యూరియాను పొలాల్లో వేసుకోవడంవల్ల నత్రజని ఎక్కువయి భూమి సారాన్ని కోల్పోయింది. ఈ రోజు ప్రత్తి, పొగాకు, వరి ఇతర వాణిజ్య పంటలకు ఈ రోగాలు వచ్చాయని అంటున్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచడంవల్లనే ఇలా జరిగింది.

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చూసినట్లయితే, క్రితంసారి తుఫానువల్ల పంట నష్టపోతే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి 64 కోట్ల మంది రైతాంగానికి రాయితీ ఇచ్చింది. ఈ మధ్యన ఇతర జిల్లాల్లో కూడా ప్రత్తి, మిర్చి ఇతర పంటలు నష్టపోతే రైతాంగానికి నష్టపరిహారం క్రింద సుమారుగా 3,57,000 మంది రైతాంగానికి రు. 37 కోట్లు రిలీఫ్‌ఫండ్ క్రింద రాయితీ ఇచ్చారు. సబ్సిడీ క్రింద రైతాంగానికి విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు మొదలయిన వాటికి రు. 62 కోట్లు సబ్సిడీ క్రింద రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం జరిగింది.

మొట్టమొదటిసారిగా ప్రత్తిధర పూర్తిగా పడిపోయి రాష్ట్ర రైతాంగం తీవ్ర నష్టానికి గురయితే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు స్పందించి 1,350 క్వింటాలు ధరను రు. 2,250/–లకు పెంచడానికి కృషిచేసిన సంగతి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈనాడు ప్లాంట్ ప్రొటెక్షన్ మెజర్స్ గురించి రాష్ట్ర ప్రభుత్వం రు. 24.00 లక్షలు ఖర్చుపెట్టి ఈ రైతాంగాన్ని ఆదుకోవడానికి తగు చర్యలు గైకొన్నది. ఇన్స్యూరెన్సు విషయానికి వచ్చినట్లయితే కొన్ని లొసుగులు ఉన్నాయి. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని మండల యూనిట్‌ని గ్రామ యూనిట్‌గా తీసుకోవడానికి పైలెట్ ప్రాజెక్ట్‌ని మహబూబ్‌నగర్, ప్రకాశం జిల్లాల్లో తీసుకొన్నారు. పంటల భీమా పథకాన్ని అన్ని కమర్షియల్ క్రాప్స్‌కి వర్తించే విధంగా మండల యూనిట్‌ని, గ్రామ యూనిట్‌గా తీసుకొని రాష్ట్ర రైతాంగం నష్టపోతే ఈ నష్టపరిహారం క్రింద ఇన్స్యూరెన్స్ చెల్లించే విధంగా ఈ పంటల భీమా పథకాన్ని

వర్తించేటట్లు కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు పంపే విధంగా మనం అందరం నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

గతంలో ఏ ప్రభుత్వం స్పందించకపోయినా ఈ ప్రభుత్వం ఏ విషయంలో అయినా వెంటనే స్పందిస్తోంది. ఎరువుల విషయంలో గతంలో కాంగ్రెసు ప్రభుత్వం కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెంచేందుకు కారణమయినది. పొటాష్ విషయం చూస్తే తెలుగుదేశం ప్రభుత్వం స్పందించి బస్తాకి రు. 30/- సబ్సిడీ ఉంటే దానిని రు. 187.50 కి పెంచింది. దీనివల్ల రాష్ట్ర రైతాంగం మొత్తానికి అదనంగా రు. 70 కోట్ల సబ్సిడీ అందించడం జరిగింది.

పర్చేజింగ్ ఆఫ్ డిస్‌కలర్డ్ ప్యాడి విషయంలో చూసినట్లయితే, ఈనాడు తుఫానువల్ల పంట పూర్తిగా నాశనం అయ్యింది. అందుకుగాను అటువంటి దానికి రిలాక్సేషన్‌గా దాదాపు 5 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు వేయడం జరిగింది. 20 శాతం డిస్‌కలర్డ్ ప్యాడి మాత్రమే అన్నారు. 20 శాతంకన్నా 40 శాతం, 50 శాతం డిస్‌కలర్డ్ ప్యాడిని కొనుగోలు చేయడానికిగాను నిబంధలను సడలించే అవకాశం కల్పించాలని కోరుతున్నాను. రాష్ట్రంలో ముఖ్యంగా రైతాంగం ఆత్మహత్యలకు కారణం పండించే పంటలకు ఒక ప్రక్కన పురుగుమందులు, విత్తనాలు మొదలయినవి కల్తీవి లభ్యం కావడమే. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెస్తున్నాను. క్రిమి సంహారక మందులు, విత్తనాలు సబ్సిడీమీద రైతులకు భిక్ష పెట్టడం కాదు. మంచి విత్తనాలు, మంచి క్రిమిసంహారక మందులు సరఫరా చేయడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈనాడు కొందరిమీద మార్కెట్‌లో అక్కడక్కడా కేసులు పెట్టారు. కేసులతో ప్రమేయం లేకుండా రైతాంగానికి కల్తీలేని విత్తనాలు, ఎరువులు సరఫరా చేస్తే సగం భారం వారినుండి తప్పించినవారమవుతాము.

ముఖ్యంగా ఈ నష్టపోతున్న రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలి. మార్కెట్ కమిటీద్వారా బ్యాంకులలో ప్లెడ్జ్‌లోన్ క్రింద సరుకును పెట్టి అప్పు తీసుకుంటున్నాము. కేవలం మూడు నెలలవరకే పండించిన పంటను ఆ గోడౌన్‌లలో పెట్టాలని అంటున్నారు. ఆ మూడు నెలలవరకూ ధర అదే విధంగా ఉంటుంది. కాబట్టి మూడు నెలల లిమిట్‌ని పొడిగించి కనీసం 9 నెలల వరకూ ఆ ధాన్యాన్ని నిలువ చేసుకోడానికి అవకాశం కల్పించాలని తమద్వారా మనవి చేస్తున్నాను. అదే విదంగా కమర్షియల్ క్రాప్స్‌వేసి
12.50 మ. నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని, నష్టపరిహారాన్ని సకాలంలో చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటోంది రాష్ట్ర ముఖ్యమంత్రి ! ప్రతి రైతుల ఆత్మహత్యల విషయమ్మె వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా బాధిత కుటుంబాలకు ఇచ్చారు. అదే కాకుండా ఐ.ఎ.వై. స్కీమ్ క్రింద ఇంటిని నిర్మించి ఇవ్వడం, పెన్షను మరియు ఆయా కుటుంబాలలో ఉన్న

పిల్లలకు రెసిడెన్షియల్ స్కూల్సులో సీట్స్ వచ్చేట్లు ఆదేశించడం జరిగింది. రైతాంగాన్ని ఓదారుస్తున్నారు. ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రిని అభినందిస్తున్నాను.

ఛైర్మన్ :- దయచేసి ముగించండి.

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి :- రాష్ట్ర రైతాంగం తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రిగార్కి విజ్ఞాపన పత్రాలు ఇచ్చాము. ఓ.వై.టి. స్కీమ్ క్రింద రైతులు కొనుగోలు చేసిన ట్రాన్స్‌ఫారంలు రిపేర్స్ చేసుకోవాలంటే రైతులే చేసుకోవాల్సి ఉండేది.. దీని విషయం రిప్రజెంట్‌చేస్తే ముఖ్యమంత్రిగారు అంగీకరించి డిపార్ట్‌మెంట్ వారే రిపేర్స్ చెసే విధంగా చర్యలు తీసుకొన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రిగార్కి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రాష్ట్రంలో 6405 త్రీ ఫేజ్ ట్రాన్స్‌ఫారంలు, 5602 ల సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫారంలు ఇచ్చినందుకు కూడా అభినందిస్తున్నాను. ఈ సంవత్సరం 50 వేల కనెక్షన్స్ బోర్స్‌కి ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. ఎస్.సి., ఎస్.టి., బి.సి. మరియు డి.ఆర్.డి.ఎ. ద్వారా లోన్స్‌తో బోర్స్ తీసుకొన్న రైతాంగానికి తొందరలో కనెక్షన్స్ ఇప్పించడానికి తక్షణమే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర శాశ్వత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని, రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఇరిగేషన్ ప్రాజెక్టు గురించి మొట్టమొదటిసారిగా వివిధ సంస్థల కో-ఆర్డినేషన్‌తో 5 వేల కోట్ల రూపాయలు ఖర్చుతో ఆరు లక్షల ఎకరాలు అదనముగా సాగులోనికి తీసుకురావడానికి ప్రయత్నం చేసినందుకు కూడా అభినందిస్తున్నాను. వాటర్ యూజర్స్ అసోసియేషన్సని. ఇన్‌వాల్వుచేసి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతున్నందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. రాష్ట్ర రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు రావడానికి ప్రయత్నంచేస్తే ఈ ఆత్మహత్యలు కాకుండా ఉంటాయి. అప్పుడే రైతాంగాన్ని కాపాడడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) :- అధ్యక్షా, ఈ రోజు శాసనసభలో రాష్ట్రవ్యాప్తముగా నెలకొన్న తీవ్ర అనావృష్టి పరిస్థితులపైనదాని ప్రభావం రాష్ట్ర రైతాంగంపైన చూపించే ఈ పరిస్థితుల్లో ఈ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు వాటికి ప్రభుత్వం తరఫున పరిష్కార మార్గాలు చూపించాల్సిన అవసరం బాధ్యత ఈ రోజు శాసనసభ్యులమైన మనందరిపైనా ఉంది. ఈ రోజు నెలకొని ఉన్న పరిస్థితులకు ప్రభుత్వ బాధ్యత ఎంత? ప్రకృతి బాధ్యత ఎంత? వీటిలో ప్రభుత్వం సరైన రీతిలో స్పందించిందా? లేకపోతే ప్రభుత్వ యంత్రాంగం చేయాల్సినది ఇంకా చేయలేదా? అనే విషయాలు ఆలోచించాల్సి ఉంది. ఒకరిపైన ఆరోపణలు, ప్రత్యారోపణలకు పరిమితం కాకుండా రాష్ట్ర వ్యాప్తముగా రైతాంగం ఎంతో ఆశతో ఈ రోజు శాసనసభలో జరుగుతున్న చర్చను గమనిస్తోంది. ఆలోచించండి. ప్రభుత్వం చేపడుతున్న చర్యల గురించి మాట్లాడుకొనే ముందు ఒక విషయం మనవి చేస్తాను. ఈ రాష్ట్రంలో ఉన్న రైతాంగం సమస్యలు చెప్పుకోడానికి ఒక వేదిక లేకపోవడం మనం గుర్తించాల్సిన అవసరం ఉంది. పారిశ్రామిక వేత్తలకు, ఉద్యోగస్థులకు అసోసియేషన్స్ ఉన్నాయి. వారు వారి వారి బాధలను వాటి ద్వారా చెప్పుకొనే అవకాశం ఉంది. రైతాంగంలో ఉన్న నాయకత్వ లోపంవల్ల వారిలో

ఆర్గనైజేషన్, డెసిషన్ మేకింగ్ పవర్ కరెక్ట్‌గా లేకపోవడంవల్ల వారి సమస్యలు మండల స్థాయికే పరిమితమౌతున్నాయి. జిల్లా రాష్ట్ర స్థాయిల్లో చర్చలు జరగడం లేదు. దీనివల్ల వారు లబ్ధి పొందడంలేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఏ రైతుల కోసం అయితే మార్కెట్ యార్డులు పెట్టామో అది పూర్తిగా మొత్తం ఉపయోగపడేలా చేయాలి. ప్రభుత్వం ఖర్చు చేస్తున్నప్పుడు అది పూర్తిగా వినియోగంలోకి రావడంలేదు. వాటిని అనుసంధానం చేసుకొంటూ కేవలం మార్కెట్ యార్డులకే కాకుండా రీసెర్చ్ ల్యాబొరేటరీ సెంటర్స్‌కి విజ్ఞాన వేదికగా కావాలి. ప్రభుత్వం చేపడుతున్న రీసెర్చ్ ఫెసిలిటీలు రైతాంగం యొక్క సమస్యలను దృష్టిలో పెట్టుకొని మార్పులు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నించాలి. రాష్ట్ర స్థాయివరకు ఒక వేదికను ఏర్పాటుచేసి వారి సమస్యలకు పరిష్కారం సూచించాల్సిన అవసరం ఉందని సభ దృష్టికి తెస్తున్నాను. గత 40, 50 సంవత్సరాలుగా రైతాంగంపై చూపిన శ్రద్ధని చూస్తే కేవలం వారికి సమస్య వచ్చినప్పుడే స్పందించడం జరిగింది కానీ, వారి బాగు కోసం ఎంతవరకు చేశామన్న విషయాలు ఆలోచించాలి. రాష్ట్రంలో ఏర్పడిన ప్రతికూల వాతావరణ పరిస్థితులు చూసి గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారు రైతులను ఆదుకొన్నారు. రాష్ట్రంలోని 772 మండలాలలో ఎన్నడూలేని కరువు పరిస్థితులు వస్తే వాటన్నిటినీ కరువు మండలాలుగా డిక్లేర్ చేయడం జరిగింది. రైతులకు కొంత రిలీఫ్ ఇవ్వడం కోసం రైతులు తీసుకొన్న ఋణాలను 7 సంవత్సరాల వరకు వాయిదా వేయడం, వడ్డీ నాలుగు శాతానికి తగ్గించడం జరిగింది. పీనల్ ఇంట్రెస్ట్ లేకుండా చేశారు. అదనంగా క్రొత్తగా లోన్స్ మంజూరుచేసే అవకాశాలు కల్పించారు. ప్రత్తి రైతులు ఆత్మహత్యలకు గుర్యైనారు. వీరిని ఆదుకోడానికి ప్రభుత్వంఉదారంగా ముందుకు వచ్చి పెస్టిసైడ్స్‌ని స్ప్రే చేయించడం జరిగింది. ప్రత్తి పంటలకు మిర్చపంటలకు మార్కెటులో అదనంగా ధరలు మంజూరు చేయించి వారి కష్టాన్ని పూర్తిగా తీర్చలేకపోయినా ఎంతోకొంత వరకు రిలీఫ్ ఇవ్వాలని సహాయం అందించడం జరిగింది. ప్రత్తిపంటవేసి నష్టపోయిన వందలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొన్నారు. వారి కుటుంబానికి ఆర్థిక సహాయంచేసి, వారి పిల్లలకు విద్యావకాశాలు కల్పించి, అదనంగా ఋణ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో కల్పించి ఆదుకొంది. ఇది కేవలం మనోనిబ్బరం కల్పించడమే ఔతుంది. మనమందరం కలిసి వీరిలో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇటువంటి పరిస్థితులే రాయలసీమలో నెలకొని ఉన్నా, తరతరాలుగా వస్తున్న కరువుతో అలవాటు పడిన అక్కడి ప్రజానీకం మళ్ళీవచ్చే సంవత్సరమైనా పంటలు పండించుకోలేకపోతామా అన్న ధైర్యముతో ఆత్మహత్యలకు పాల్పడడం లేదు. తెలంగాణా మరియు ఇతర జిల్లాలలో ఒక్కసారిగా ఆత్మస్థైర్యాన్ని కోల్పోయిన ఈ రైతాంగానికి ప్రభుత్వం ఎట్లా సహాయ సహకారాలు అందించిందో అదే విధమైన సహాయ సహకారాలు రాయలసీమ వారికి కూడా కల్పించాలని కోరుతున్నాను. ఇన్సూరెన్సు కొన్ని జిల్లాలకు మాత్రమే పరిమితం చేశారు. గతంలో చాలా మంది సభ్యులు కమర్షియల్ క్రాప్స్‌కి అనుమతింప జేయాల్సినదిగా కోరారు. అది చేయాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. అనంతపురం జిల్లాలో గ్రౌండ్‌నట్ తీసుకొంటే 20 శాతం, 30 శాతంకి మించిరాని పరిస్థితి ఉంది. రైతుల పెట్టుబడి పావలాకి రాని పరిస్థితి ఉంది.

ఇన్స్యూరెన్స్ ద్వారా కేవలం రెండు, మూడు పైసలు మాత్రమే వస్తున్నాయి. ఈ పరిస్థితులో మెహబూబ్‌నగర్ జిల్లాని .. టోటల్‌గా ఇన్స్యూరెన్స్ కవరయ్యే జిల్లాగా గుర్తించారు. అలాగే అనంతపూర్ జిల్లా ఇన్స్యూరెన్స్ కవర్ ఉండేటట్లు చూడాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను గ్రౌండ్‌నట్ క్రాప్స్‌కి కూడా ఇన్స్యూరెన్స్ కల్పించాలి. దీనిని కమర్షియల్ క్రాప్స్ జాబితాలో చేర్చాలని కోరుతున్నాను. ప్రభుత్వం వరంగల్ జిల్లాలో టెస్టింగ్ ల్యాబొరెటరీలను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలలో ఉన్న అన్ని మార్కెట్ యార్డులో ఇటువంటి టెస్టింగ్ ఫెసిలిటీలను ఏర్పాటుచేసి రైతాంగానికి ఖర్చు లేకుండా ఆయా మందులు పరీక్షించే విధంగా చేయాలని కోరుతున్నాను. అదేవిధంగా ఈ

1.00 మ. చర్యలకు పాల్పడుతున్నారో వారి మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని, అందు కొరకు ఒక చట్టం తీసుకురావాలని తెలియజేస్తున్నాను. రైతాంగానికి పెస్టిసైడ్స్ యిస్తున్నారు. అయితే ఏ టైములో, ఏ విధంగా, ఎంతెంత అప్లయ్ చేయాలన్న విషయాలన్నీ ఆయా బాటిల్స్‌మీద వుంటున్నది తప్ప, దానిని ప్రాక్టీసులో ఎలా చేయాలన్న అవగాహన రైతులను లేదు. ఎందుకంటే అవన్నీ ఇంగ్లీషులో రాయబడి వుంటాయి కనుక. అందువల్ల ఈ విషయాలను రైతాంగానికి తెలియజేసేందుకు తగు కార్యక్రమాలను కూడా ప్రభుత్వం చేపట్టవలసి వుందని తమద్వారా మనవి చేస్తున్నాను.

ఇక పవర్ సప్లయ్ విషయానికి వచ్చినట్లయితే ఇప్పటికే ముఖ్యమంత్రిగారు ప్రత్యేక శ్రద్ధతో కరెంటు 9 గంటలు యిస్తున్నారు. ఇంకా దానిని మెరుగుపరచవలసి వుందని తెలియజేస్తున్నాను. వ్యవసాయ శాఖలో అధికారులను ఫీల్డ్ వర్క్‌లో నియమించి, రాబోయే కాలంలో పెస్టిసైడ్స్‌ను ఏ విధంగా వాడాలన్న దానిని మానిటర్‌చేసి, కంట్రోలు చేసి, వారికి అవసరమైనప్పుడు రుణ సహాయాన్ని అందించే ఏర్పాట్లు చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. అంతేకాకుండా మన రాష్ట్రంలో యిప్పుడు ఎస్.సి, బి.సి, ఎస్.టి, మైనారిటీ వెల్ఫేర్ పోర్టుఫోలియోలు వుండి మంత్రులు నియమితులై వున్నారు. మరి వ్యవసాయ శాఖను మాత్రం ఆ విధంగా ఎవరూ గుర్తించడంలేదు. కనుక వ్యవసాయ శాఖను ఫార్మర్స్ వెల్ఫేర్ పోర్టుఫోలియోగా చేసి రైతాంగానికి, సరైన టైములో సూచనలు, సలహాలు యిచ్చేందుకు, కష్ట సమయాలలో వారిని ఆదుకునేందుకు తగు ప్రయత్నాలుచేసే విధంగా ఆ డిపార్టుమెంట్ పనిచేయాలని, కనుక ఆ పోర్టుఫోలియోను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం యిచ్చినందుకు తమకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బద్దం బాల్ రెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు శాసనసభయొక్క బిజినెసునంతా వాయిదా వేయవలసిందిగానూ, రాష్ట్రంలో జరుగుతున్న రైతు సమస్యలగూర్చి చర్చించేందుకు అవకాశం యివ్వవలసిందిగానూ ప్రతిపక్ష పార్టీల సభ్యులందరూ కోరడం జరిగింది. రైతు సమస్యలను గూర్చి సభలో చర్చించి వారిని ఆదుకునేందుకుగాను సమయం యిచ్చినందుకు మిమ్ములను అభినందిస్తున్నాను.

నిజానికి రైతులకు కలిగిన సమస్యలకు, ఇబ్బందులకు ఏ ప్రభుత్వమైనా సరే తప్పకుండ స్పందించడం జరుగుతుంది. ఈనాడు మనరాష్ట్రంలో రైతులు సమస్యలతో చాలా బాధలు పడుతున్నారు. ఏ ప్రభుత్వం వచ్చినప్పటికీ రైతులకు ఎన్నోరకాలుగా తమ సహాయసహకారాలను ఇస్తున్నప్పటికీ, అది సరైన పద్ధతిలో, సమయంలో అవసరమైన వారికి అందకపోవడంవల్ల రైతులు తీరని నష్టాన్ని ఎదుర్కోవలసి వస్తుంది.

ముఖ్యంగా రైతులను ఆదుకోవాలంటే కొన్నిసార్లు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండూ పూనుకోవలసి వుంటుంది. ఎందుకంటే పెద్ద ఎత్తున కరువు, వర్షాలు, తుఫానులు ఏర్పడినట్లయితే, ఇతర ప్రకృతి వైపరీత్యాలు వస్తే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని సహాయం కోరకు తప్పదు. అందువల్ల కేంద్ర ప్రభుత్వంద్వారా కూడా 500 కోట్ల రూపాయల నిధిని జాతీయ విపత్తు క్రింద డిమాండు చేయవవలసిందిగా అన్ని పార్టీలవారూ సూచించారు. అందుకు వెనుకాడ వలసిన అవసరం లేదు. డిమాండు చేయవలసిందిగా మీ దృష్టికి తెస్తున్నాను. ఈ విషయమై మేము ఢిల్లీ వెళ్ళడము అక్కడ వ్యవసాయ మంత్రిగారిని కలవడము జరిగింది. వారికి ఇక్కడ వున్న రైతుల పరిస్థితిను గూర్చి చెప్పడము, రైతులలో కొనసాగుతున్న ఆత్మహత్యల గూర్చి వివరించడం జరిగింది. వారిని ఒకసారి రాష్ట్రానికి వచ్చి పరిస్థితులను సమీక్షించవలసిందిగానూ, పరిశీలించవలసిందిగానూ కోరాము. అందుకు మంత్రిగారు ఒప్పుకున్నారు. సమయం తీసుకుని మన రాష్ట్రానికి వస్తామన్నారు. ఈనాడు మనం రాష్ట్రంలో వున్న రైతు సమస్యలను పరిష్కరించవలసిన అవసరం ఎంతైనా కలిగివున్నాము. ఆర్థిక, ఈతిబాధలతో రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా వారిని ఆదుకోవలసిన బాధ్యత మనందరిపైనా వుంది. దానిని నివారించడం కోసం మనం తగు ప్రయత్నాలు చేయాలి. అందుకుగాను రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధరలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. వారికి యిచ్చేటువంటి విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు నాణ్యత కలిగినవిగా వుండేట్లు చూడవలసి వుంది. నిజానికి మనం యిచ్చే విత్తనాలు తదితరాలన్నీ కల్తీవి కావడంవల్ల రైతులు నష్టపోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దొంగ వ్యాపారస్థుల బెడద పెరుగుతున్నది. వారు రైతులను దోచుకుంటున్నారు. నిజానికి రైతులు పంటలు నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడటంలో వారి ఆర్థిక స్థితిగతులే ప్రధాన కారణం. చేసిన అప్పులు తీర్చుకోలేక, బయటి వడ్డీ వ్యాపారులనుండి అప్పులను తెచ్చుకోవడం వాటిని తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. 300 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని చెపుతుంటే, ఇక్కడ ప్రభుత్వ పరంగా 18-3-1998 న కేవలం 149 మంది మాత్రమేనని ప్రకటన చేయడం జరిగింది. అందులో 89 మందికి నష్టపరిహారం యిచ్చామని అన్నారు. 60 మందికి సంబంధించి కేసులు పరిశీలనలో వున్నాయని అంటున్నారు. పేదరికంతో బాధపడుతూ, పంటలు చేతికందక, తెచ్చిన అప్పులు తీర్చలేక అవమానంతో ఆత్మహత్యలకు రైతులు పాల్పడితే, ఇంకా పరిశీలన ఏమిటండీ? గ్రామాలలో వున్న రైతులు సన్నకారు, చిన్నకారు రైతులు కాదా? ఆత్మహత్యలకు పాల్పడింది? ఆయా రైతులు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడ్డారని నిర్ధారణ

అయినప్పటికీ యింకా పరిశీలన చేయాలనడం దురదృష్టకరం. మీరు ఇచ్చేది ఒక లక్ష రూపాయలు మాత్రమే. అక్కడవున్న డిమాండు. 2, 3, 4 లక్షల రూపాయల చొప్పున వుంది. కలెక్టర్స్ ప్రభుత్వాన్ని తప్పుత్రోవ పట్టిస్తున్నారు. కనుక ఈ విషయంలో ప్రభుత్వం మానవతా దృక్పథంతో వ్యవహరించాల్సిందిగా కోరుతున్నాను. అప్పులపాలై గత్యంతరం లేక, ఆత్మహత్యలకు పాల్పడిన రైతుల కుటుంబాలకు, నిర్ధారణ చేయబడిన వారికి కూడా నష్టపరిహారం యివ్వడంలో తప్పుత్రోవలను పట్టడం మంచిదికాదు. చనిపోయిన వారిని గ్రామ, మండల జిల్లావారీగా గుర్తించి వారికి తగు సహాయాన్ని త్వరితంగా అందజేయవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు రైతుల పరిస్థితి ఆర్థికంగా బాగా దిగజారిపోయింది. అప్పులు చేయవలసివుంది. అలాంటివారికి రిజర్వు బ్యాంకు ద్వారా, జాతీయ బ్యాంకుల ద్వారా, నాబార్డ్ ద్వారా, సహకార, క్రెడిట్ సొసైటీ ద్వారా అప్పులో అందుబాటులో వుండే విధంగా ప్రయత్నించాల్సిన బాధ్యత మనమీద వుంది.

కేవలం మన రాష్ట్రంలో 2,300 కోట్ల రూపాయలు అప్పులు మాత్రమే రైతులకు యివ్వగలుగుతున్నారు. అంచనాల ప్రకారం మన రాష్ట్ర రైతులకు 10 వేల కోట్ల రూపాయల అప్పు అవసరమౌతోంది. అయితే ప్రభుత్వం నుండి 2,300 కోట్ల రూపాయలు మాత్రమే రైతులు పొందుతున్నారు. ఈ విధంగా బయటి నుండి, అంటే వడ్డీ వ్యాపారస్థుల నుండి 7,700 కోట్ల రుపాయలు రైతులు తీసుకోవలసి వస్తున్నది. అందువల్ల రైతు వడ్డీని కట్టలేక ఆత్మహత్యలకు పాల్పడవలసి వస్తున్నది. ప్రభుత్వం నుండి తీసుకున్న అప్పులయితే రైతులు షెడ్యూల్ ప్రకారం కట్టవలసి వచ్చినప్పటికీ, ప్రకృతివైపరీత్యాలు, తుపానులు ఏర్పడినప్పుడు తమ అప్పులను 5 సంవత్సరాలలో, 10 సంవత్సరాలలో రీ షెడ్యూల్ చేయవలసిందిగా కోరే అవకాశం వుంది. ప్రభుత్వం ఒప్పుకుంటుంది రైతులకు కొంత వెసులుబాటు వుంటోంది. అయితే రైతు ఎప్పుడైతే బయటి వ్యక్తుల నుండి అప్పును వడ్డీకి తీసుకుంటున్నాడో అప్పుడు వడ్డీ, చక్రవడ్డీలు పెరిగి రైతు అవమానంతో బాధపడవలసి వస్తున్నది. పేదవాడుగా మారుతున్నాడు. కొన్నిసార్లు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నాడు. అలా జరగకుండా మనం ఏవిధమైన చర్యలు తీసుకోవాలన్నది ఆలోచించవలసి వుంది.

1.10 10 వేల కోట్ల రూపాయలను నాబార్డు, రిజర్వుబ్యాంకు నుండి కాని జాతీయ
మ. బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు ఇచ్చే దానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను. ఇవ్వాళ సన్నకారు చిన్నకారు రైతుల రుణాలు రద్దు చేయమంటున్నాము. కాని రద్దు చేయలేకపోతున్నారు. అసలు కట్టడానికి కొన్ని సంవత్సరాలు గడువు ఇచ్చి వడ్డీని మాఫ్ చేయమంటున్నాము. ఆ వడ్డీ మాఫ్ చేయడం లేదు. ఇవ్వాళ బలవంతంగా వచ్చి రైతుల దగ్గర అప్పులు వసూలు చేస్తున్నారు. ఇది ఆపలేక పోతున్నారు. మళ్లీ రైతులకు కొత్త రుణాలు ఇవ్వమని చెబుతున్నాము. అట్టడుగున ఉన్నటువంటి వర్గాలకు ముఖ్యంగా సన్నకారు చిన్నకారు రైతులకు 75 శాతంలోను ఇవ్వమంటే పెద్ద పెద్ద వాళ్ళకు లోను ఇస్తున్నారు. కాని చిన్న వాళ్ళకు లోను ఇవ్వడంలేదు. ఈ పరిస్థితి ఏమో దిగజారిపోతున్నది. కాబట్టి వాళ్ళకి తప్పకుండా లోను ఇప్పించడానికి ప్రయత్నం చేయాలి. ఏ బ్యాంకు ద్వారా అయినా లోను ఇప్పించాలి. 1997–98లో విద్యుత్ బకాయిలు ఉన్నాయి. ఈ విద్యుత్ బకాయిలు పోర్చు పవర్కు

50/- రూపాయలు వుంటే 150/- రూపాయలకు పెంచారు. రైతులు ఇవ్వాళ కట్టే పరిస్థితి లేదు. ఇవాళ విద్యుత్ బోర్డుకు ప్రభుత్వం రెండు వేల కోట్ల రూపాయలు ఇచ్చింది. ఇవ్వాళ ప్రభుత్వమే నడుపుతుంది. కాబట్టి రైతుకు విద్యుత్ చార్జీలు మాఫ్ చేయాలని కోరుతున్నాను. ఎన్నికల ముందు 50 వేల పంపు సెట్ల కనక్షన్లు ఇస్తామన్నారు. కొత్త కనక్షన్ ఒకటి కూడా ఇవ్వలేదు రైతులకు 24 గంటల్లో 18 గంటలు కరెంటు ఇవ్వాలి. రైతులు సాదరంగా అదే వేడుకొంటున్నారు. 18 గంటలు కరెంటు ఇవ్వమని అడుగుతున్నారు పండించినటువంటి పంటలకు భీమా పథకం అమలు పరచడంలేదు. రైతు నష్టపోతున్నాడు. కాబట్టి పంటల భీమా పదకాన్ని తప్పకుండా అమలు పరచడానికి ప్రయత్నం చేయాలి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పొగాకు బోర్డు ఉన్నది ప్రత్తికి మిర్చికి బోర్డు అవసరం ఉంది. ఎందుకంటే ప్రత్తి క్వింటాలు 3 వేల రూపాయలు వుంటే ఇవ్వాళ 1800/ రూపాయలకు కూడా కొనడంలేదు. అదే విధంగా మిర్చి 4,500/- లకు అమ్ముడు పోతే ఇవ్వాళ 250/- రూపాయలకు కూడా కొనడం లేదు, ఇవ్వాళ మిర్చి పండించిన రైతులు దివాళా తీస్తున్నారు. ప్రయివేటు వ్యాపారులు కల్తీ మందులను అమ్మి మోసం చేస్తున్నారు, అంగ్రో ఇండస్ట్రీస్‌లో అందులో కెమికల్సు తయారు చేసేటటువంటి ఇండస్ట్రి వుంది, అది రెండు సంవత్సరాల నుంచి మూతపడి ఉన్నది. ముఖ్యమంత్రి గారికి, వ్యవసాయశాఖ మంత్రిగారికి కూడా చెప్పినాము. వాళ్లు రైతులకు అందుబాటులో వుండే విధంగా లాభసాటిగా క్రిమిసంహారక మందులు తయారు చేస్తున్నారు. మీరు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :- అధ్యక్షా, తెలుగుదేశం, బిజెపి. పార్టీలు మినహా ఇతర అన్ని రాజకీయ పార్టీలు రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో పెట్టుకొని తమ నిరసన వ్యక్త పరచడానికి రాష్ట్రంలో బంద్ పాటించడం దురదృష్టకరం. ఈనాడు రైతాంగం ప్రకృతివైపరీత్యాలే కాకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి మూలంగా ఆత్మహత్యలు చేసుకొనేటటువంటి పరిస్థితి ఎదురవుతుందని చెప్పకతప్పదు. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ రైతాంగానికి చేసిన వాగ్దానం ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోండి. దేముడు ఇచ్చిన భూమిపై, నీటికి పన్ను ఏమిటని చెప్పి అంతవరకు అమలులోవున్న 60/- రూపాయల నీటి పన్ను 200/- రూపాయల చేయడమే కాకుండా అంతవరకు అమలులోవున్న 75/- రూపాయలు హార్సు పవర్ విద్యుత్‌ను 50/- రూపాయలకు హార్సు తగ్గిస్తామని చెప్పి 1.50 హెచ్.పి. 250/- రూపాయలకు పెంచడంతోనే రైతుపై ఆర్థిక భారం పడింది. రైతు కొత్త వ్యవసాయం సాగులోకి తీసుకురావడం కొరకు భావులు త్రవ్వుకొని పంపు సెట్టు పెట్టుకొందామని అనుకొంటే విద్యుత్ కనక్షన్ ఇవ్వడం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు

ప్రతి సంవత్సరం లక్ష నుంచి రెండు లక్షల వరకు విద్యుత్ కనక్షన్సు ఇస్తే ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఏ ముహూర్తాన పదవి చేపట్టారో కాని రైతుల పాలిట శాపం అయినదని చెప్పకతప్పదు; ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ఇంతవరకు ఒక్క విద్యుత్ కనక్షన్ ఇవ్వలేకపోవడం ఇంత కంటే దురదృష్టం ఏమి ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాలు ఉత్పన్నమైనప్పుడు రైతును, ఆదుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పైన ఉంటుంది. యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వం అధికారంలో ఉండగా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి చతురాననమిశ్రా హైదరాబాదు వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ పక్షాన మేము వాళ్ల దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది. రాష్ట్రంలో ఉత్పన్నమైనటువంటి ప్రకృతివైపరీత్యాలు ఎదురైనప్పుడు రైతాంగాన్ని ఆదుకోవడడం కొరకు రాష్ట్ర ప్రభుత్వమే చర్యలు చేపట్టాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగారు చెప్పారు. కాని ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన రాలేదు; రాష్ట్రంలో ఒక్కరైతు ఆత్మహత్య చేసుకొన్నా కాని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించవలసి వస్తుందని చెప్పి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగారు చెప్పారు; రాష్ట్రంలో దాదాపు 300 మంది రైతులు ఆత్మహత్య చేసుకొన్నారు. ఇది సర్కార్ హత్య అని చెప్పకతప్పదు. పోలీస్ స్టేషన్‌లో లాకప్ హత్యలు రాష్ట్రంలో రైతాంగం యొక్క సర్కారీ హత్యలు ఇంతకంటే ఘోరం ఏమివుంటుంది. 300 పైన రైతులు ఆత్మహత్యలు చేసుకొంటే ప్రభుత్వం కేవలం 149 హత్యలే అని చెప్పి చిత్రికరించడం జరిగింది; 149 మంది ఆత్మహత్యలలో కేవలం 89 మంది రైతులను ఆదుకోడానికి లక్ష రూపాయలు ప్రకటించారు. 60 మంది రైతులకు ఎక్స్‌గ్రేషియో చెల్లించకుండా ప్రభుత్వం దానిని పరిశీలిస్తుందని చెప్పి అంటున్నారు; ఒకవైపు రైతు చనిపోయిన తరువాత ఇంకా పరిశీలించడం ఏమిటి? మీరు ఆలోచించండి. పార్లమెంటు ఎన్నికల నిర్ణయం వెలువడిన తరువాత వరంగల్ జిల్లాలో ఒక ప్రత్తి రైతు చనిపోతే ముఖ్యమంత్రిగారు జిల్లాను సందర్శించి లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియో ప్రకటించారు; పార్లమెంటు ఎన్నికలు ప్రకటించిన తరువాత రైతు

ఆత్మహత్య చేసుకొంటే అప్పుడు మీరు కళ్ళు తెరుచుకొన్నారా? అంతకన్నా ముందు చనిపోయినటువంటి రైతు ఆత్మహత్య చేసుకొంటే అతని ఎక్సెగ్రేషియో చెల్లించవలసిన బాధ్యత మీకు లేదా? కరీంనగర్ జిల్లాలో వడగళ్ల వాన మూలంగా రైతు పంట నష్టపోయి కొడిమేల మండలం సెప్పెర్ల గ్రామంలో నోమల భీమరెడ్డి అనే ఒక రైతు ఆత్మహత్య చేసుకొంటే సంవత్సరం గడచిపోయింది; ఇంతవరకు కలక్టరు రిపోర్టు పంపించినరే కాని ఆ రైతు కుటుంబాన్ని ఆదుకోవడం కొరకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదు; ముఖ్యమంత్రిగారు వరంగల్ జిల్లా సందర్శించినప్పుడు రైతులకు ఉచితంగా ఫెస్టిసైడ్సు సరఫరా చేస్తామని చెప్పారు. రైతాంగానికి ఉచితంగా ఫెస్టిసైడ్సు సరఫరా చేసినటువంటి దాఖలాలు లేవు. ఈ మాట నేను చెప్పడం కాదు; కాంగ్రెస్ పార్టీ పక్షాన కోదండరెడ్డిగారు, రెడ్యానాయక్‌గారు మేము వరంగల్ జిల్లా కలెక్టరును కలిసి రైతులకు ఉచితంగా ఫెస్టిసైడ్సు సరఫరా చేస్తామని చెప్పారు; అంటే ముఖ్యమంత్రిగారి ప్రకటన పేపర్లో వచ్చింది; కాని వ్రాత పూర్వకంగా మాకు ఎటువంటి ఉత్తర్వులు రాలేదు. మేము ఏమి చేయలేకపోతున్నాము అని చెప్పారు. అందుకని కరీమ్‌నగర్ కలెక్టరును అడిగి తెలుసుకోవడం జరిగింది; ఎటువంటి చర్య లేదు; మీరు ప్రకటనలపై చెప్పారు; కాని వాస్తవంగా చిత్తశుద్ధి వుంటే అమలులో చూపెట్టండి. గత సంవత్సరం కరీంనగర్ జిల్లాలో శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్టు మధ్యలో నీరు నిలచిపోవడంతో

దాదాపు 2 లక్షల ఎకరాల్లో పంట ఎండిపోయింది. మేము ఆ నాడు మహారాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న జేక్వాడ్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయిద్దామని ప్రభుత్వానికి ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా దానికి ప్రభుత్వం ఫలించలేదు. నీటిని విడుదల చేయించలేకపోయింది. ముఖ్యమంత్రిగారు కరీంనగర్‌లో బొప్పదండి ప్రాంతానికి వచ్చినప్పుడు రైతాంగాన్ని ఆదుకోవడం కొరకు బావులు త్రవ్వుకొన్నటువంటి వారికి ఇస్తామని, 400 ట్రాన్సుఫారాలు ఇస్తామని లోఓల్టేజి సమస్యను పరిష్కారం చేయడానికి, మూడు వేల విద్యుత్ కనక్షన్సు మంజూరు చేస్తామని చెప్పి అన్నారు.

1.20 మ. నాలుగు వందల ట్రాన్స్‌ఫార్మర్స్ యిస్తామని చెప్పారు. అదేవిధంగా మూడు వేల అదనపు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు యిస్తామని చెప్పడం జరిగింది. ఒక మాసం రోజులు మీరు నీరు యివ్వకపోవడం వల్ల పంటలు ఎండిపోయాయి. 30 రోజుల తర్వాత నీరు ఇస్తే ఏమి ప్రయోజనం? జిల్లాకు 400 ట్రాఫార్మర్స్ యిస్తామని చెప్పారు. అయితే ఇంతవరకు ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఇవ్వలేదని, మనవి చేస్తున్నాను. కనీసం జిల్లా అభివృద్ధి సమీక్షా మండలిని ఏర్పాటు చేయని దౌర్భాగ్య పరిస్థితి ఈనాడు వున్నది. ముఖ్యమంత్రిగారు కరీంనగర్ జిల్లాను సందర్శించినప్పుడు మూడు వేల పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్లు యిస్తామని చెప్పడం జరిగింది. కనీసం మూడు పంపుసెట్లకు కూడా ఇవ్వలేదని మీకు తెలియజేస్తున్నాను. ఈవిధంగా అమలు చేయకుండా కేవలం వాగ్దానాలు చేస్తే ఏమి ప్రయోజనం? అంతేగాదు, ఒక మాసం రోజులు నీరు యివ్వనందువల్ల ఎండిపోయిన పంటలకు సంబంధించి ఈరోజు నీటి పన్నును వసూలు చేస్తున్నారు. ఆయకట్టు వున్న మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరుగుతుందన్నారు. అయితే ఇంతవరకు ఉత్తర్వులు జారీ చేయలేదు. దయచేసి ఉత్తర్వులు తొందరగా ఇస్తే, నీటిపన్ను వసూలు చేయడం ఆగిపోతుంది. ప్రభుత్వ ఖజానాను నింపడానికి అధికారులు బలవంతాన రైతుల నుంచి నీటిపన్నును వసూలు చేస్తున్నారు. ఈనాడు ప్రభుత్వం కేవలం ప్రకటనలకే పరిమితమై వున్నదని చెప్పక తప్పదు. ఆయకట్టు, నానాయకట్టు ప్రాంతంలో పండిస్తున్నటువంటి ప్రత్తి, మిరప, వరి, మొక్కజొన్న మొదలైన పంటలకు మద్దతు ధర ప్రకటించామని అంటున్నారు. మా జిల్లాలోని జమ్మికుంట మార్కెట్‌లో మద్దతు ధర ప్రకటించినప్పటికీ, వ్యాపారస్తులు కొనుగోలు చేయకపోవడం వల్ల ఆ సమస్య చివరికి తీవ్రవాదుల చేతుల్లోకి వెళ్లి అంజయ్య అనే పత్తి కొనుగోలుదారుడు హత్యకు గురయ్యాడు. దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు. ప్రభుత్వం వహిస్తుందా? అని అడుగుతున్నాను. మీరు ఎంతవరకు మొక్కజొన్నగాని, వరినిగాని కొనుగోలు చేశారో దయచేసి చెప్పండి. మీరు ఇరిగేషన్ ప్రాజెక్టులను కట్టడానికి వందల వేల కోట్లు ఖర్చు చేస్తున్నారు. ప్రాజెక్టులు కట్టడానికి అవకాశం లేనటువంటి నానాయకట్టు ప్రాంతాలలో రైతులు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి బావులు త్రవ్వించుకుంటే, మీరు విద్యుత్ కనెక్షన్స్ ఇవ్వకుంటే ఎలా? వారికి విద్యుచ్ఛక్తి ఉచితంగా సరఫరా చేయండి. వారు అభివృద్ధి కావడానికి అవకాశం ఏర్పడుతుంది. తెలంగాణా ప్రాంతంలో 70 శాతం మంది రైతులు సాగునీటి సౌకర్యాలు లేక బావుల మీద ఆధారపడి బ్రతుకుతున్నారు. ఆ రైతాంగాన్ని ఆదుకోవడానికి విద్యుచ్ఛక్తి ఉచితంగా సరఫరా చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవలసిందిగా

కోరుతున్నాను. నేను రైతాంగ సమస్యలకు సంబంధించి స్పెసిఫిక్‌గా మాట్లాడుతున్నాను. రైతాంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వపరంగా కొంతమేరకు నష్టపరిహారం చెల్లిస్తున్నామన్నారు. అయితే ఎక్కడా చెల్లించలేదని మనవి చేస్తున్నాను. మాజీ ప్రధాని గుజ్రాల్‌గారు మన రాష్ట్రానికి వచ్చినపుడు, కాంగ్రెస్ పార్టీ తరఫున మేము వెళ్లి ఆయనను కలసి, రాష్ట్ర రైతాంగ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆయన వెంటనే రిలీఫ్ మెజర్స్ చేపట్టాలని చెబుతూ కొన్ని విడుదల చేస్తే, మీరు ఆ నిధులను యిస్తున్నారే తప్ప, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని మనవి చేస్తున్నాను. అదేవిధంగా గతంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని నిధులను పంపిణీ చేయడం జరిగిందని కూడా తెలియజేస్తున్నాను.

గ్రామీణ ప్రాంతాలలో వున్నటువంటి రైతాంగం, రైతు కూలీలకు పని లేని సమయంలో ఉపాధి కల్పించి వారిని ఆదుకోవలెననే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 'ఉపాధి హామీ' పథకం క్రింద వంద కోట్ల రూపాయలను రిలీజ్ చేస్తే మీరు ఆ నిధులను 'జన్మభూమి' కార్యక్రమాలకు మళ్లించి, రైతుల మీద అదనంగా భారం పడే విధంగా చేశారు. తెలంగాణాలో ఒక మోటు సామెత వుంది. 'అవ్వ అన్నం పెట్టదు, అడక్క తిన్నివ్వదు' అనే విధంగా మీకు కేంద్రప్రభుత్వం నిధులు యిస్తున్నా, మీరు మాత్రం సహకరించడం లేదు. ఈవిధంగా నిధులను మళ్లించడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. రాష్ట్రంలో కరువుకాటకాలతో అల్లాడుతూ, పని లేక నానా ఇబ్బందులు పడుతున్న రైతు కూలీలను ఆదుకోవడానికి ఈ స్కీమును ప్రవేశపెట్టడం జరిగింది. అటువంటి స్కీమును నీరుగార్చి, నిధులను వేరే పనులకు మళ్లించడం ఎంత దారుణమో ఒక్కసారి ఆలోచించండని కోరుతున్నాను.

రాష్ట్రంలో రైతులపై పంటలు పండించే బాధ్యత అధికం అవుతోంది. రైతులు తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధర పొందలేకపోతున్నారు. మీరు గిట్టుబాటు ధర ఇవ్వడానికి చర్యలు తీసుకోండి. రైతుల చేతుల నుంచి ధాన్యం బయటకు పోయిన తర్వాత చర్యలు తీసుకుంటే ప్రయోజనం వుండదు. కాబట్టి సరైన సమయంలో వారికి గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

కరీంనగర్ జిల్లాలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ వుంది. దాని ప్రైవేటీకరణపై చర్చ వచ్చినపుడు, రైతులకు చెల్లించవలసిన బాకీలను ఒక వారం రోజులలో చెల్లిస్తామని చెప్పారు. ఇప్పటికి 15 రోజులు అయింది, ఎవ్వరికీ చెల్లించలేదు. చెరకు రైతులను ఏవిధంగా ఆదుకుంటారో అర్థం కావడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలు నష్టాలలో నడుస్తున్నాయని అంటున్నారు; చక్కెర ఫ్యాక్టరీలను తీర్చిదిద్దడానికి, రైతాంగాన్ని ఆదుకోవడానికి మీరెటువంటి చర్యలు తీసుకుంటున్నారు? చక్కెర ఫ్యాక్టరీలకు చెరకును సరఫరా చేసే రైతులకు చెల్లించవలసిన బాకీలను వెంటనే చెల్లించండి. కరీంనగర్ జిల్లాలో షుగర్ ఫ్యాక్టరీకి షుగర్‌కేన్‌ను సప్లై చేసేందుకు చెరకును సాగు చేసే ఏరియాను పెంపొందించడానికి లోను యిస్తామన్నారు. ఇంతవరకు ఆ లోను సౌకర్యం కల్పించలేదు;

ప్రభుత్వం తమను ఆదుకుంటుందనే విశ్వాసంతో రైతులు అధికంగా చెరకును పండిస్తున్నారు. కాబట్టి రైతులకు చెల్లించవలసిన బకాయీలను వెంటనే చెల్లించండి. ఒకవైపు వడగండ్ల వాన, మరొకవైపు అనావృష్టి లేకపోతే అతివృష్టి, ఇంకొకవైపు ప్రభుత్వవృష్టి. వీటితో రైతు నలిగిపోతున్నాడు. కావున మీరు దయచేసి సహాయక చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

గతంలో కాంగ్రెసు పార్టీ అధికారంతో వున్నపుడు రైతాంగాన్ని ఆదుకోవడానికి ఏవిధమయిన చర్యలు చేపట్టామో ఒకసారి పరిశీలించండి. విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాచే ప్రత్తిని, మిర్చిని కొనుగోలు చేయించడం జరిగింది. రైతాంగాన్ని మోసం చేసి అధికారంలో కొనసాగాలంటే వారు మిమ్ముల్ని సహించరు, రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తే ఈ ప్రభుత్వం కుప్పకూలిపోక తప్పదని మనవి చేస్తున్నాను. రైతాంగంలో సమైక్యతా భావం లేకపోతవచ్చు. కాని రైతాంగం సమస్యలను ప్రతిబింబించడానికి నాయకత్వం తప్పకుండా వస్తుందని మనవి చేసుకుంటున్నాను. ఈ సమస్యలను రాజకీయం చేయకండి, రైతుల సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే చర్యలు తీసుకోండి. సి.సి.ఐ. వాళ్ళు పత్తి కొనుగోలు చేసేవిధంగా, అదేవిధంగా వరి, మిర్చి, మొక్కజొన్న ధాన్యాలను కొనుగోలు చేయడానికి రాష్ట్రంలో ఎఫ్.సి.ఐ., కేంద్రాలను తెరిపించండి.

అధ్యక్షా, కరువు ప్రాంతాలలో ఎలక్ట్రిసిటీ టారిఫ్, ఒక హార్స్‌పవర్‌కు రు. 50 వసూలు చేయాలని ఉత్తర్వు జారీ చేయడం జరిగింది. కరువు మండలాలల్లో, ప్రాంతాలలో విద్యుచ్ఛక్తి బిల్లులకు రెమిషన్ ఇవ్వండి. 50 వేల విద్యుచ్ఛక్తి కనెక్షన్లు యిస్తామని ప్రకటించి నాలుగు మాసాలు అయింది. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. డిఆర్‌డిఏ పథకాల ద్వారా బి.సి.కార్పోరేషన్, ఎస్.సి. కార్పోరేషన్ ద్వారా లక్షలాది మంది దళితులు ఆర్థిక సహాయం పొంది బావులను త్రవ్వకుంటే, రాష్ట్ర ప్రభుత్వం సహకరించి విద్యుత్ కనెక్షన్లు యివ్వకపోవడం వల్ల అవి నిరుపయోగంగా పడివున్నాయి. ఆ బావులకు విద్యుత్ కనెక్షన్లు వెంటనే యివ్వాలని కోరుతున్నాను. మేము ఇచ్చిన సూచనలను పట్టించుకోకుండా, రైతులను ఆదుకోవడానికి ప్రయత్నం చేయకుండా ప్రతిపక్షాలు యిచ్చిన సలహాలను, సూచనలను విమర్శనా దృష్టితో చూసి, నిర్లక్ష్యం చేస్తే బాగుండదు. అంతేగాకుండా మీ ప్రభుత్వం కాలం ఇక చెల్లిందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

1.30 మ. శ్రీ జి. యాదగిరిరెడ్డి:- అధ్యక్షా, ఈరోజు రాష్ట్ర వ్యాప్తంగా రైతులు తీవ్రంగా ఆందోళన చెంది ఉద్యమం కొనసాగిస్తున్నారు. రాష్ట్రంలోని అనేక [illegible]ల నుండి మాకు టెలిఫోన్లు రావడం జరిగింది. హైదరాబాదు [illegible] గాంధీన[illegible] ఇంకా రెండు, మూడు పోలీసు స్టేషన్ల నుండి కూడా టెలిఫోన్లు రావడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న అనేక మంది రైతుల[illegible] అరెస్టుచేసి పోలీస్ స్టేషన్లలో పెట్టడం జరిగింది. ఆందోళన చేస్తున్న అనేక మంది [illegible]తులను రైతు సంఘనాయకులను అరెస్టు చేసి పోలీసు స్టేషన్లలో పెట్టారు[illegible]

ప్రభుత్వ చర్యను ఖండిస్తున్నాను. వెంటనే వారందరినీ విడుదల చేయాలని, వారి మీద కేసులను పెట్టరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా రైతులు ఉద్యమంచేసి ఆ నైజాం నవాబును దించివేశారు. అలాంటి రైతులు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తుంటే వారిని అరెస్టు చేయడం సరియైన చర్య కాదని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. మొన్న నేను సత్యాగ్రహం చేసినప్పుడు గాంధీనగర్ పోలీసు స్టేషన్లో ఐదుగురు రైతులను నిర్బంధించారు. దేవరకొండలో రైతుల మీద లాఠీఛార్జి చేశారు. ఈ విధంగా ఆందోళన జరుపుతున్న రైతులను అరెస్టు చేసి నిర్బంధించి కేసులు పెడితే అది ప్రభుత్వానికి మంచిది కాదు. వారికి ప్రభుత్వం పట్ల వ్యతిరేకత ఇంకా పెరిగిపోతుంది. ఆందోళన చేస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించాలి తప్ప ఈ విధంగా అరెస్టు చేయడం సమంజసం కాదని తెలియజేస్తున్నాను. రాష్ట్రంలోని 16 జిల్లాలలో అప్పటికి మాకు అందిన సమాచారం మేరకు 270 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే మార్చి 18వ తారీఖున శాసన సభలో చర్చ జరిగినప్పుడు మీరు 149 మంది రైతులు మాత్రమే ఆత్మహత్య చేసుకున్నారని, 89 మంది జబ్బులతో చనిపోయారని ఇంకా 60 మంది విషయం పరిశీలనలో ఉందని చెప్పారు. కాని ఈనాటి వరకు ఆత్మహత్యలు చేసుకున్న రైతుల సంఖ్య మూడు, నాలుగు వందలు ఉంటుంది. ఆనాటి వరకు మా నల్గొండ జిల్లాలో ఐదుగురు రైతులు మాత్రమే ఆత్మహత్య చేసుకోగా ఈనాటికి అది 10కి చేరుకుంది. రాష్ట్రంలో ఈ రకమైన రైతుల ఆత్మహత్యలు కొనసాగుతుంటే వారు హిస్టీరిక్ వల్ల చనిపోయారని, పంటలు పండక చనిపోయారని చెబుతున్న ప్రభుత్వం వారు కేవలం రుణభారం వల్ల చనిపోయారన్న విషయాన్ని రాష్ట్రప్రభుత్వం గమనించకపోవడం దురదృష్టకరం. వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించవలసివస్తుందని, దాని నుండి తప్పించుకోవడానికి ప్రభుత్వం ఈ విధంగా వెనకడుగు వేయడం సరియైనది కాదని తెలియజేస్తున్నాను. 10వ తారీఖున మేము రైతు సంఘ నాయకులతోనూ, ప్రతినిధులతోనూ గౌరవ ముఖ్యమంత్రి గారిని కలిసి ఒక మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఆనాడు రైతు సమస్యలకు సంబంధించి కొన్ని చట్టాల అమలుకు ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వడం జరిగింది. కాని ఇప్పటి వరకు ఆ చట్టాల గురించి బిల్లు తీసుకురాలేదు. 1970లో తెచ్చిన రైతుల ప్రయివేట్ అప్పులను రద్దుచేసే చట్టం ఒకటి ఉంది. రైతుల ప్రయివేట్, ప్రభుత్వ అప్పులను రద్దు చేయడానికి ఒక చట్టాన్ని తీసుకువస్తానని చెప్పిన ముఖ్యమంత్రి గారు ఈనాటికీ ప్రభుత్వం తరఫున ఆ చట్టం తీసుకురావడానికి ప్రయత్నం చేయలేదు. కాబట్టి ఆ చట్టాన్ని పునరుద్ధరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

రసాయనిక ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు తయారుచేసే ఫ్యాక్టరీలు ప్రభుత్వం గుర్తించినవి 62కు పైగా ఉన్నాయి. అన్నిటికన్నా ఎక్కువగా ఒక్క గుంటూరు జిల్లాలో కల్తీ ఎరువులు, కల్తీ పురుగు మందులు, కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు. గతంలో మా నల్గొండ జిల్లాలో కల్తీ విక్రయదార్లను 25 మందిని రాష్ట్ర వ్యవసాయ శాఖ ద్వారా అరెస్టు చేయిస్తే, వారిని రిమాండ్‌లో పెట్టకుండా, పెనాల్టీ వేయకుండా 24 గంటలు దాటకముందే వారిని విడుదల చేయడం జరిగింది. కల్తీ ఎరువులు, విత్తనాలు,

పురుగుమందులు తయారుచేస్తున్న ప్రయివేట్ ఫ్యాక్టరీల వారిపైన ప్రభుత్వం కఠిన చర్య తీసుకోకపోవడం వల్ల రైతులు బాధలను అనుభవిస్తున్నారు. ఆ బాధలను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతే మనకు అన్నదాత అని, దేశానికి రైతే వెన్నెముక అని, జైజవాన్ అని రైతుల గురించి నినాదాలు ఇస్తున్నాము. కాని అలాంటి రైతు అప్పుల భారంతో మునిగేలా చేస్తున్నాము. స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఏ రైతు ఆత్మహత్య చేసుకున్నా పెట్టుబడిదారులను ఉరికంబం ఎక్కించాలని సెలవిచ్చారు. ఈనాడు అప్పుల బాధ పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి నివేదికలు పంపి నిధులు తీసుకురావడంలో వెనుకబడిపోతున్నదని తెలియజేస్తున్నాను.

రాష్ట్రప్రభుత్వం రాష్ట్రంలోని 16 జిల్లాలో 772 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి ఆయా జిల్లాలలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఇంతవరకు కరువు నిధులు విడుదల చేయలేదు. రాష్ట్రంలో వేసవి ఎండలు ముదిరిపోయి సూర్యతాపం తాండవిస్తుంటే ప్రజలు మంచినీటికై కటకటలాడుతుంటే ప్రభుత్వం ఎటువంటి శ్రద్ధా తీసుకోలేదు. మార్చి 16న శాసన సభ సమావేశాలు ప్రారంభం కాకముందే నాగార్జునసాగర్ ఎడమ కాలువ నీటిని నిలిపి వేశారు. మార్చి 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు నీటిని విడుదల చేసి చేపల చెరువులను నింపారు. నార్లు వేసుకున్న రైతుల పొలాలు ఎండిపోయాయి. మత్స్యకారుల పొట్టలు కొట్టి చేపల చెరువులను నింపారు. రైతుల పొలాలు ఎండిపోతున్నా పట్టించుకోవడం లేదు.

దేశంలోని నాలుగు రాష్ట్రాలలో గోధుమలు పండిస్తున్న రైతులకు లాభం కలిగే విధంగా కేంద్ర ప్రభుత్వం రు. 50/- చొప్పున సబ్సిడీ ప్రకటించింది. రాష్ట్రంలో కరువు తాండవిస్తున్న 772 మండలాలలోని రైతులు ఆత్మహత్యలు చేసుకున్నా, దేశంలోనే అత్యధికంగా వరి పండించి దేశానికంతటికీ సరఫరా చేస్తున్న మన రాష్ట్ర రైతులకు వరి మద్దతు ధరను ఎక్కువగా పొందలేక పోవడం గాని, గోధుమలకు ఇతర రాష్ట్రాలు సబ్సిడీ పొందినట్లుగా మన రాష్ట్రం వరి పంటకు సబ్సిడీ పొందలేకపోవడం గాని మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైఫల్యమని తెలియజేస్తున్నాను.

1.40 మ. రైతాంగం డిమాండ్లను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. రైతుకు సంబంధించి ప్రైవేటు అప్పులుగాని, ప్రభుత్వ అప్పులుగాని వాటిని వెంటనే మాఫ్ చేయాలి. ఆత్మహత్యలు చేసుకున్నటువంటి రైతులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. రైతు సంఘాల డిమాండ్స్‌కు సంబంధించి చట్టాలు తీసుకురావాలి. నకిలీ ఎరువులు, పురుగుమందులు అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. రైతులు పండించిన పంటలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభించేలా చూడాలి. ఈనాడు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ చేస్తున్నటువంటి రైతు సంఘాల ప్రధాన నినాదం ఏమంటే, మారటోరియం ప్రకటించాలి. అదేవిధంగా ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. రాజిరెడ్డి:- అధ్యక్షా, ఇది చాలా బాధాకరమయిన విషయం. ఈరోజు రాష్ట్రంలో అందరికీ అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టే దౌర్భాగ్య పరిస్థితి

ఏర్పడింది. ఇది చాలా బాధకరం. రాష్ట్రంలో వరంగల్ జిల్లా నుంచి ప్రారంభమయిన ఆత్మహత్యలు 16 జిల్లాలకు వ్యాపించి మూడు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే, అవి ఇంకా కొనసాగుతుంటే, దానికి పరిష్కార మార్గం కనుగొనాలని రైతు సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడానికి ప్రయత్నం చేస్తుంటే, ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, రైతులు చేస్తున్నటువంటి ఉద్యమాలను ఉక్కుపాదంతో అణగద్రొక్కాలని ప్రయత్నం చేయడం చాలా దురదృష్టకరం. రైతాంగం చేపడుతున్నటువంటి బంద్ సంపూర్ణంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల మద్దతు లభించిన సందర్భంలో ఉద్యమ నాయకులను తీసుకెళ్లి పోలీసు స్టేషనులో పెట్టి లాఠీఛార్జ చేయడం వల్ల ప్రభుత్వం రైతు వ్యతిరేక విధాలను అవలంభిస్తున్నట్లు కనిపిస్తోంది. ఉద్యమం చేపడుతూ హైదరాబాదుకు వస్తున్నటువంటి రైతాంగాన్ని ఇబ్రహీంపట్నం దగ్గర ఆపుచేసి వెనక్కి మళ్లించడానికి ప్రయత్నం చేశారు. మన రాష్ట్ర రైతు సంఘకార్యదర్శి శ్రీనివాసరావును ముషీరాబాదు జైలులో పెట్టడం జరిగింది. తాము ఎదుర్కొంటున్నటువంటి సమస్యల గురించి మాట్లాడడానికి, చెప్పుకోవడానికి వస్తే ఈవిధంగా వారిని నేరుగార్చడం ఎంతవరకు సమంజసం అని అడుగుతున్నాను. రాష్ట్రంలో జరుగుతున్నటువంటి రైతు ఆత్మహత్యలను ప్రభుత్వం వారు ఈజీగా, నామమాత్రంగా, సునాయాసంగా గుర్తిస్తున్నారు. మీరు గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూడు సంవత్సరాల నుంచి వ్యవసాయ రంగానికి కంటిన్యూగా కేటాయింపులు తగ్గిస్తూ, వ్యవసాయరంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. నాలుగు సంవత్సరాల బడ్జెట్ రిపోర్టులను చూడండి. ఏవిధంగా వ్యవసాయరంగానికి కేటాయింపులు తగ్గించారో మీకే అర్థం అవుతుంది. రాష్ట్రంలో ఎంతోమంది వ్యాపారస్తులు నకిలీ మందులను, పురుగు మందులు అమ్ముతుంటే, ఒక్కరిపైనా కేసు పెట్టడం గాని, జైలుకు పంపించిన పాపాన పోలేదు. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయో విచారించి స్పష్టమయిన నివేదికలను తెప్పించారా? రైతాంగం సమస్యల గురించి, వరంగల్ జిల్లా రైతుల గురించి 17 ప్రధానమయిన అంశాలను మెన్షన్ చేస్తూ చాలా క్లియర్‌గా గౌరవ ముఖ్యమంత్రిగారికి తెలియజేశాను. అదేవిధంగా అధికారులకు కూడా తెలియజేశాను. బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పిస్తూ, రైతులను ఆదుకుంటున్నామని చెబుతున్నారే, గ్రామీణ ప్రాంతాలలో వున్నటువంటి 80, 90 శాతం చిన్న, సన్నకారు రైతులకు ఎంతమేరకు అప్పులు యిచ్చారో చెప్పగలరా? వరంగల్ జిల్లాకు ఒక సంవత్సరానికి రూ. 580 కోట్లు అవసరమయితే, మొత్తం 21 జాతీయ బ్యాంకుల బ్రాంచీల ద్వారా కేవలం రూ. 64 కోట్లు యిస్తే, అందులో 80 శాతం భూస్వాములకు, ధనిక రైతులకు లోన్లు యిచ్చారు. మిగతా 20 శాతం మాత్రమే పేదరైతులకు, చిన్న, సన్నకారు రైతులకు లోను ఇచ్చారు. సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం చేస్తున్నటువంటి సహాయం ఏమిటి? బ్యాంకుల ద్వారా ఈ రైతులకు ఎంత లోను యిచ్చారో లెక్కలుచెప్పండి.

ప్రధానంగా ఈ తెలంగాణా జిల్లాలో ఒక్క రైతుకు కూడా తమ భూములకు సంబంధించి టైటిల్ డీడ్ లేదు. రైతు పట్టాపాసుపుస్తకాలు ఇస్తామన్నారు. ఇంతవరకూ యివ్వలేదు. వంద సంవత్సరాల నుంచి సాగుచేస్తూ, కబ్జాదారుడుగా వున్నా, ఆ భూమికి సంబంధించిన టైటిల్ లేకపోవడం వల్ల బ్యాంకులో లోను తీసుకునే అవకాశం లేకుండా పోయింది. ఈరోజు ల్యాండ్ లీడ్‌బ్యాంకు వారు ఒక యాక్షన్ ప్లాన్‌ను తయారు చేశారు.

ప్రత్తికి ఎకరానికి రూ. 8వేలు, మిర్చికి రూ. 9వేలు యివ్వాలని లెక్కలు వేశారు. రూ. 8వేలు అవసరమంటే బ్యాంకులు ఇస్తున్నటువంటి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ అమౌంట్ మాత్రం రూ. 3వేలు. రూ. 10వేల కంటే ఎక్కువ ఇవ్వడానికి వీలులేదని, సీలింగ్ వుందని అంటున్నారు. 4, 5 ఎకరాలు వున్నప్పటికీ రూ. 8వేలే ఇవ్వడం వల్ల రైతులు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించవలసివస్తోంది. వరంగల్ జిల్లాలో రూ. 400 కోట్లను రైతులు వడ్డీ వ్యాపారస్తుల నుంచి తీసుకోవడం జరిగిందని తెలిసింది. వడ్డీ వ్యాపారులను అరికట్టే చట్టం లేదు మూడు రూపాయలు, అయిదు రూపాయల వడ్డీతోబాటుగాకుండా మరీ అవసరమయినప్పుడు రూ. 10లకు కూడా అప్పులను రైతులు తీసుకుంటున్నారు. అసాధారణమయిన వడ్డీలకు అప్పులు తీసుకొని, పంటలు పండక, అప్పులు తీర్చలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ అప్పులను తీర్చడానికి నగలు అమ్ముతున్నారు. ఇండ్లను అమ్ముతున్నారు. తమ శ్రమను తాకట్టుపెడుతున్నారు. ఈ ప్రభుత్వం తమకు సహాయం చేస్తుందనే నమ్మకం లేక, ఆకలి బాధలు బాధలేక, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ప్రభుత్వం కండ్లప్పగించి చూస్తోంది. ప్రభుత్వం ఎందుకు ఈవిధంగా వ్యవహరిస్తుందో సమాధానం చెప్పాలి.

రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం అన్నది ఈరోజు క్రొత్తగా వచ్చినది కాదు. 1987లో ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో 34 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నపుడు 'ఓజా కమిటీ', ఆ ప్రాంతాన్ని సందర్శించి, రైతుల ఆత్మహత్యలకు కారణాలను పరిశీలించి, భవిష్యత్తులో అటువంటి దౌర్భాగ్య పరిస్థితి వస్తుందనే ఉద్దేశ్యంతో రైతులను ఆదుకోవడానికి కొన్ని సూచనలు చేశారు. వారు ఇచ్చిన సూచనల గురించి మీరు ఏమి చర్యలు తీసుకున్నారు? ప్రభుత్వం రైతులను ఆదుకుంటోందని ఈనాడు పత్రికలలో వస్తోంది, కాదని మేము అనడం లేదు. రైతుల ఆత్మహత్యలను ఆపుచేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకున్నారో చెప్పండి? తమ సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల కనీసం నిరసన తెలియజేయడానికి రైతులకు అవకాశం ఇవ్వడం లేదు. అందరికీ అన్నం పెట్టే రైతన్నకు సున్నం పెట్టేటువంటి పరిస్థితి మంచిది కాదు. రోజురోజుకు ఆహారధాన్యాల ఉత్పత్తి తగ్గిపోతోంది. కరువు కాటకాలతో అల్లాడిపోతున్న రైతులను ఏడిపించడం భావ్యం కాదు. ఇండస్ట్రీస్‌ను ప్రైవేటీకరణ చేయాలని, ప్రపంచబ్యాంకు అప్పులపై, అదేవిధంగా ఐ.ఎం.ఎఫ్. రుణాలపై, కంప్యూటర్ రంగంపై మీరు దృష్టిని కేంద్రీకరిస్తున్నారు. దాంట్లో కనీసం 50 శాతం దృష్టిని ఈ వ్యవసాయ రంగంపై కేంద్రీకరించినట్లయితే ఈనాడు దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడి వుండేది కాదు. రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణం అదుపులోలేని వడ్డీవ్యాపారుల కార్యకలాపాలేనని మా పరిశీలనలో తేలింది. నిజంగా మీకు రైతులపట్ల ప్రేమ వుంటే, సన్న, చిన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వడానికి ముందుకురండి. మనకు అన్నం పెట్టే రైతన్న ఆకలితో కడుపు కాలి చస్తున్నాడు. సన్న, చిన్నకారు రైతులను వడ్డీవ్యాపారుల బారినుండి రక్షించడానికి వారు బ్యాంకుల ద్వారా రుణాలను పొందేందుకు మీరు బ్యాంకు గ్యారంటీ ఇవ్వండి. వాళ్ళకు కావలసిన అప్పులు సరైన కాలంలో, సీజన్ కంటే ముందే వచ్చే విధంగా సహకరించండి. మా జిల్లాలో నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందులు అమ్ముతున్నారు. చివరికి ఎ.పి. సీడ్స్ కార్పోరేషన్‌వారు కూడా ఈవిధంగా నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నారు. ఈవిధంగా

నకిలీ విత్తనాలను, పురుగుమందులను రైతులకు సప్లై చేస్తున్నారని అక్కడ వున్నటువంటి శాస్త్రవేత్తలు, అధికారులు, ఆర్.డి.ఓ. మొదలైన వారు ప్రభుత్వ దృష్టికి తీసుక వచ్చినా వ్యవసాయశాఖామాత్యులు ఆ విషయం గురించి పట్టించుకోలేదు. అధికారులను, శాస్త్రవేత్తలనే నమ్మకుంటే, ఇక ఈ రైతులకు ఏవిధంగా రక్షణ వుంటుంది? దానికి సంబంధించి నష్టపరిహారం ఇప్పిస్తామన్నారు, చెల్లించలేదు. ఈ నకిలీ మందులను రైతులు వాడడం వల్ల ఒక్క పురుగు కూడా చావడం లేదు కదా అవి ఇంకా బలిసిపోతున్నాయి. రాష్ట్రంలో నకిలీ పురుగుమందులను తయారుచేసే వారితో ప్రభుత్వం కొల్యూడ్ అవుతోంది. వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. కాబట్టి, ప్రభుత్వం ఈవిషయం గురించి సీరియస్‌గా ఆలోచించండి. రైతుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరి పట్ల మేము ఈరోజు ఉదయం అసెంబ్లీలో నిరసన వ్యక్తం చేస్తే, అధికార పక్షం నుంచి కొంతమంది సభ్యులు ఏదేదో మాట్లాడారు. అధికారం పక్షం వారు కాకుండా నూటికి 90 శాతం మంది సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపితే, వారు ఆనిధంగా వ్యాఖ్యలు చేయడం అంతకంటే ఘోరకలి మరొకటి లేదని మనవి చేస్తున్నాను. రైతు సంఘ నాయకులను అరెస్టు చేయడం రైతు వ్యతిరేక విధానమని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, నేను యిపుడు రెండు, మూడు ప్రధానాంశాలు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు కౌలుదార్ వివరములను రికార్డులో నమోదు చేయండి. సన్న, చిన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా 70 శాతం రుణాలను ఇప్పిస్తూ క్రెడిట్ కార్డులను ఇవ్వండి. అది కొంతవరకు వారికి మోరల్ సపోర్టుగా వుంటుంది.

1.50 మ. ఈ సందర్భంగా నకిలీ విత్తనాలను అరికట్టడానికి ఒక చట్టం తీసుకురండి. ఎవరైతే నకిలీ విత్తనాలు అమ్ముతారో, వారి మీద నాసా చట్టాన్ని ప్రయోగించి, జైలులో పెట్టండి. ఈ రోజు మార్కెట్‌లో నకిలీ విత్తనాలు, నకిలీ మందులు అమ్ముతున్నారు. మూడు, నాలుగు వందల కోట్ల రూపాయలు వ్యవసాయ మార్కెట్ కమిటీలలో డబ్బు ఉన్నది. అక్కడి నుంచి అమ్మించే కార్యక్రమం పెట్టండి. రెండు, మూడు సంవత్సరాల నుంచి డబ్బు వేల కోట్ల రూపాయలు వున్నవి. ఆ విషయం చెప్పాలని కోరుతున్నాను. ప్రయివేటు వడ్డీలను అన్నింటిని రద్దు చేయాలని మనవి చేస్తున్నాను. ప్రయివేటు వ్యాపారుల నుండి చిన్న రైతులు అప్పు తీసుకున్నారో లేదో ఎంక్వైరీ చేయించి, వాటిని ప్రభుత్వ అప్పులుగా భావించి, వారిని రుణ విముక్తులుగా చేయాలని కోరుతున్నాను. అటువంటి చర్యలు చేపట్టినట్లయితే నిజంగా మీకు నీతి, నిజాయితీ ఉన్నట్లు. ఆ విధంగా న్యాయం చేయాలని కోరుకుంటున్నాము. చనిపోయిన వారికి ఒక లక్ష రూపాయలు ఇచ్చామని చెబుతున్నారు. ఎంత నిజాయితీ అండి. మా వరంగల్ జిల్లాలో 119 మంది చనిపోతే 32 మందికి మాత్రమే ఇచ్చారు. ఈ విధంగా ఇచ్చి, అందరికి ఇచ్చామని చెప్పే ధైర్యం ప్రభుత్వానికి లేదు. 300 మంది అని మీరు చెప్పి, 89 మందికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. పిల్లలను స్కూల్స్‌కు పంపుతామన్నారు. ఒక్కరిని స్కూల్‌కు పంపినట్లు చూపండి. ఎక్కడో ఒకకరికి వేసి, పత్రికలతో

ఫోటోలు వేయించుకోవడం కాదు. చనిపోయిన వారందరికి, చనిపోయాడని కాకుండా, పేద రైతుల అప్పులు తీర్చే విధంగా వేయాలని, చనిపోయిన వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా పెద్ద యెత్తున ఇవ్వాలని కోరుతున్నాను.

వ్యవసాయాభివృద్ధి కోసం నియంత్రణ చట్టాన్ని ఈ శాసనసభలో తీసుకురండి. వ్యవసాయాభివృద్ధి కోసం ప్రణాళికలు వేయండి. వ్యవసాయ శాఖ అధికారులు ఒక్కరు కూడా లేరు. మండల కేంద్రంలో ఒక్క అధికారి కూడా ఉన్న పాపాన పోలేదు. 1500 పోస్టులు ఖాళీలున్నాయి. ఆ విధంగా, పరోక్షంగా ప్రభుత్వమే రైతాంగానికి వ్యతిరేకంగా మారిందనే పద్ధతిలో ఉంది. ఆ పోస్టులను ఫిలప్ చేసి, రైతాంగాన్ని ఈ సమస్య నుండి కాపాడండి. నకిలీ విత్తనాలు, నకిలీ మందులు అమ్మే వారి మీద నియంత్రణ చట్టంతేవాలి. వ్యవసాయ విధానంలో కొత్త పద్ధతులను ప్రవేశపెట్టి, బడ్జెట్‌లో ఎక్కువ డబ్బు కేటాయించి, పేద రైతాంగాన్ని ఆదుకుంటే తప్ప మరొక మార్గం లేదు. తెలంగాణా ప్రాంతంలో ఉన్న రైతాంగానికి టైటిల్ డీడ్స్ ఇవ్వండి. ఆ విధంగా వారిని లోన్‌కు అర్హులుగా ప్రకటించండి. మొత్తం ఎంత డబ్బు అయితే కాష్‌క్రెడిట్‌లో నిర్ణయించారో అంత డబ్బు మొత్తం ప్రభుత్వం నుండి ఇవ్వండి. ఆవిధంగా చేస్తే తప్ప, మరొక మార్గం లేదు. ఆ విధంగా ప్రభుత్వం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ, అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియ చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ హెచ్. అప్పయ్యదొర (టెక్కలి):- అధ్యక్షా, చాలా నిష్ణాతులైన పెద్దలు చాలా విషయాలు చెప్పారు. నేను ఆ విషయాలు చెప్పదలుచుకోలేదు. కాని నాకు ఒకటి జ్ఞాపకం వస్తుంది. రైతు బాంధవుడు ఆచార్య రంగా గారు, సర్ రాజగోపాల చారి, మసాన్ దండేకర్‌లు శ్రీకాకుళం జిల్లాలో సభను ఏర్పాటు చేసి పిలుపునిచ్చారు. రైతుకూలీ ప్రజా ఉద్యమాలు ఈ దేశంలో నెలకొల్పాలని, రైతుల నుండి, కూలీల నుండి వచ్చిన వారే ప్రభుత్వాధికారాన్ని చేపట్టాలని, ఆనాడే ఈ దేశానికి సాంఘిక న్యాయం, ఆర్థిక న్యాయం చేకూరుతుందని ఆనాడు వారు ఇచ్చిన పిలుపుకు ప్రభావితమై, విద్యార్థి దశలో రైతు బిడ్డగా ఆకర్షితులమయ్యాము. ఈ రోజు మౌలిక సమస్య ఏమిటంటే, లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు ధన్యవాదాలు, కాని లక్ష రూపాయలతో ఈ సమస్య పరిష్కారం అయిందా? కాలేదు. దీనికి గల కారణం ఏమిటి?- రైతులు ఇంకా ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు? దానికి గల కారణాన్ని కనుక్కోవలసిన అవసరం ఉంది. వారు ఆకలి చావులు కాకపోయినా, ఆత్మ హత్యలు ఎందుకు చేసుకుంటున్నారంటే, ఆత్మాభిమానం చంపుకోలేక, ఈ సమాజంలో తలెత్తుకొని బ్రతకలేక. దానికి కారణం ఏమిటంటే వారు చేస్తున్న అప్పులు, వారిలో ఆత్మవిశ్వాసం, మనోధైర్యం కలిగించే నిర్ణయాలు ఈ ప్రభుత్వం తతీసుకుందో, లేదో ప్రభుత్వం ఆలోచించవలని ఉన్నది. అగ్రికల్చర్ మినిస్టర్‌గారు వారితో మాట్లాడితే లాభం లేదు. దయచేసి వినండి. ఏదో పరిమిత జ్ఞానం ఉన్నవారము మనవి చేస్తున్నాము. మనం నిత్యం చూస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు ఉన్నారు. వారి మీద ద్వేషం లేదు.

అదే విధంగా కేంద్రప్రభుత్వంలో ఉన్నారు. వారు కేవలం రోజుకు కేవలం 6 గంటల నుండి 8 గంటల కాలం మాత్రమే పనిచేస్తారు. వారు ఉద్యోగం చేస్తున్న కాలంలో మరణిస్తే, వారికి ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నారు. ఉపాధ్యాయులు ఉద్యోగ కాలంలో మరణిస్తే, వారి మొదటి దిన కార్యం కోసం వెయ్యి రూపాయలు వెంటనే ఇస్తున్నారు. ఇప్పుడు రెండు వేల రూపాయలు ఇస్తున్నారు. నెల రోజులలో 20 వేల రూపాయలు ఇస్తున్నారు. అదే విధంగా కేంద్రప్రభుత్వోద్యోగులకు కూడా ఇస్తున్నారు. వారి కుటుంబానికి ఆత్మ విశ్వాసం ఏర్పడుతుంది. ఆమె భర్త చనిపోయినా సరే. భర్తకు వచ్చిన ఎక్స్‌గ్రేషియా ఉందని, పెన్షన్ ఉందని, ఆమె ఆత్మవిశ్వాసాన్ని నెలకొల్పుకోగలుగుతుంది. కాని రాత్రి అనక, పగలు అనక ప్రభుత్వ లెక్కల ప్రకారం 16 గంటలు రైతు, రైతు కూలి పని చేస్తున్నాడు. వీరు పనిచేస్తున్న కాలంలో హృద్రోగం వచ్చి చనిపోయినా, అలాగే, కట్ట వేస్తున్నప్పుడు, గడ్డి కోసేటప్పుడు, ఏ పామో కరచి చనిపోయినా, కాల్చడానికి కట్టెలకైనా ప్రభుత్వం డబ్బు ఇస్తుందా అని సభాముఖంగా బాధాతప్త హృదయంతో అడుగుతున్నాను. రైతు ఎక్కడ పని చేస్తున్నాడు? పాఠశాల భవనంలోనా లేక ఎయిర్ కండిషన్‌లో పని చేస్తున్నాడా? రాత్రి అనక, పగలనక, నిరంతరం ఎండలో, వర్షంలో పని చేస్తున్నాడు. మరల ఉదయం 4 గంటలకే కోడి కుక్కురుకో అనే సమయానికే పొలానికి వెళ్ళాలి. ఏమైనా బద్ధకం పడ్డాడా, వెంటనే భార్య ప్రక్కన ఉన్న రైతు వెళ్ళాలని లేపుతుంది. ఒకవేళ బద్ధకంగా ఉందని పడుకుంటే, వెళతారా లేదా అని భార్య అంటుంది. ఇంకా బద్ధకం ఎక్కువైతే, భార్య బడితె పూజ చేస్తుంది. ఆ బాధ భరించలేక, నాగలి మోసుకొని, ఎడ్లను తోలుకుని, బురదలో దుక్కి దున్ని, ఆ కాల్వలో నీటినే త్రాగి, ముసలి తల్లి కాని, భార్యకాని, బిడ్డకాని చద్దన్నం తెస్తే అక్కడే తింటాడు. అటువంటి రైతులకు, రైతు కూలీలకు 'జై కిసాన్' అని లాల్‌బహదూర్ శాస్త్రిగారు ఇచ్చిన స్లోగన్ ఉంది. ఈ విధంగా వారిని పొగుడుతున్నామే తప్ప, ఈ దేశంలో రాష్ట్రానికి , కేంద్రానికి 65 శాతం ఇండైరెక్టు టాక్సు, డైరెక్టు టాక్సు చెల్లిస్తున్న రైతులకు, రైతుబిడ్డలకు ఏమి చేస్తున్నామో ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉందని, అందరి పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ రైతు అయితే ఈనాడు అన్నాన్ని ప్రసాదిస్తున్నాడో, ఆ రైతు ఈ రోజు ఆత్మహత్య చేసుకునే దౌర్భాగ్య పరిస్థితిలో ఈ దేశం ఉందంటే, ఏమి అనుకోవాలో అర్థం కావడం లేదు. నేను కూడా బాధ పడుతున్నాను. బాధ ఉన్నా లాభం లేదు.

(అంతరాయం)

2.00
మ.

రైతుల బాధ ఆలోచిస్తే నోరు ఎండిపోతుంది. రక్తం గడ్డకట్టి పోతోంది. ఈ ఆలోచన చెయ్యండి. రైతులకు పెన్షన్ లేదు. రైతు కూలీలకు పెన్షన్ లేదు. రైతు కూలీలకు ఎక్స్‌గ్రేషియా లేదు. ముసలివాళ్ళకు రెండు గంటలకు ఛాన్స్ ఇస్తే

గొంతు ఆరి పోక ఎమౌతుంది. చెప్పండి కుర్చీల క్రింద, ఫ్యాన్ల క్రింద కూర్చుని పని చేసే పరిస్థితి లేదు. కేవలం చలికి, ఎండకు, వానకు తడిసి, భూతల్లితో కుస్తీలు పట్టి, అన్నాన్ని ప్రసాదించే రైతుకు ఏం చేస్తున్నారు. అనేది ఒక సారి ఆత్మపరిశీలన చేసుకోవాలని ఇక్కడున్న సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి నిత్యం మన కంటికి కనిపిస్తున్న విషయం అని ప్రత్యేకంగా రైతులయితే కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వానికి 65 శాతం పన్నులు కడుతున్నారో, ఆ రైతుకు ఈ నాడు జరుగుతున్నది ఏమిటి? రైతులలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించడానికి, ఈ ప్రభుత్వం తమను ఆదుకుంటుంది. ఆత్మహత్యలు చేసుకునే పని లేదు. బిడ్డలతో కన్నీరు కార్చే పని లేదు అని వారు అనుకోడానికి గాను ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంది? ఏం చర్యలు తీసుకోవాలనే విధంగా మనం ఆలోచించాలి తప్ప మారొకటి కాదు. చాలా విషయాలు, చాలా మంది పెద్దలు చెప్పారు. ఆ విషయాలకు నేను పోదలుచుకోలేదు. కానీ వాస్తవంగా రైతు పరిస్థితి ప్రతి రోజు చూస్తున్నాము. ప్రతి నిత్యం మనం అనుభూతి చెందే విషయాలు చెబుతున్నాను. దానికి వారు స్పందించి, రైతులకు అవసరమయిన న్యాయం చేకూర్చాలని కోరుతూ, ...నాడిలో ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని ఇవ్వాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్(డోర్నకల్) :- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు తమరికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. రైతుల యొక్క ఆత్మహత్యలు, వారి దయనీయ పరిస్థితి వరంగల్ జిల్లా నుంచి ప్రారంభమయింది. మీ దృష్టికి ఒక విషయం తెస్తున్నాను. ఈ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా ఈ సమస్య వరంగల్ జిల్లాలో లద్దె పురుగు అనే చీడ పురుగు రైతుల పంటలకు సోకిన విషయం ఈ ప్రభుత్వానికి తెలుసునని అనుకుంటున్నాను. లద్దె పురుగు ఏ విధంగా మేసింది అంటే, మేడి ఆకుతో సహా, దళసరిగా ఉండే మోదుగ ఆకును కూడా ఈ పురుడు తినేసింది అంటే ఏ రకంగా ఉందో చూడండి. ఇటువంటి స్థితిలో రైతులు వేసిన ప్రత్తి, పొద్దు తిరుగుడు, వేరుశెనగ, కంది, మిర్చి పంటలు పూర్తిగా ధ్వంసం అయిన విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఈ పరిస్థితిలో రైతులు పంటలకు పెట్టిన పెట్టుబడి కూడా రాక, తెచ్చిన అప్పు తీర్చలేని పరిస్థితిలో, మా వరంగల్ జిల్లాలో వంద మందికి పైగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే కేవలం 39 మందికి మాత్రమే ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, బాధ్యత నుంచి తప్పించుకున్న విధానం మీ దృష్టికి తెస్తున్నాను. రైతు విధి లేని పరిస్థితిలో ఆత్మహత్యలు చేసుకుంటే, ఎంక్వయిర్ పేరుతో, మళ్ళీ ఎంక్వయిర్ పేరుతో వారి ఇళ్ళకు పోయి, ఒక విధంగా వారిని ఈ ప్రభుత్వం అవమానం చేస్తోంది. నిజంగా వారికి చిత్తశుద్ధి ఉంటే, ఈ రాష్ట్రంలో గల రైతులు ఎవరయితే ఆత్మహత్య చేసుకున్నారో, వారందరికీ ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. వారు డబ్బు కోసం ఆత్మహత్యలు చేసుకోలేదు. విధి లేని పరిస్థితిలో, అవమానకరమైన పరిస్థితిలో చేసుకున్నారు. ఈ ప్రభుత్వానికి ముఖ్యంగా వ్యవసాయ శాఖ మంత్రిగారికి కళ్ళున్నాయా? ఆలోచనా పరిజ్ఞానం ఉందా? లద్దె పురుగు వ్యాధి వస్తే, కేవలం ప్రత్తి రైతులకే కాంపెన్‌సేషన్ ఇస్తారా? కంది రైతులకే ఇస్తారా? వేరుశెనగ వేసి పంట పోయిన వారికి, పొద్దుతిరుగుడు పంట పోయిన

వారికి ఎందుకు ఇవ్వరు? మిర్చి వేసిన వారికి ఎందుకు ఇవ్వరు? వేరుశెనగ, మిర్చి, పొద్దుతిరుగుడు వేసిన వారికి కూడా మీరు ఇచ్చే ముష్టి నాలుగు వందలో అయిదు వందల రూపాయలో ఇవ్వాలని అడుగుతున్నాను. ప్రత్తి, కంది రైతులలో కూడా తమకు నచ్చిన రైతులకే, కొద్ది మందికే ఇస్తారా? ఎంతో మంది రైతులు ఉన్నారు ఎక్స్‌గ్రేషియా ఇచ్చిన వారికి కూడా ఎంత ఇచ్చారు? రు. 20, రు. 30, రు. 50, రు. 100 ఇచ్చారు. నిజంగా ఇది సిగ్గుచేటు. పంట వేసి, నష్టపోయిన వారు వేరుశెనగ, పొద్దుతిరుగుడు, మిర్చి రైతులు ఆర్.డి. వారి ఆఫీసులో దరఖాస్తులు పెట్టుకున్న వారు ఉన్నారు. వారికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందుకు చర్యలు తీసుకోలేదు. వరంగల్ జిల్లాది చాలా దయనీయ పరిస్థితి. ఘోరంగా ఉంది. ఆత్మహత్యలు చేసుకున్నారు. ఓవర్‌లోడ్ అయి ట్రాన్స్‌ఫార్మర్స్ కాలిపోయాయి. కనెక్షన్స్ కావాలని రైతులు డిపాజిట్ కడితే వారికి కనెక్షన్స్ ఇవ్వరా? వైరు, పోల్ ఇవ్వరా? నేను డిమాండ్ చేస్తున్నాను. ఈ రైతాంగాన్ని ఆదుకోడానికి వెంటనే వారి యొక్క కరెంటు బిల్లులను రద్దు చెయ్యాలి. తెలంగాణా జిల్లాలో మోటార్ కనెక్షన్స్ చాలా ఉన్నాయి. వాటిని ఒక సంవత్సరం వరకూ అన్నా రద్దు చేయ్యాలి. రైతులను ఆదుకోడానికి ఎకరానికి రు. 5 వేలు రుణాలు ఇవ్వాలి. ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితి ఎట్లా ఉందో వ్యవసాయ శాఖ మంత్రిగారు ఆలోచించాలని నేను అడుగుతున్నాను. మామిడి తోటలు వేసిన రైతాంగం కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. 5 శాతం పూత కూడా నిలవలేదు.

(అంతరాయం)

శ్రీ సి. కృష్ణాయాదవ్(హిమాయత్ నగర్):- అధ్యక్షా, ....

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, యాదవ్‌గారికేం తెలుసు? మామిడి తోట రైతాంగానికి వెంటనే నష్టపరిహారం ఇచ్చే బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ఎప్పుడూ ఈ రకంగా రాలేదు. చరిత్రలో మొదటిసారిగా వచ్చింది. వారిని ఆదుకోవలసిన పరిస్థితి ఉంది. మళ్ళీ మనవి చేస్తున్నాను. వేరుశెనగ రైతులకు కాంపెన్‌సేషన్ ఇవ్వాలి. మిర్చి రైతులకు ఇవ్వాలి. మంత్రిగారి కళ్ళకు నీరు కనిపించరా? కళ్ళకు మసక వచ్చిందా? పసరికలు వచ్చాయా? ఎందుకు?

(అంతరాయం)

వ్యవసాయ శాఖ మంత్రిగారు నవ్వుతున్నారు. నవ్వకండి. ఇది సీరియస్ విషయం రైతులంతా ఇక్కడకు వచ్చి ధర్నాలు చేసే పరిస్థితి కల్పించారు.

ఛైర్మన్:- రెడ్యానాయక్‌గారు ముగించండి. మంత్రిగారు రిప్లయ్ ఇస్తారు.

శ్రీ ఎస్. నరసింహారెడ్డి:- అదేమిటి? వారికి అవకాశం ఇచ్చారు. మాకు ఇవ్వరా?

ఛైర్మన్:- కోఆపరేట్ చెయ్యండి. మ. 2.00 అయింది. అందరూ మాట్లాడాలంటే వీలు పడదు.

శ్రీ ఎన్. నరసింహా రెడ్డి:- ఎందుకు వీలు పడదు? మాకు ఎందుకు ఇవ్వరు?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- మా డోర్నకల్ నియోజక వర్గంలో చాలా మంది రైతులకు కాంపెన్సేషన్ ఇవ్వలేదు. కంది, ప్రత్తి రైతులల్లో కూడా 50 శాతం మందికి డబ్బు లేక వరంగల్ జిల్లా కలెక్టరు కాంపెన్సేషన్ ఇవ్వలేదు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వెంటనే ఇవ్వాలి. డి.డి.ఆర్.సి.లో 500 ట్రాన్స్‌ఫార్మర్స్ ఇవ్వాలని తీర్మానించారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు కూడా వచ్చి- ఉంటారు. గౌరవ మంత్రిగారు ఎల్లారెడ్డిగారు కూడా వచ్చారు. తీర్మానం చేసి ఎన్నికల ముందు చెప్పారే తప్ప. ఒక్క ట్రాన్స్‌పార్మర్ కూడా ఇవ్వలేదు. మంచినీటి సమస్య తీవ్రంగా ఉంది. మంచి నీరు అడిగే పరిస్థితి ఈ ప్రభుత్వం ప్రజలకు కల్పించింది. వరంగల్ జిల్లాలో ఎన్నో స్కీములు ప్రారంభించారు. ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీములు పూర్తికాలేదు. వెంటనే మంచినీటి పథకాలను పూర్తి చెయ్యాలి. బోర్స్ రిపేర్ చేయాలి. తక్షణమే రు. 20 కోట్లు రిలీజ్ చెయ్యాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

(అంతరాయం)

ఛైర్మన్:- రిప్లయ్ బై ది మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

(అంతరాయం)

2.10 మ. శ్రీ పి. అశోక గజపతి రాజు:- అధ్యక్షా, వన్ సబ్మిషన్. 18-3-98 మరియు 19-3-98 ఇక్కడ ఇదే సబ్జెక్టు మీద డిబేట్ అయింది. ఆ కాపీస్ ఆఫ్ ప్రొసీడింగ్స్ మీకు పంపిస్తున్నాను.

(ప్రొసీడింగ్స్ కాపీలను అధ్యక్షుల వారికి పంపారు.)

క్రొత్త విషయాలు ఏమీ కనిపించడం లేదు. సబ్మిషన్ చేసేది, మెంబర్స్ కూడా సిమిలర్. Speeches are similer and every thing is similer.

(Interruptions)

శ్రీ ఎన్. నరసింహా రెడ్డి:- ఎట్లా సర్? 20 మంది చనిపోయారు.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- ఆ చర్చ మీద ఏం చర్య తీసుకోలేదు. అందుకే అదే అడుగుతున్నాము.

ఛైర్మన్:- సమస్య డిస్కవర్డ్ అవుతుంది. మంత్రిగారిని చెప్పనివ్వండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- వన్ సబ్మిషన్. చర్చ తమరి అధ్యక్షతన, ఇన్ని గంటల పాటు ప్రశాంతంగా జరిగి, అనేక అభిప్రాయాలు చెప్పిన తరువాత, ప్రభుత్వం

తరఫున కనీసం మర్యాద కోసం అన్నా చాలా మంది మాట్లాడారు, చాలా బాగా చెప్పారు. అనడం కాకుండా, వారు చెప్పింది ఏముంది, పాడిన పాటే పాడుతున్నారు అనే విధంగా రైతాంగ పోరాటంలో పాల్గొంటూ, సభలో మేము చేసిన చర్చను మంత్రిగారు కించపరిచే ధోరణిలో మాట్లాడుతున్నారు. ఇది న్యాయం కాదు. బాగానే చెప్పామో, చెప్పలేదో కాని వారికి అర్థం అయిందో, లేదో కానీ మాకు తెలియదు. గౌరవ మంత్రిగారు దయచేసి, మేము రెయిజ్ చేసిన మౌలిక సమస్యల మీద తాత్కాలిక దీర్ఘకాలిక పరిష్కారం వారికి బాగా తెలుసు కనుక వారు కానీ, ముఖ్యమంత్రిగారు కానీ జోక్యం చేసుకుని ఆందోళనలో గల రైతాంగానికి సమాధానం చెప్పాలి. కానీ హేళన చేసే పద్ధతి న్యాయం కాదు.

శ్రీ ఎం. కోదండ-రెడ్డి (ముషీరాబాద్) :- అధ్యక్షా, వారు ఆరోపణ చేశారు. చెప్పనివ్వండి.

ఛైర్మన్:- ఆరోపణ ఏమీ చెయ్యలేదు. మొన్న చెప్పిందే చెప్పారని అన్నారు. అంతే. దీని వల్ల అసలు సమస్య ప్రక్కకి పోతుంది. అసలు సమస్య వదిలి పెట్టి, వారేదో అన్నారంటే ఎట్లా?

శ్రీ ఎం. కోదండ రెడ్డి:- ఒక సబ్మిషన్. మంత్రిగారు మొన్న జరిగిన చర్చ ప్రొసీడింగ్స్ తమరికి పంపామన్నారు. మేము చాలా ప్రిపేర్ అయి వచ్చాము. జులై నుంచి జరిగిన సంఘటనలు, స్టాటిస్టిక్స్ ఉన్నాయి. అంత సమాచారం ప్రభుత్వం వద్ద కూడా లేకపోవచ్చు. రైతుల సంఘాలు, రాజకీయ పార్టీలు గ్రామగ్రామాలలో తిరిగి సమాచారం సేకరించడం జరిగింది. కావలిస్తే, ఇంకో రెండు గంటల పాటు చెప్పడానికి తయారుగా ఉన్నాము. ఎంత దురదృష్టం అంటే 10వ తేదీన రాష్ట్ర రాజకీయ పార్టీల వారు, రైతు సంఘాల వారు స్వయంగా ముఖ్యమంత్రిగారిని కలసి మెమోరాండం ఇచ్చారు. ఈ డిమాండ్స్ చెప్పడం జరిగింది. 13 రోజులయింది. ముఖ్యమంత్రిగారి నుంచి కానీ ప్రభుత్వం నుంచి కానీ కర్టెసీ కూడా లేకుండా 'రండి. మాట్లాడదాము. పిలుస్తాము', అనే మాటలేకపోవడం చాలా దురదృష్టం. అశోక్‌గజపతిరాజుగారు క్రొత్త విషయాలు ఏమీ చెప్పలేదు అన్నారు. మీకు ఓపిక ఉంటే కూర్చోండి. ఇంకా క్రొత్త విషయాలు చెప్పడానికి మేము తయారుగా ఉన్నాము. వారు ఈ విధంగా ఆరోపణ చెయ్యడం మంచి పద్ధతి కాదు.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, ఉదయం అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. క్వశ్చన్ అవర్‌ని వాయిదా వేసి, చర్చ జరగడం అయింది. సమాధానం చెప్పే లోగా, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగారు లేచి ఒక కట్ట మే వద్దకు పంపారు. ఇంతకు ముందు ఇవే చెప్పారు అనేది వారి ఉద్దేశం. అవే చెబుతాము. చెప్పిన వాటిలో వారు ఏం చేశారు? పరిష్కారానికి పూనుకున్నారా? పరిష్కారం ఉంటే చెప్పడానికి ఏమీ ఉండదు. లేకపోతే అవే కొనసాగుతాయి. అవే చెబుతారు. చిత్తశుద్ధి, సంకల్ప శుద్ధి ప్రభుత్వానికి లే ోతే, అవే కాక, ఇంకేం చెబుతాము? మా చర్చలను, మా మాటలను మ ంత్రిగారు అవమానం చేస్తున్నారు, వాటిని ఉపసంహరించుకోవాలి ఇంత అవమానం

చేస్తారా? రైతులను లాఠీలతో కొడతారా? జైళ్లలో పెడతారా? ఇంతగా అవమానిస్తారా? ఇక్కడ అవమానిస్తారా? కాబట్టి ఆయన రిమార్క్సును ఉపసంహరించుకోవాలి.

ఛైర్మన్:- రిమార్క్సు కాదు. He has only expressed his opinion.

శ్రీ పి. అశోక్‌గజపతి రాజు:- నేను ఎవరినీ అవమానం చెయ్యలేదు.

(ఇంటరప్షన్స్)

ప్రత్యేకంగా రైతాంగాన్ని అవమానించాలనేది నా ఉద్దేశ్యం కాదు. In my iota of thoughts I have been misquoted. I have stated a fact.

తమరికి నేను ప్రొసీడింగ్స్ కాపి పంపాను. I have stated the fact.

ఏ ఉద్దేశాలూ వారికి ఆపాదించడం లేదు. I am sorry if the Members have misunderstood my point of contention.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. ఈ నాడు సభలో జరిగిన చర్చల సారాంశాన్ని, రికార్డును సేకరించి, తమరి వద్దకు గౌరవ మంత్రిగారు పంపించి, నిస్సారంగా ఉందని, క్రొత్త విషయాలు లేవనీ ఏ నిబంధన ప్రకారం చెప్పారు? I would like to know under what rule he was allowed to speak.

Sri P. Ashok Gajapathi Raju:- I am sorry to observe that senior Legislator like Sri Ch. Rajeshwara Rao feels that I have no right to speak. Whatever rules apply to them, the same rules will apply to me to make my point of submission.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- అవును. But, under what rule.

Sri P. Ashok Gajapathi Raju:- I have made my submission to the Chair quoting the records. That is what everybody knows. The fact is a fact. Nobody can deny it.

(Interruptions)

CHAIRMAN:- You have to cooperate with the Chair. Why do you repeate the same thing.

(Interruptions)

I request the Members to cooperate with the Chair.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన రెడ్డి:- సర్, సర్.

ఛైర్మన్:- సమస్య ప్రక్కకు పోతుంది. వినండి.

శ్రీ పి. రామయ్య:- ఎవరు చేశారు?

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. నరసింహా రెడ్డి:- ముఖ్యమంత్రిగారిని సభకు పిలవండి.

ఛైర్మన్:- సంబంధిత మంత్రిగారు ఉన్నారు. దయచేసి కూర్చోండి. జనార్ధన రెడ్డిగారూ కోఆపరేట్ చెయ్యండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- ఈ మంత్రిగారు అన్నది ఏమీ బాగా లేదు.

ఛైర్మన్:- మీకు రిప్లయ్ అవసరం లేదంటే ఓ.కె. దయచేసి కూర్చోండి.

2.20 మ.

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధర రావు:- మీరంతా ఆవేశంతో మాట్లాడినప్పుడు మేము మాట్లాడకుండా విన్నాము. మీకు రిప్లయ్ వినే ఓపిక లేకపోతే ఎలా? వినండి.

శ్రీ పి.జనార్ధన రెడ్డి:- ఒక్క నిముషం మాకు అవకాశం ఇవ్వండి సర్.

ఛైర్మన్:- ప్లీజ్ జనార్ధన రెడ్డిగారు కో ఆపరేట్ విత్ ది చైర్. మినిస్టర్ గారికి రిప్లయ్ చెప్పనివ్వండి.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, మన రాష్ట్రంలో ప్రధానంగా 70 శాతం ప్రజానీకం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నారు. ఈ రాష్ట్ర ప్రజా ప్రతినిధులుగా రాష్ట్ర రైతాంగం ఆందోళన చెందుతున్న తరుణంలో గౌరవ సభ్యులు అందరూ కూడా వారి యొక్క ఆవేదనను వ్యక్తపరిచారు. అదే ఆవేదన ప్రభుత్వం కూడా వ్యక్తం చేస్తూ గౌరవ సభ్యులతో పూర్తిగా ఏకీభవిస్తున్నది. రైతులను ఆదుకోవాలని, వారికి సంపూర్ణ న్యాయం చేయాలని, వారున్న పరిస్థితి నుంచి ఏవిధంగా రక్షించాలి అన్న ఆలోచనతో ప్రభుత్వం ఉందని చెప్పి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజీ రెడ్డి:- ఏమీ చేశారండి. అది చెప్పకుండా ఇదేమిటి ఇలా మాట్లాడతారు?

ఛైర్మన్:— ప్లీజ్ మీరు కూర్చోండి. ఇటీజ్ వెరీ బ్యాడ్. మీరు ప్రొసీడింగ్స్‌ను డిస్టర్బ్ చేస్తున్నారు. వాటీజ్ దిస్?

శ్రీ కె. విద్యాధరరావు:— అన్ని రకాలుగా, ఆవేశంగా అన్ని పక్షాల వారు ప్రజా ప్రతినిధులందరూ కూడా రైతుల సమస్యల పట్ల స్పందించి, చర్చించడం, రైతుల సమస్యలను పరిష్కారం చేయడానికి అందరూ సహకరించాలని తమరి ద్వారా గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అవకాశాన్ని రాజకీయాలకు తమ తమ ప్రయోజనాలకు ఉపయోగించుకోవడం సబబు కాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. రామయ్య:— ప్రభుత్వం అర్థం చేసుకున్నది ఇదేనా సర్? ఇంతేనా వారు అర్థం చేసుకుంది?

ఛైర్మన్:— మినిస్టర్ గారు చెప్పేది వినండి. వారు చెప్పేది వినకుండా ఇదేమిటి? ప్లీజ్ కూర్చోండి. అందరూ మాట్లాడితే జవాబు ఎలా వస్తుంది?

శ్రీ కె. విద్యాధర రావు:— ఈ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కారం చేయాలని, రైతులను ఆదుకోవాలని గతంలో అనేక పర్యాయాలు ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు కూడా — గతంలో ఏ ప్రభుత్వం ఏం చేసిందో కొన్ని ప్రిసిడెంట్స్ ఉన్నా కూడా అన్ని ప్రభుత్వాల కంటే ఈ ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవడానికి అనేక చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పి మనవి చేస్తున్నాను. ఎవరినీ రెచ్చగొట్టాలని కాదు. ఏ రాజకీయ పార్టీ విమర్శను తిప్పికొట్టాలని కాదు. గతంలో దివిసీమలో కాని మరొక సమయంలో కాని ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు గత ప్రభుత్వంలో రైతుల పట్ల ఏ రకంగా స్పందించారో, ఈనాడు ఈ ప్రభుత్వం స్పందించి ఏ రకంగా చేసింది అన్నది చరిత్ర చెబుతుంది. ఈనాడు గౌరవ సభ్యులకు తెలియనిది కాదు. నవంబరు, 1996 లో తుఫాను వచ్చినప్పుడు 19 జిల్లాలో తీవ్రమైన కరువు ఏర్పడింది. అకాల వర్షాలు రావడం తెగుళ్లు సోకి పంట నష్టపోవడం జరిగింది.

ఈ పరిస్థితి మన రాష్ట్రానికే పరిమితం కాలేదు. దక్షిణ భారత దేశంలో చాలా రాష్ట్రాలలో అనేక రకాల తెగుళ్లు సోకి రైతు పెట్టిన పెట్టుబడి రికవరీ కాక రైతు తీవ్రమైన ఆందోళన చెందిన పరిస్థితి ఉంది. ఆంధ్ర రాష్ట్రంలోను కాదు కర్నాటకలో అదే పరిస్థితి. మహారాష్ట్రలో కూడా వేసిన ప్రత్తి పంటలో మూడవ వంతు పంట కూడా దిగుబడి రాలేదు. పంజాబు రాష్ట్రంలో కూడా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. కర్నాటక, మహారాష్ట్ర ప్రభుత్వం అధికారులు మన రాష్ట్ర ప్రభుత్వ అధికారుల దగ్గరకు వచ్చి మీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి, మాకు ఇదే ఆందోళన పరిస్థితి ఉంది. రైతులను ఆదుకోవడానికి మీరు తీసుకున్న చర్యలేమిటి అని మనం తీసుకున్న చర్యలు తెలుసుకోవడానికి మన అధికార్లుతో చర్చించడం జరిగింది.

శ్రీ ఒద్దం బాలరెడ్డి:- మహారాష్ట్ర గురించి చెబుతున్నారు. అక్కడ ప్రతిక్కి రు. 2350 ఉంటే 2500 లు గిట్టుబాటు ధర ఇచ్చారు. మీరిస్తారా? చెప్పండి.

ఛైర్మన్:- మధ్యలో మాట్లాడి డిస్టర్బ్ చేయకండి.

శ్రీ కె. విద్యాధర రావు:- ప్రధాన మంత్రి గారితో కూడా చర్చించడం జరిగింది. ప్రధానంగా ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు పంటలు నష్టపోయినప్పుడు నేషనల్ కెలామిటీ రిలీఫ్‌లో ఇన్‌క్లూడ్ చేయాలని చెప్పి ముఖ్యమంత్రి గారు చెప్పారు. దాని ద్వారా మనకు దాదాపు రు. 42 కోట్లు విడుదల అయింది. ఈనాడు ఈ రకంగా కాకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని రాబోయే సీజన్‌లో ఇటువంటివి సంభవించకుండా ఏ రకమైన చర్యలు తీసుకోవాలన్నది ఒక అగ్రికల్చర్ ప్లాన్‌ని రూపొందించి అనేక చర్యలు తీసుకుంటున్నాము. కరువు పరిస్థితి ఏర్పడినప్పుడు 872 మండలాలను డ్రౌట్‌గా డిక్లేర్ చేయడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఈనాడు ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు తప్ప ఏమీ ఖర్చు పెట్టలేదని అన్నారు. పేరు చెబితే రాజకీయం చేస్తున్నామంటారు. కేంద్ర ప్రభుత్వం నేషనల్ కెలామిటీ రిలీఫ్ ఫండ్ నుంచి ఈ అంశం క్రింద రు. 42 కోట్లు విడుదల చేస్తే మనం ఖర్చు పెట్టింది రు. 100 కోట్ల పై చిలుకు. ఆ వివరాలు కూడా మళ్ళీ ఇస్తాను.

(అంతరాయం)

రెడ్యానాయక్‌గారు మీకంటే ఎక్కువ ఆవేశంగా మాట్లాడగలను. మీరెంత విమర్శించినా, అన్‌పార్లమెంటరీ లాంగ్వేజ్ యూజ్ చేసినా ఒక్క మాట కూడా మాట్లాడకుండా ఓపికగా విన్నాను. మీకు సమాధానం అక్కర్లేదు. మీకు కావలసింది రైతు సమస్యల పరిష్కారం కాదు. ఈనాడు ఈ రాష్ట్రంలో రైతాంగం పంట నష్టపోతే వెంటనే మొట్టమొదటి సారిగా రు. 20 కోట్లు రిలీజ్ చేసి 50 శాతం సబ్సిడీ మీద విత్తనాలు ఇచ్చిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. అనంతపురం జిల్లాలో.....

శ్రీ డి. రాజగోపాల్:- కల్తీ విత్తనాలు ఇచ్చారు.

ఛైర్మన్:- మిస్టర్ రాజగోపాల్, వాటీజ్ దిస్?

శ్రీమతి ఎన్. లక్ష్మి పార్వతి:- రైతుల రుణాలను మాఫీ చేయాలి.

ఛైర్మన్:- వారు చెబుతున్నారు కదా, వినండి. వారేం చెబుతారో వినే ఓపిక మీకు లేదు. వారి రిప్లయి కంప్లీట్ కానివ్వండి. ఇటీజ్ వేరీ బ్యాడ్. పేషెన్స్ ఉండాలి.

2.30 శ్రీ కె. విద్యాధర రావు:- గౌరవ సీనియర్ శాసన సభ్యులు మ. రాజేశ్వరరావుగారికి, రామయ్యగారికి నేను రిక్వెస్టు చేస్తున్నాను. మీ సభ్యులు మాట్లాడినదంతా మాట్లాడారు. ప్రభుత్వం చేసినది కూడా చెప్పడానికి అవకాశం లేదు. వారు చెప్పినది మేము వినాలి కానీ, మేము చెప్పినది వినడానికి ఓపిక లేనప్పుడు ఈ చర్చ ఎంతవరకు సమంజసం అని నేను అడుగుతున్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వం విత్తనాల విషయంలో 20 కోట్ల 38 లక్షల రూపాయలు 50 శాతం సబ్సిడీ క్రింద యివ్వడం జరిగింది. అదే అనంతపురం జిల్లాలో కూడా పంట దెబ్బతిన్నదంటే 10 కోట్ల రూపాయలు రిలీజ్ చేయడం జరిగింది. ఎక్కడయితే ఈనాడు 50 శాతం పంట దెబ్బతిన్నదని ప్రభుత్వం నిర్ణయించిందో అక్కడ రాగల సీజన్‌లో సబ్సిడీ యివ్వడానికి అడ్వాన్స్‌గా కూడా రిలీజ్ చేయడం జరిగిందని మనవిచేస్తున్నాను. ఉచితంగా క్రిమిసంహారక మందులు యిస్తామని, స్ప్రేయింగ్ చేస్తామని చెప్పి ఒక్క రూపాయి అయినా విడుదల చేసారా అని కొంత మంది గౌరవ సభ్యులు అడుగుతున్నారు. రెడ్యానాయక్‌గారు, వరంగల్ జిల్లాకు చెందిన వారు చెప్పారు. ఈనాడు పత్తికి ఉద్రేపురుగు వచ్చిందని సైంటిస్టులు, అధికారులు 11 బృందాలుగా మండలాల్లో పర్యటించినప్పుడు దీనిని వెంటనే పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొని వెంటనే 2 కోట్ల 78 లక్షలు మొదటి విడత క్రింద రిలీజ్ చేసి పే చేశామా లేదా అనేది చెప్పాలని కోరుతున్నాను. ఆ విధంగా ఈనాడు క్రిమి సంహారక మందుల విషయంలో వరంగల్ జిల్లాకు అయితే ఏమి, కడప, అనంతపురం జిల్లాలకు అయితే ఏమి 4 కోట్ల 95 లక్షల రూపాయలు ప్రభుత్వం రిలీజ్ చేసిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను. అది గాకుండా ఈనాడు వివిధ రకాల పంటలకు ఉదాహరణకు పత్తికి హెక్టారుకు రు. 1250 ల చొప్పున అదే విధంగా మిగతా పంటలను బట్టి హెక్టారుకు రు. 750 ల చొప్పున ఈనాడు రైతాంగానికి సహాయం రాయితీ యివ్వడానికి 44 కోట్ల 91 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల వలన కరువు కాటకాలకు గురి అయిన తెలంగాణా జిల్లాలకు 25 కోట్ల రూపాయలు విడుదల చేసి డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ రిలీజ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. 5 జిల్లాలకు 25 కోట్ల రూపాయలతో ట్రాన్స్‌ఫార్మర్స్ యివ్వడం జరిగింది. ఈనాడు ఎక్స్‌గ్రేషియా, మరియు పునరావాసం క్రింద 1 కోటి 38 లక్షల రూపాయలు యివ్వడం జరిగింది. అదే విధంగా ఫౌడర్ సీడ్ క్రింద రు. 4 కోట్ల 45 లక్షల రూపాయలు అందివ్వడం జరిగింది. ఈనాడు గౌరవ సభ్యులు కొనమని చెప్పారు. ఈనాడు ధర పడిపోయినప్పుడు గత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా, నాఫెడ్ ద్వారా విజయభాస్కరరెడ్డిగారి టైమ్‌లో కొనుగోలు చేశాము. ఈ ప్రభుత్వం ఏమేమి చేసిందని వారు అంటున్నారు. ఆనాడు 1993 సంవత్సరంలో మిర్చి ధర పడిపోతే క్వింటాల్ ధర రు. 1500 లతో 13,787 మెట్రిక్ టన్నులు 20 కోట్ల 60 లక్షల రూపాయలతో నాఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తే అదే 1996-97 వ సంవత్సరంలో క్వింటాల్ ధర రు. 2,250 ల చొప్పున 17,932 మెట్రిక్ టన్నులు 40 కోట్ల 35 లక్షల రూపాయలతో కొనుగోలు చేయడం జరిగింది. 1995వ సంవత్సరంలో కేవలం 5000 కాటన్ బేళ్లకు ఎగుమతికి అనుమతి వుంటే ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకొని ఆ నాడు కేంద్ర ప్రభుత్వం ద్వారా

50 వేల బేళ్ళు ఎగుమతి చేయడానికి పర్మిషన్ తీసుకవచ్చి 15000 కాటన్ బేళ్ళ విషయంలో మార్కెట్‌లో జోక్యం చేసుకొని కొనుగోలు చేయడం మూలాన ఆ నాడు మార్కెట్‌ను స్టెబిలైజ్ చేయడం జరిగింది. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేశారు. సి.సి.ఐ.ని ఇంట్రడ్యూజ్ చేసి గత సంవత్సరం కొనుగోలు చేశామని వరంగల్ జిల్లాకు చెందిన గౌరవనీయ సభ్యులకు తెలియజేస్తూ ఏ విధంగా మార్కెట్ ప్రైస్ ఆ నాడు మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా స్టెబిలైజ్ చేయగలిగామనేది మనవిచేస్తున్నాను.. అది గాకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్ర రాష్ట్రంలో కొనుగోలు చేసిన పత్తిలో లక్ష బేళ్ళు ఎగుమతి చేయాలని ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేకమైన ఆర్డరు గత సంవత్సరం తీసుకురావడం జరిగింది. మార్కెట్ ప్రైస్ రు. 2,300 వరకు వెళ్ళిపోయి మరల రు. రు. 1850కి పడిపోతే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్వీన్ అయి రు. 2,100 చొప్పున మార్క్‌ఫెడ్, సి.సి.ఐ. ద్వారా కొనుగోలు చేయడం మూలాన దాన్ని స్టెబిలైజ్ చేసి ప్రయివేట్ ట్రేడింగ్‌తో ఎంటర్ అవడం మూలాన మరల రు. 2,400 కు వెళ్ళింది. కానీ ఈనాడు గౌరవ సభ్యులు చాలా మంది చెప్పారు. దురదృష్టం ఏమిటో కానీ కేంద్రం యొక్క దిగుమతి, ఎగుమతి విధానంలో వ్యత్యాసం వుండడం మూలాన ఈనాడు రైతాంగానికి గిట్టుబాటు ధర రావడం లేదన్నారు. సాంబయ్యగారు చెప్పిన దానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈనాడు భారతదేశం ఎగుమతి చేసే వాటిలో టెక్స్‌టైల్స్ 40 శాతం వుంటే దాని ప్రధానమైన రా మెటీరియల్ ప్రత్తి పండించే రైతులకు గిట్టుబాటు ధర లేకుండా పోయిందని అన్నారు. దురదృష్టం ఏమిటంటే ఈనాడు పత్తికి ఖరీదు వున్నప్పుడు ఇంపోర్టు చేసుకోడానికి ఓజిల్ చేయాలని వున్నది. కానీ మనకు అదనంగా పంట పండితే ఎగుమతి చేసుకోడానికి ఆ అవకాశం లేకుండా పోయింది. అది గాకుండా దురదృష్టం ఈ సంవత్సరం 10 వేల బేళ్ళు దిగుమతి అవుతుంది. అందుకని పత్తి రేట్లు క్రాష్ అయ్యే పరిస్థితి వచ్చిందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో ప్రత్యేకంగా మన ముఖ్యమంత్రిగారు కేంద్ర ప్రభుత్వంతో ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో వున్నప్పుడు కానీ, యునైటెడ్ ఫ్రంట్ అధికారంలో వున్నప్పుడు కానీ, ఈనాడు రైతులకు ఓజిల్ ఇవ్వాలి. ఈనాడు కేవలం వ్యవసాయ శాఖ ఉత్పత్తిని కంట్రోల్ చేస్తూ వుంటే ధరల విషయంలో కామర్స్ మినిస్ట్రి, ఫైనాన్స్ మినిస్ట్రి, ఫుడ్ మినిస్ట్రి కంట్రోల్ చేయడం మూలాన రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర నిర్ణయించే అవకాశం లేకుండా పోతున్నది. ప్రొడక్షన్ ప్రోగ్రాముకు, ఇండస్ట్రియల్ పాలసీకి సంబంధం లేకుండా పోవడం మూలాన రైతు నష్టపోతున్నాడని ఈనాడు సమన్వయం అవసరం అని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్ళడం జరిగింది. దీని గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి తగు చర్య తీసుకొంటుందని మనవిచేస్తున్నాను. అదే విధంగా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీము క్రింద ఈనాడు మొక్కజొన్నకు ధర పడిపోతే ఎఫ్.సి.ఐ.తో మాట్లాడి మీరు ఏమయినా సరే కొనుగోలు చేయాలి, సెంటర్స్ ఓపన్ చేసి మార్కెట్ సపోర్టు ప్రైస్ క్వింటాలుకు రు. 360 లతో కొనుగోలు చేయాలని తగు చర్య తీసుకున్న సంఘటనలు వున్నాయి. అదే విధంగా ఇప్పుడు ధాన్యం ధర పడిపోతే ఈ రోజు రారైస్‌కు రిలాగ్జేషన్ తీసుకవచ్చి ఎఫ్.సి.ఐ. ద్వారా ప్రొక్యూర్ చేసిన సందర్భం గత చరిత్రలో ఏనాడయినా రాష్ట్రంలో వున్నదా అని

నేను గౌరవ సభ్యులందరిని అడుగుతున్నాను. మొట్టమొదటిసారిగా మన ముఖ్యమంత్రిగారు ఈనాడు ప్రతేకించి పర్మిషన్ తీసుకవచ్చి కొనుగోలు చేసిన సందర్భం వున్నది మనవిచేసుకుంటున్నాను. ఈ రకంగా రైస్కే గాకుండా ఈనాడు టొబేకో విషయంలో ఎంతో మంది ఆందోళన చెందుతున్నారు. ఇప్పుడు రెండు పర్యాయాలు టొబేకో కంపెనీ వారితో మాట్లాడడం జరిగింది. ఈనాడు కేవలం మాన్యుఫ్యాక్చరర్సే కొనుగోలు చేస్తున్నారు. ఎక్స్‌పోర్టర్స్ మార్కెట్‌లో కొనుగోలు చేయడం లేదు. తద్వారా మార్కెట్ పడిపోయి గిట్టుబాటు ధర రావడం లేదు అనే ఉద్దేశ్యంతో ఎక్స్‌పోర్టర్స్ కూడా కొనుగోలు కేంద్రాలలో పార్టిసిపేట్ చేయాలని ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవడం మూలాన నిన్నటి రోజున కంపెనీ వాళ్లంతా వచ్చి అంగీకరించారు. ఇవాళ నుంచి ఎక్స్‌పోర్టర్స్ కూడా ప్లాట్‌ఫారం మీద పార్టిసిపేట్ చేస్తామని అంగీకరించడం జరిగింది. అదే గాకుండా లో గ్రేడ్ కానీ ఈనాడు మినిమమ్ ప్రైస్ విషయంలో న్యాయమైన ధర ఇచ్చి ధర పడుపోకుండా తగు చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇవ్వడం జరిగిందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ డి. రాజగోపాల్:- రైతులను ఎలా ఆదుకుంటారో చెప్పండి.

ఛైర్మన్:- వినండి. ఆయన స్పీచ్ ఇంకా ముగించలేదు.

2.40 మ. శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఇంతవరకు శాసనసభలో చర్చించడం కూడా జరిగింది. అదే విధంగా ధాన్యం ధర పడిపోతే గోధుమలకు యిచ్చారని, ప్యాడికి యివ్వలేదని అంటే ముఖ్యమంత్రిగారు ప్రధానమంత్రికి లేఖ వ్రాశారు. క్వింటాల్‌కి రు. 60 కంటే ధర తగ్గితే బోనస్ ప్రైస్ ఆంధ్ర రాష్ట్ర రైతాంగానికి యివ్వాలని లెటర్ వ్రాశారు. యునానిమస్‌గా రిజొల్యూషన్ పాస్ చేసి పంపుదామని గౌరవ సభ్యులకు చెప్పారు. ఆ విధంగా రిజొల్యూషన్ ప్రవేశపెట్టడం జరుగుతుంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. రాజగోపాల్:- రైతుల అప్పుల మీద మారిటోరియం ప్రకటించండి.

ఛైర్మన్:- కూర్చోండి. మంత్రిగారు మాట్లాడాక క్లారిఫికేషన్స్‌కు అవకాశం యిస్తాను. మంత్రిగారూ, త్వరగా ముగించండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ఈనాడు రాష్ట్ర రైతాంగం కొరకు రిజర్వ్ బ్యాంకు నుండి ప్రత్యేకమైన ప్యాకేజ్, రెండు సంవత్సరాల మారిటోరియం, ఏడు సంవత్సరాల రిషెడ్యూల్‌మెంట్ గురించి నేషనల్ బ్యాంక్స్, కోఆపరేటివ్ బ్యాంకులతో చర్చించి తీసుకురావడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

గౌరవసభ్యులు కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

(ఇంటరప్షన్స్).

ఛైర్మన్:- దయచేసి అందరూ కూర్చోండి. మంత్రిగారిని చెప్పనీయండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- రైతుల అప్పుల విషయం ఏమి చేయబోతున్నారు?

శ్రీ ఎ. నరసింహారెడ్డి:- మంత్రిగారి సమాధానం సరిగా లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి.జనార్ధన్‌రెడ్డి :- అశోక్‌గజపతిరాజు గారు ఇంత చర్చించిన తరువాత, గతంలో చెప్పిందే యిప్పుడు కూడా చెప్పడం జరిగిందని అన్నారు. రిప్లయ్ ఏముంది సర్? ఇది చాలా బాధాకరమైన, విచారకరమైన విషయం. రైతులు మూడు వందల మంది ఆత్మహత్యలు చేసుకొని చనిపోతే, యివి సర్కారీ హత్యలని మేము చెబితే, ముఖ్యమంత్రి గారు జవాబు యివ్వకుండా వెళ్ళిపోవడం దురదృష్టకరం. మంత్రిగారు డిమాండ్స్‌కు జవాబు చెప్పే రీతిలో చెబుతున్నారే తప్ప మరేమీ లేదు. మీ ద్వారా మనవి చేసేది ఏమంటే మూడు వందల మంది ఆత్మహత్యలకు బలి కావడమే కాకుండా యింకా బలి అవుతూనే వున్నారు. అనేక మంది రైతులు అప్పుల పాలయ్యారు. వారు ట్రాన్స్‌ఫార్మర్ల గురించి చెప్పారు. ఎక్కడ వున్నాయి ట్రాన్స్‌ఫార్మర్స్? విజయ ఎలక్ట్రికల్స్‌లో వున్నాయా? ఈ సమస్యను ఎలా పరిష్కారం చేస్తారో చెప్పమనండి. ఈ సర్కారీ హత్యలను ఈ సర్కారు ఎట్లా ఆపగలదో చెప్పమనండి. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి గౌరవం లేదు. రైతులకు వెన్నుపోటు పొడుస్తున్నారు. వీరి పని వెన్నుపోట్లు పొడవడమే.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, సుదీర్ఘమైన చర్చల తరువాత రైతులకు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల బెడద వల్ల అప్పుల భారం పెరిగి మోయలేక పోతున్నారని చెప్పడం జరిగింది. ఎగ్రికల్చరల్ డెట్ రిలీఫ్ యాక్ట్‌ను సవరించి, తక్షణమే పెడతారా? రెండు - రైతులకు పాత బాకీలు వున్నాయి. అసలులో సగానికి మించిన వడ్డీలు, చక్రవడ్డీలు, అపరాధ వడ్డీలు వున్నాయి. వాటిని రద్దు చేసి అసలుకు సంబంధించి యిన్‌స్టాల్‌మెంట్స్ యిచ్చి వడ్డీలు రైట్ ఆఫ్ చేస్తారా? అసలుకు మించిన వడ్డీ వున్న సందర్భంలో, ఆ రకంగా వుండకూడదని సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జిమెంట్స్ వున్నాయి కాబట్టి వడ్డీని రైట్ ఆఫ్ చేస్తారా? ఈ రెండు, మూడు ముచ్చట్లు చెప్పమనండి. చెప్పకుండా దాటవేసి, డిబేట్ లాగా మాట్లాడితే లాభం లేదు. ముఖ్యమంత్రి కన్సల్ట్ చేసి అయినా సరే ఈ ప్రశ్నలకు జవాబు చెప్పమనండి.

అనుమతి గురించి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు అప్పీలు చేశారు. జనార్ధనరెడ్డి, జీవన్‌రెడ్డిగార్లకు రాజకీయం చేయడం తప్ప ప్రభుత్వం చెప్పేది వినే ఓపిక లేదు.

(ఇంటరప్షన్స్)

ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పేది వినకుండా క్లారిఫికేషన్స్ అడగడమే సరిపోయింది.

(ఇంటరప్షన్స్)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- 13వ తేదీనాడు రైతు సంఘం వారు ముఖ్యమంత్రికి లెటర్ వ్రాశారు? అది ఏమయింది? ప్రభుత్వం ఏమేమి చేసింది?

ఎశ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా వున్న రైతుల సమస్యల మీద, క్వశ్చన్ అవర్‌ను వాయిదా వేసి, చర్చకు అవకాశం యిచ్చారు. ఎంతో బాధ్యతాయుతంగా రైతుల సమస్యలను ఫ్లోర్ లీడర్స్ ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. మంత్రిగారు రు. 50 కోట్లు, రు. 60 కోట్లు అంటూ డిమాండ్స్ మీద జవాబు చెప్పే పద్ధతిలో మాట్లాడుతున్నారు. ఈనాడు వున్న పరిస్థితులను వివరంగా చెప్పి, స్పెసిఫిక్‌గా రైతులను ఆదుకునే విధంగా మా డిమాండ్స్‌ను చెప్పాము. ప్రభుత్వం అన్ని రకాల అప్పులను ఆపి రైతులను ఆదుకోవాలని, డెట్ రిలీఫ్ చట్టం తీసుకువచ్చి ప్రైవేటు అప్పులను రెగ్యులేట్ చేయాలని, కౌలు భూములు, దేవాలయాల భూములు, పట్టాదారు పాసుపుస్తకాలను గురించి స్పెసిఫిక్‌గా చెప్పాము. నూటికి డెబ్బది మంది వున్న రైతాంగ విషయంలో, గ్రామాల విషయంలో స్పెసిఫిక్‌గా చెప్పకుండా యిన్నికోట్లు, అన్ని కోట్లు అని చెప్పడం వల్ల ప్రయోజనం ఏమిటి? సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రకటన చేస్తే రైతులు, ప్రజలు హర్షిస్తారు. తప్పించుకునే విధంగా జవాబులు చెప్పడం క్షంతవ్యం కాదు. ఇప్పటికైనా రెస్పాండ్ అయి సరియగు జవాబులు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

ఛైర్మన్:- మంత్రిగారి జవాబు పూర్తికాలేదు. వారు పూర్తి జవాబు యివ్వకుండానే, అది, యిది చెబుతున్నారని అంటే ఎలా? మీరు మంత్రిగారి జవాబు పూర్తిగా వినాలి. పూర్తిగా చెప్పకముందే అడుగుతే ఎలా? ఇది వెరీ బ్యాడ్. వినే ఓపిక వుండాలి. మంత్రిగారి జవాబు కానీయండి. ఆ తరువాత క్లారిఫికేషన్స్.

శ్రీ ఆర్. చంద్రశేఖరరెడ్డి(వనపర్తి):- అధ్యక్షా, సభలో మాకు కూడా మాట్లాడే హక్కు వుంది. వారు రకరకాలుగా మాట్లాడుతూ వుంటే భరిస్తూ వుండాలా? సర్, మేము కూడా చెప్పాలి కదా. మాకు అవకాశం కావాలి.

ఛైర్మన్:- ప్లీజ్, కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- 18వ తేదీ, 19వ తేదీ, ఈనాడు కూడా నాలుగు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన తరువాత కూడా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందో చెప్పనీయకపోతే ఎలా? జవాబు చెప్పకుండానే క్లారిఫికేషన్స్ ఏమిటండి? గౌరవసభ్యుల ఆందోళన గురించి నాకు తెలుసు. ఈనాడు రిజర్వ్‌బ్యాంక్ ప్యాకేజీని చేశాక, ఆదేశాలు యిచ్చాక కూడా కొన్ని ప్రాంతాలలో యింప్లిమెంట్ కావడంలేదని గౌరవసభ్యులు చెప్పారు. ఇంప్లిమెంటేషన్ కొరకు క్లోజ్‌గా మానిటర్ చేస్తున్నాము. నిన్న ఆప్క్వాబ్‌తో చర్చించాము. నాబార్డ్‌తో కూడా చర్చించాము. నేషనల్ బ్యాంక్స్‌కు సంబంధించిన సీనియర్ అధికారులను కూడా రమ్మనడం జరిగింది. క్లోజ్‌గా మానిటర్ చేసి, రిజర్వ్‌బ్యాంక్ ఏదయితే ప్యాకేజీని ఎనౌన్స్ చేసిందో, దాన్ని ఏది ఏమయినప్పటికి యింప్లిమెంట్ చేయడం కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. చాలా మంది గౌరవసభ్యులు మాట్లాడుతూ యిన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ పెంచాలని చెప్పారు. ప్రైవేట్ వడ్డీ భారం పెరిగి రైతులు తట్టుకోలేని పరిస్థితులలో, చక్రవడ్డీలు, ఐదు రూపాయల వడ్డీలతో పెట్టుబడులు తెచ్చి రైతులు కోలుకోలేని విధంగా దెబ్బతింటున్నారని గౌరవ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. వారి ఆందోళనతో పాలుపంచుకుటామని మనవి చేస్తున్నాను. నాబార్డ్‌తో, ఆర్.బి.ఐ.తో ముఖ్యమంత్రి మాట్లాడడం వల్ల రు. 900 కోట్లు మన రాష్ట్రానికి, కోఆపరేటివ్ సంస్థకు నాబార్డ్ ద్వారా రావలసిన రుణాన్ని రు. 2,000 కోట్లకు పెంచడానికి వారు అంగీకరించారు. ఏది ఏమయినప్పటికీ రు. 2,000 కోట్లు సన్నకారు, చిన్నకారు రైతులకు ఈ విధంగా మానిటర్ చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకోబోతోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అదే విధంగా నేషనల్ బ్యాంక్స్ కూడా ఎగ్రికల్చరల్ ఫార్మ్ సెక్టార్‌లో ఏదయినా యిస్తామని అన్నారు. సక్రమంగా అమలు జరగనందున మానిటర్ చేసి యిన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ కూడా రైతులకు ఎక్కువ సంఖ్యలో వచ్చే విధంగా చర్య తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. అందుకోసం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. గౌరవ సభ్యులు సాంబయ్యగారు మాట్లాడుతూ ఇండస్ట్రీస్‌కు 75 శాతం లోన్స్ యిస్తున్నారు. వారికి యిన్సూరెన్స్ ప్యాకేజ్ వుంది. రైతులకు యిన్సూరెన్సు ప్యాకేజ్ లేకపోవడం వల్ల రైతు దెబ్బతినడమే కాకుండా, యిన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ కూడా ఎక్కువగా అందడం లేదు. అని చెప్పారు. మేము వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాము. ప్రభుత్వం యిన్సూరెన్సు ప్యాకేజ్ కోసం అన్ని కరాల చర్యలు తీసుకుంటుందని మనవి చేస్తున్నాను.

2.50 మ. మీ అందరికీ తెలుసు. మొట్ట మొదటిసారిగా భారతదేశంలో ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలోనే పంటల భీమా పథకాన్ని అమలు చేయడం కోసం తాలుకా నుండి మండల స్థాయికి యూనిట్ స్కేల్‌ను తగ్గించడం జరిగింది. దీని కోసం గత యునైటెడ్

ఫ్రంట్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకొన్నందువల్ల దేశంలో 25 జిల్లాల్లో పంటల భీమా పథకం అమలు చేయగా, మన రాష్ట్రంలో ప్రకాశం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఇంప్లిమెంట్ చేయడం జరిగింది. పైలట్ స్కీమ్ క్రింద ఈ రెండు జిల్లాల్లో కాంప్రెహెన్సివ్ క్రాప్ ఇన్‌స్యూరెన్స్ స్కీమ్ ఇంప్లిమెంట్ చేస్తున్నాం. అయితే ఇందులో కూడ తేడా ఉందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ కాంప్రెహెన్సివ్ ఇన్‌స్యూరెన్స్ స్కీమ్ క్రింద కేవలం క్రాప్ లోన్ మీదే ఇన్‌స్యూరెన్స్ చేయడం జరుగుతున్నది. పంటకు అయ్యే పెట్టుబడిని అంచనా వేసి, సన్నకారు, చిన్నకారు రైతులందరి చేత ఈ నాడు బ్యాంకు అకౌంట్స్ ఓపెన్ చేయించి, ప్రీమియంలో 80 శాతం కేంద్ర ప్రభుత్వం ఇస్తూ ఉండగా, 20 శాతం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తూ, రైతులందరికీ ఇన్‌స్యూరెన్స్ కవర్ చేయడం జరుగుతున్నది.

శ్రీ జి. వెంకటరెడ్డి (దుగ్గిరాల) :— స్పీకర్ సార్.

ఛైర్మన్:— వెంకటరెడ్డిగారూ డిస్టర్బ్ చేయకండి. మినిస్టర్‌గారిని కంప్లీట్ చేయనీయండి.

శ్రీ కె. విద్యాధరరావు:— అధ్యక్షా, ఈ పంటల బీమా పథకం క్రింద ఎక్కువ పెటుబడి పెట్టి పండించే కాటన్, చిల్లీస్, షుగర్‌కేన్ వంటి కమర్షియల్ క్రాప్స్‌కు వర్తింప చేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొని రావడం జరుగుతున్నది. ఇటీవల మాకు అన్‌అఫీషియల్‌గా కమ్యూనికేషన్ వచ్చింది. వచ్చే రబీ సీజన్ నుండి షుగర్ కేన్‌కు, కాటన్‌కు కూడా క్రాప్ ఇన్‌స్యూరెన్స్ స్కీమ్ వర్తింపచేసేందుకుగాను కొన్ని వివరాలు కోరడం జరిగింది. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. కాని కేవలం పత్తి, షుగర్ కేన్ కాకుండా, టొబాకో, చిల్లీస్‌కు, పసుపుకు కూడా ఎక్స్‌టెండ్ చేయాలని కోరుతున్నాం. ఇంకా ఇతర వాణిజ్య పంటలకు కూడా ఎక్స్‌టెండ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

ఈ విధంగా లాస్ట్ ఇయర్ దాదాపు మనకు 82 కోట్ల రూ.లు ఇన్‌స్యూరెన్స్ వస్తే, ఈ సంవత్సరం కూడ ఇప్పటికే క్లెయిమ్స్ 80 కోట్ల రూ.లకు మనం క్లెయిమ్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కూడ 1/3 రిలీజ్ చేయడానికి సిద్ధంగా ఉంది. ఆ విధంగా ఇన్‌స్యూరెన్స్ కవరేజ్ ఇచ్చి, రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఈ విధంగా ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ నుండి ఆటోమేటిక్‌గా ఈనాడు రైతాంగానికి ఇంకా ఎక్కువగా ఋణాలు ఇవ్వడానిక అవకాశం ఉంటుందని తమరి గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

అంతేకాకుండా అధ్యక్షా, ఈనాడు అన్నిటి కంటె ముఖ్యమైన విషయాన్ని గౌరవ సభ్యులు చెప్పారు. నేను మ ళ్లీ చెప్పనక్కర్లేదు. 1001 వరిని ఫైన్ వెరైటీగా

కొనుగోలు చేయాలని, లేకపోతే బస్తాకు దాదాపు 35 రూ॥లు నష్టం వచ్చే ప్రమాదం ఉందని చెప్పి, వెంటనే కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, ఒరిజినల్ ఆర్డర్స్ క్యాన్సిల్ చేయించి, కొత్త ఆర్డర్స్ తీసుకొనిరావడం జరిగింది. ఆ విధంగా ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతాంగ సమస్యల మీద ఏ విధంగా స్పందించి చర్యలు తీసుకొంటున్నదో చెపుతుంటే, దానిని గౌరవ సభ్యులు తెలుసుకోవలసిన అవసరం ఉంది.

ఇకపోతే, గౌరవ సభ్యులు కొంత మంది చెప్పారు—రైతులకు మీరు సరైన సూచనలు, సలహాలు ఇవ్వకపోవడం వల్ల రైతులు మోసపోతున్నారని అన్నారు. అదే విధంగా నకిలీ క్రిమిసంహారక మందులు, కల్తీ విత్తనాల గురించి చెప్పారు. నేను ఈ సభ ద్వారా గౌరవ సభ్యులకు చెప్పదలచుకున్నాను. నకిలీ క్రిమిసంహారక మందులు, నకిలీ విత్తనాల సరఫరాలో ఈ ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరించిందో గౌరవ సభ్యులకు చాల మందికి తెలుసు. నేను 1995లో కూడ వ్యవసాయశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో కోట్ల రూపాయలు సీజ్ చేయడం జరిగింది. నూటికి నూరు శాతం మేము అదుపు చేశామని చెప్పడం లేదు కాని ఇంత పెద్ద రాష్ట్రంలో లక్షలాది సంఖ్యలో ఉన్న రైతాంగానికి, రైతు కుటుంబాలకు కేవలం ప్రభుత్వ పరంగానే సహాయం చేయాలన్నా, సూచనలు ఇవ్వాలన్నా సాధ్యం కాదు. ఈనాడు గౌరవ సభ్యుల సహాయం కూడ కావాలి. రైతుల సహకారం కావాలి. ప్రభుత్వం తీసుకొంటున్న చర్యల గురించి తమరు ఒకసారి గుర్తించాలని కోరుతున్నాను. డిపార్టుమెంట్ పరంగా రేయిడ్స్ కాకుండా, విజిలెన్స్ వారి చేత కూడా రేయిడ్స్ చేయిస్తున్నాం. మా దగ్గర కూడ ఏదైన పొరపాటు జరగవచ్చునేమో అని శ్యాంపిల్స్‌ను రెండు ల్యాబ్స్‌కు పంపిస్తున్నాం. అవసరమైతే యూనివర్సిటీకి కూడ పంపించి, అనాలిసిస్ చేయిస్తున్నాం. ఆ విధంగా కఠినమైన చర్యలు తీసుకొంటున్నామని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. చాల మంది గౌరవ సభ్యులు చెప్పారు—యాక్ట్‌లో చాల లోపాలున్నాయని. మేము కూడ అంగీకరిస్తున్నాం. యాక్ట్‌లోని లోపాన్ని సరిదిద్దేందుకు సవరణలు తీసుకొనిరావాలని ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటున్నది.

కాని ఒకటి తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. నేను పదే పదే ఈనాడు చెపుతున్నాను—మీరు క్రిమిసంహారక మందులు, విత్తనాలు కొనేటప్పుడు దయచేసి బిల్ తీసుకోండి అని. మీరు బిల్ తీసుకోకపోతే ప్రభుత్వం చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉండటం లేదు. దాని వల్ల నకిలీ క్రిమిసంహారక మందులు, విత్తనాలు విచ్చలవిడిగా అమ్మే అవకాశాలు ఉంటాయి. ఎక్కువ దిగుబడి వస్తుందనే తపనతో చాల మంది హైబ్రిడ్ విత్తనాలు కొంటున్నారు. ఎఫ్–2 అనే హైబ్రిడ్ వంటి విత్తనాలు అమ్ముతూ ఉంటే వాటిని అమ్మకుండా ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నది. దయచేసి మీరందరూ కూడ ఇందులో సహకరించాలి. నకిలీ విత్తనాలు, మందులు అమ్మే వ్యాపారస్తులపై కఠినమైన చర్యలు తీసుకొనేందుకు సహకరించవలసిందిగా కోరుతున్నాము.

గౌరవ సభ్యులు కన్నా లక్ష్మీనారాయణగారికి తెలుసు. నకిలీ క్రిమిసంహారక మందుల్లో గత మూడు సంవత్సరాల నుండి 40 శాతం టర్నోవర్ పడిపోయింది. ఈనాడు ప్రభుత్వం తీసుకొన్న చర్యల మూలంగా, కఠినంగా వ్యవహరించడం వల్ల టర్నోవర్ కూడ తగ్గింది. ఇకపోతే, ఈనాడు రైతుకు సరైన సకాలంలో సూచనలు ఇవ్వవలసిన అవసరం ఉంది. లేకపోయినట్లయితే రైతు పండించిన పంటకు....

శ్రీ వంకా సత్యనారాయణ(పెనుగొండ):- కొబ్బరి చెట్ల గురించి చెప్పరే. ఎంత నష్టపరిహారం ఇస్తారో చెప్పలేదు..

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, వంకా సత్యనారాయణగారు కొబ్బరి చెట్ల నష్టపరిహారం గురించి అడుగుతున్నారు. వారికి తెలుసు. దివిసీమలో తుఫాన్ వచ్చినప్పుడు ఆనాటి ప్రభుత్వం ఏమి చేసిందో, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఇటీవల తుఫాన్ వచ్చినప్పుడు ఈనాటి ప్రభుత్వం ఏమి చేసిందో, రైతుల్ని ఆదుకోవడానికి ఏమి చేసిందో, తెలుసు. దాదాపు 100 కోట్ల రూ.లు మంజూరు చేశాం. మేము చెప్పిన ప్రకారం కొబ్బరి చెట్లకు, తాటిచెట్లకు అన్నిటికి 150 రూ.లు చొప్పున ఇచ్చాం. కాని చెరువు గట్ల మీద, పొలాల గట్ల మీద, ఇంటి పెరట్లో పెట్టుకున్న చెట్లకు ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించలేదు. దానిని పరిశీలిస్తామని చెప్పాం. అదే విధంగా దెబ్బతిన్న చెట్ల స్థానంలో కొత్త మొక్కలు పెంచేందుకు గాను మొక్కలను కూడ పంపిణీ చెయడం జరుగుతున్నది. అయితే అధ్యక్షా, ఈనాడు అన్నిటి కంటే ముఖ్యమైనది - రైతు సోదరులకు నిజమైన సహాయం అందాలంటే గౌరవ సభ్యులు సహాయం చేయాలని మనవి చేస్తున్నాను. ఈనాడు మన రాష్ట్రంలోని రైతులు సాంప్రదాయక వ్యవసాయ పద్ధతులను విడనాడి, ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయాలని రైతులకు చెప్పవలసిన అవసరం ఉంది. దానిని గురించి రైతులకు సరైన శిక్షణ యివ్వాలి. సూచనల 3.00 యివ్వాల్సిన అవసరం వుంది. గౌరవ సభ్యులు చెప్పారు. అగ్రికల్చర్ ఆఫీసర్సు కనబడటంలేదని మండల కేంద్రాలలో వుండటం లేదంటున్నారు. నేను ఒప్పుకుంటా: అగ్రికల్చర్ ఆఫీసర్సు పోస్టులు కూడా ఖాళీగా వున్నాయి. దీనికి అంగీకరిస్తాను. గౌరవ సభ్యులకుతెలుసు వారి వారి మండలాల్లో అగ్రికల్చర్ కొత్త భవనాలకు ఆఫీసులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకున్నారు. ప్రతి మండల కేంద్రంలో ఒక అగ్రికల్చర్ ఆఫీసును కట్టి, ఆఫీసరు వుండే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. అంతేకాకుండా, కోట్లాది రూపాయలు పరిశోధనలో ఖర్చు పెట్టి ఎక్స్‌టెన్షనులో రైతులకు పరిశోధన అందించే విధంగా ప్రతేకంగా, ఈరోజు వరకూ భారతదేశం అంతటా నిర్లక్ష్యం చేస్తే, మొట్ట మొదటిసారిగా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రాం పటిష్టం చేయడం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఈనాడు ముందు రైతాంగంలో ఒక రకమైన ఆలోచన రావడానికి కర్షక విజ్ఞాన వేదికల ద్వారా, 11 లక్షల రైతు కుటుంబాలు వుండగా, ఒక లక్ష కుటుంబాలకు పాంప్లెట్సు ద్వారా ఏ

జిల్లాలో ఏ పంట చేసుకోవాలో, ఎంత ఆదాయం వస్తుందో, ఏ విధానం అవలంభించాలో, ఎంత పెట్టుబడి పెట్టాలో వివరిస్తూ పాంప్లెట్సు యివ్వడం జరిగింది. అంతేకాకుండా 10 లక్షల రైతులు ఈ కర్షక విజ్ఞాన వేదికలో అటెండు అయినారు. నేను తమ ద్వారా మనవి చేసేది, ఈ కర్షక విజ్ఞాన వేదికల ద్వారా ఒక్క రోజులో మార్పు రాదు. దానిని ఫాలో అప్ చేయాలి. అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీస్‌లో రైతులకు శిక్షణ యివ్వడం జరిగింది. (అగ్రికల్చర్ యూనివర్సిటీ....

(కాంగ్రెసు, వామ పక్షాల గౌరవ సభ్యులు పలువురు లేచి అందరూ ఒక్కసారిగా మాట్లాడటానికి ప్రయత్నించారు.)

కిసాన్ మేళాస్ ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా ఈ సంవత్సరం ఆన్‌ఫాం ఎక్స్‌టెన్షన్....

(అంతరాయం)

మీరు చెబుతున్నట్లు అప్పులన్నీ మాఫీ చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. రైతులకు సర్యైన శిక్షణ యివ్వాలి. రైతులు కోరేది, సకాలంలో కలిగిన విత్తనాలు, ఎరువులు, ఏ రకమైన పంట వేయాలో ఈ విధమైన అంశాల గురించి చెబుతూ వుంటే వినే ఓపిక కూడా లేకుండా అప్పులు మాఫీ చేయాలంటూ పదే పదే అడగడం సమంజసం కాదు.

ఈనాడు రైతాంగం అందరూ క్రిమిసంహారక మందుల కోసం ప్రతి గ్రామంలో ఆదర్శప్రాయమైన రైతులను, ఆదర్శ కమతాలను ఎంపిక చేసి, వ్యవసాయ సిబ్బంది, శాస్త్రజ్ఞులు 10 రోజులకొకసారి ఆయా గ్రామాలకు వెళ్లి చుట్టు ప్రక్కల రైతులందరినీ పిలిపించి, అందరికీ సూచనలు, సలహాలు యిచ్చి, వ్యవసాయ విధానాలలో యాజమాన్యం చేసుకుంటూ, రైతాంగాన్ని ఆదుకోవాలని, ఈ రాష్ట్ర ప్రభుత్వం ఈ ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామును విస్తృతం చేయాలనే కార్యక్రమం చేపట్టింది. ఈనాడు విత్తనాల గురించి చెప్పారు. ఒకటే తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం రాకముందు వరివంగడాలు కేవలం 10 శాతం మాత్రమే సరఫరా అయ్యాయి. ఈ ప్రభుత్వం వచ్చేక ఆ విత్తనాలను 40 శాతం చేసింది. జెనెటిక్ ప్యూరిటీ కోసం 3 సంవత్సరాలకొకసారి విత్తనాలు మార్చేడి అవసరమని చెప్పడం జరిగింది. దీనికోసం 40 శాతం ప్రభుత్వం సహాయం అందిస్తోంది.

ఈనాడు ట్రాన్స్‌ఫార్మర్ల గురించి కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్తు 13 గంటలు కావాలన్నారు. నేను ఒకటే తమ ద్వారా కోరుతున్నాను. 18 గంటలన్నారు.

అనుమతి గురించి.

(అంతరాయం)

అధ్యక్షా, పవర్ సప్లయి వల్ల రైతాంగం నష్టపోకూడదన్న ఉద్దేశంతో ముందు చూపుతో రైతులకు స్పష్టంగా చెప్పడం జరిగింది – 9 గంటలు విద్యుత్తు సరఫరా చేస్తున్నామని. అనుకున్న ప్రకారం ఈనాడు రైతాంగానికి ఏది ఏమైనా సరే 9 గంటలు సరఫరా చేయడం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం 6,400 వరకూ త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను, 5,600 సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లనూ సమకూర్చడం జరిగింది. ఒకటే చెప్పదలుచుకున్నాను. కేంద్రంలో కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు రైతులకు మొసలి కన్నీరు కారుస్తూ ఎరువుల ధరలు తగ్గించమని, కాంప్లెక్సు ఎరువుల ధరలు పెరిగిపోయాయని, రైతులు నష్టపోతున్నారని, భూమి చౌడు అయిపోతోందని, రైతులు యూరియా ఎక్కువ వాడుతున్నారని, భూమి చౌడు అయినందు వల్ల దిగుబడి తగ్గిపోతోందని ఆనాడు పి.వి. నరసింహారావు గారికి చెప్పినా, చెవిటివాడికి శంఖు ఊదినట్లు పట్టించుకోలేదు. తర్వాత యునైటెడ్ ఫ్రంటు వచ్చాక రైతులకు కాంప్లెక్సు ఎరువుల ధరలు తగ్గించడం జరిగింది.

(అంతరాయం)

అప్పుల గురించి చెబుతున్నాను కూర్చోండి. ఋణాల గురించి చెబుతాను. పెద్దలు రాజేశ్వరరావుగారు రూరల్ ఇండెటెడ్ యాక్టు గురించి చెప్పారు. అగ్రికల్చర్ ఇండెటెడ్ యాక్టు గురించి చెప్పారు. అగ్రికల్చర్ రూరల్ ఇండెటెడ్ యాక్టు గురించి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏరకంగా అమలు చేయాలో ఆలోచించి, ఎట్లాగైనా రైతాంగాన్ని ఋణ సదుపాయం విషయంలో అన్ని వర్గాలను సంప్రదించేక ఈ అగ్రికల్చర్ రూరల్ ఇండెటెడ్ యాక్టు అమలు చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది.

(శ్రీ టి. జీవన్‌రెడ్డి, శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్, శ్రీ ఇ. ప్రతాపరెడ్డి స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి గట్టిగా మాట్లాడటానికి ప్రయత్నించారు.)

రైతాంగాన్ని ఆదుకోడానికి అన్ని చర్యలూ తీసుకుంటూ వుంటే, ఈ ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి ఆలోచించే ప్రయత్నం చేయకుండా వక్రీకరించి రాజకీయ లబ్ధితో చేయడం దురదృష్టకరం.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, సుదీర్ఘమైన సమాధానం చెప్పారు. సంతోషమే కాని, సమాధానం ఏ సబ్జెక్టుపైన ఈనాడు ప్రత్యేకంగా చర్చ జరిగిందో ఈ అప్పుల నివారణ, అప్పుల నిరోధక చట్టం, వడ్డీల మాఫీ అంటే ప్రైవేటు అప్పులని నా భావం. కోఆపరేటివ్‌వి కాదు.

3.10 మ. ప్రైవేటు అప్పు నివారణ యాక్టు రద్దు కొరకు చట్టం లేదు. దాని గురించి సమాధానం చెప్పండి. మంత్రిగారికి తెలియంది కాదు. ముఖ్యమంత్రి గారితో బి.ఏ.సి.లో కూడా చర్చించాము. మొన్న 18న చర్చ జరిగింది. ఈ రోజు 23 న చర్చ జరుగుతోంది అంటే వ్యాపారస్థుల దోపిడీకి రైతులు గురవుతున్నారు. ఆ చక్రవడ్డీల కారణంగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. ఇంకా చేసుకోబోతున్నారు. బాధ పడుతున్నారు. వారికి సమాధానం చెప్పడానికి వారికి సంతృప్తి కలగాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక తక్షణ చర్య తీసుకోవాలి. వడ్డీ రద్దు చేస్తారా అసలు కంటే మించి వడ్డీ వుంటే రద్దు చేస్తారా? ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల చట్టాన్ని క్రమబద్ధీకరిస్తారా? కవాలంటే సమయం తీసుకొని చెప్పండి. చట్టాన్ని ఆమోదిస్తామని చెప్పారు. ఇదివరకే చట్టం వుంది. అది ల్యాప్స్ అవుతుంది. దానిని పునరుద్ధరించండి. ఈ రెండు మూడు సమస్యలు పరిష్కరించి రైతులకు ఉపశమనం కలిగించండి. ఇది రాష్ట్ర ప్రభుత్వం చెప్పాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పటికి 300 మంది రైతులు ఆత్మహత్యలకు గురయ్యారు. కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు, పురుగుల మందులు గురించి చెప్పారు. మంత్రిగారు ఏమంటారంటే ఏ షాపులో తీసుకొంటారో అక్కడ బిల్లు తీసుకోమని అంటారు. ప్రభుత్వం ఏమి చేస్తుంది. కల్తీ మందులు వాడినందున గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ప్రభుత్వమే చెబుతోంది. మరి ఎందుకు పట్టించుకోవడంలేదు. అప్పుల బాధతో చనిపోతున్నారు. కాబట్టి అప్పుల మాఫీ చేయాలని కోరుతున్నాము. దీని విషయంలో ఏమి పట్టించుకొంటున్నారు? 200 మంది ఆత్మహత్యలకు గురయితే ఎక్స్‌గ్రేషియా గురించి చెప్పలేదు. రెండు మూడు రోజుల క్రితం కృష్ణమ నాయుడు బోర్‌వెల్స్ సెంట్రల్ స్కీమును ప్యాడీ రైతులకు కూడా ఇంప్లిమెంట్ చేయించాలని చెబితే, మేము చెబితే గాని మీరు పెట్టరా? మీకు చేతకాదు అని మనవి చేస్తున్నాను. రైతుల విషయంలో తెలుగుదేశం ప్రభుత్వానికి శ్రద్ధ లేదు. ఉదాహరణకు చంద్రబాబు నాయుడుగారు దీనికి జవాబు చెప్పకుండా తప్పించుకొని వెళ్ళారని చెబుతున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి రైతుల పట్ల శ్రద్ధ లేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకొంటుంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఏమి చేస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. ఋణాలు మాఫీ చేయించి రైతులను రక్షించండి. దేశానికి అన్నపూర్ణ వంటి రైతులను మర్చిపోతున్నారు. మంత్రిగారు సోది చెప్పకుండా ధైర్యంగా జవాబు చెప్పాలని కోరుతున్నాను. తప్పించుకొనే ప్రయత్నం చేయవద్దు. ముఖ్యమంత్రిగారు తప్పించుకొన్నారు. మీరు కూడా ఆ పని చేయవద్దు. మేము డిమాండ్ చేసేది అప్పులు మాఫీ చేయించి, రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి. కల్తీ ఎరువులు, మందులు, విత్తనాలు అమ్మేవారి లైసెన్సులు ఎందుకు క్యాన్సిల్ చేయలేదు. కల్తీ మందులు అమ్మేవారికి, ప్రభుత్వానికి సంబంధం ఉందని మనవి చేస్తున్నాను. అప్పులు మాఫీ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య:- అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రిగారు చాలా ప్రయాసపడి సుదీర్ఘమయిన సమాధానం చెప్పారు. ఇది డిమాండ్స్‌పైన చెప్పిన సమాధానంగా ఉంది తప్ప చర్చలో మేము ప్రధానంగా కోరిన 1, 2, 3 సమస్యల పైన వారు ఎటువంటి అభిప్రాయాన్ని చెప్పలేదు. ఎటువంటి నిర్ణయం చెప్పలేదు. రాష్ట్రంలో రైతాంగం సమస్య చాలా తీవ్రంగా ఉంది. ఆత్మహత్యలు చేసుకొని 300 మంది చనిపోతే దానికి ప్రధాన కారణం అప్పుభారం అని చెబుతున్నారు. ప్రభుత్వం ఏమి చేస్తుందో చెప్పాలి. అప్పులు రద్దు చేయాలని చెప్పాము. ప్రైవేటు డెట్స్ రిలీఫ్ అడిగాము. ప్రైవేటు వడ్డీ వ్యాపారులను నియంత్రణ చేసే చట్టం ఇది వరకు ఉంది. ఎక్స్‌పైర్ అయిన ఆ చట్టాన్ని రివైవ్ చేయాలని కోరుతున్నాను. ఇనిస్టిట్యూషనల్ డెట్స్ 20 శాతం, 80 శాతం ప్రైవేటు వారి నుండి తెచ్చుకొంటుంటే వడ్డీ రు. 3 నుండి 10 వరకు 10 నుండి 15 వరకు వుంది. రాష్ట్రంలో చిన్నకారు, సన్నకారు రైతులు వ్యవసాయం చేసుకొనే అనుకూల పరిస్థితులు కల్పించి వడ్డీ విషయంలో ఏమి చేస్తారు. యాక్టు తెస్తారా లేదా? అప్పులు రద్దు చేస్తారా లేదా? అని అడిగితే చెప్పరు. కల్తీ ఎరువుల మీద మందుల మీద మేము చర్యలు తీసుకొన్నాము అని అంటారు తప్ప ఒక్కరిని జైలులో పెట్టారా? ఎవరినీ జైలులో పెట్టలేదు. రైతులను మాత్రం పెడుతున్నారు. అటువంటి వాళ్లను పెట్టండి అని అడిగితే వీళ్లను పెడుతున్నారు. రైతులను కొల్లగొట్టే వ్యాపారులను వదిలి పెడుతున్నారు. మేము అడిగిన వాటికి సమాధానాలు చెప్పండి. సంతృప్తికరంగా లేకపోతే ప్రొటెస్టు చేయడం తప్ప మరొక మార్గం లేదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల వద్ద రైతులు రుణాలు తీసుకొని పెద్ద మొత్తాలలో వడ్డీ కట్టలేక ఆత్మహత్యలు చేసుకొన్నారని చెబుతున్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల క్రమబద్ధీకరణ చట్టాన్ని పునరుద్ధరించి వడ్డీ తగ్గించడానికి, మాఫీ చేయడానికి చట్టం తేవాలని కోరుతున్నాను. ఈ సమావేశంలోనే దీనిని చేస్తే బాగుంటుంది. మంత్రివర్యులు పదే పదే చెబుతున్నారు. వడ్డీ మాఫీకి ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఏమిటి? కల్తీ మందులు, విత్తనాలు, ఎరువుల వలన రైతులు నష్టపోతున్నారు. మనకు ఆగ్రో కెమికల్ యూనిట్ ఉంది. ఖమ్మంలో ఒకటి, కర్నూలులో ఒకటి వున్నాయి. ఆ యూనిట్లను తెరవాలని కోరుతున్నాను. 40 లక్షల లీటర్ల రసాయనిక పదార్థం అక్కడ తయారు చేసేవారు. దానిని గురించి ప్రభుత్వం ఏమీ చెప్పదు. అది ప్రైవేటు వారికి అమ్ముతున్నాము అంటే ప్రభుత్వం చిత్తశుద్ధి అర్థం అవుతోంది. ఆ యూనిట్లను తెరిపించడానికి ప్రభుత్వం తీసుకొన్నా చర్యలు ఏమిటి? రైతులను ఆదుకోవడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. మనకు మంచి మీడియా ఉంది. మనం అసెంబ్లీలో మాట్లాడే ప్రతి విషయం టెలికాస్టు చేస్తున్నారు. దూరదర్శన్ ఉంది. రైతులకు ఆధునిక వ్యవసాయంపై ఉదయం ఒక గంట, సాయంత్రం ఒక గంట ఎడ్యుకేట్ చేయడానికి ప్రభుత్వానికి....

ఛైర్మన్:- అది వుంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- రైతుల గురించి ప్రకటనలు ఇస్తారు. రైతులను ఎడ్యుకేట్ చేసే విధంగా ఏ సమయంలో ఏ పంట వేయాలి ఏ రకంగా పనిచేయాలనే దాని మీద రైతులకు ప్రత్యేక సూచనలు ఇవ్వడానికి దూరదర్శన్‌ను ఉపయోగించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరాలని అడుగుతున్నాను.

3.20 శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, ఈ రోజు రైతులు చేస్తున్న మ. బంద్‌కు తమరు స్పందించి అవకాశం ఇచ్చారు. అందుకు తమకు నా ధన్యవాదాలు. ఇప్పుడు సమయం 3.30 అయింది. ఇప్పటి వరకూ అందరూ ఏకాభిప్రాయంతో చెప్పింది ఒక్కటే. రైతులు ఎక్కువ వడ్డీలకు అప్పులు తీసుకుని తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయం మీద ప్రభుత్వం స్పందించాలని ప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్ష సభ్యులందరూ తీర్మానం చేశారు. ప్రభుత్వం నుండి దానిప్పైన స్పందన రాలేదు. గౌరవనీయులైన శాసన సభా వ్యవహారాల మంత్రిగారు పొద్దున నుండి మాట్లాడారు. పోయినసారి చెప్పిందే చెప్పారు అని వారు చెప్పారు. అదే విధంగా గౌరవనీయులైన వ్యవసాయ శాఖామంత్రిగారు కూడా చెప్పిందే చెప్పారు. దానికి సమాధానం ఏమీ లేదు.

(అంతరాయం)

ఈ రోజు సభలో ఏకపక్షంగా అందరూ ప్రతిపాదించిన అంశం, రైతుల రుణాలను మాఫీ చేస్తారా లేదా? అధికశాతం ప్రైవేటు వడ్డీ వ్యాపారులు రైతులను జలగలలాగ పీల్చి పిప్పి చేస్తున్నారు. దీనిని నియంత్రించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందా లేదా? గతంలో నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్‌లో వి.పి. సింగ్ ప్రధాన మంత్రిగా వున్నప్పుడు ఎన్.టి. రామారావుగారు చొరవ తీసుకుని, అప్పుడు ఆయన ముఖ్యమంత్రి కూడా కాకపోయినా, చిన్న, సన్నకారు రైతుల రుణాలను మాఫీ చేయించలేదా? ఈ నాడు ముఖ్యమంత్రిగారు బి.జె.పి.లో కీలక పాత్ర వహిస్తున్నారంటున్నారు. రుణాలను మాఫీ చేయడానికి ముఖ్యమంత్రిగారు చిన్న, సన్నకారు రైతుల రుణాలను మాఫీ చేయించడానికి ఢిల్లీకి ఒక్క రోజు ప్రయాణం చాలు. రుణాలను మాఫీ చేయించేందుకు ముఖ్యమంత్రిగారు తప్పక ప్రయత్నించాలి.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి:- సర్. రాష్ట్రంలో రైతులకు సంబంధించిన రుణాల విషయంలో ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్స్ ఇంతవరకు ఎంత రావలసి వుంది? రైతులకు అప్పు ఇచ్చింది ఎంత? ఇండివిడ్యువల్ ఫైనాన్స్ ఇచ్చింది ప్రభుత్వం దగ్గర లెక్కలు వున్నాయా? అగ్రికల్చర్ రిలీఫ్ ఇండెటెడ్‌నెస్ యాక్ట్ ఇంతకు ముందు లాప్స్ అయిన దానిని రివైవ్ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా? ఒకవేళ చేసేటట్లయితే ఇతర రాష్ట్రాలలో వున్న పరిస్థితి ఏమిటి? పంజాబు వంటి రాష్ట్రాలలో రైతాంగం ఎటువంటి పరిస్థితులను

ఎదుర్కొంటున్నారో చెప్పారు. వాటితో పోల్చినప్పుడు మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు ఎటువంటి పరిస్థితి వుంది?

(కాంగ్రెసు సభ్యుల నుండి అంతరాయం)

అన్ని పార్టీలకు బయట ప్రభుత్వాలున్నాయి. అక్కడ ఏమైందో ఇక్కడ మాట్లాడాలి.

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, దురదృష్టం ఏమిటంటే పెద్దలు రాజేశ్వర రావుగారి లాంటివారు కూడా నేను ఆఖరులో చెప్పింది చెప్పలేదని అన్నారు. అగ్రికల్చర్ రూరల్ ఇన్‌డెటెడ్‌నెస్ యాక్ట్ గురించి నేను స్పష్టంగా చెప్పడం జరిగింది. మీరు చూడండి టేపు వింటే తెలుస్తుంది. My last sentence eneded with it.

ఈ అగ్రికల్చర్ రూరల్ ఇన్‌డెటెడ్‌నెస్ యాక్ట్ గురించి మా మిత్రులు చాలా ఆవేదన చెందుతున్నారు. దాని గురించి ఎందుకు చెప్పలేదని అంటున్నారు. నేను ఈ సభకు విధిలేని పరిస్థితులలో చెప్పదలచుకున్నాను. 1989లో ఇది లాప్స్ అయింది. ఆనాడు ప్రభుత్వంలోకి వచ్చింది కాంగ్రెసు వారే. జనార్దన రెడ్డి గారు క్యాబినెట్‌లో వున్నారు. లక్ష్మీనారాయణ గారు వున్నారో లేదో నాకు తెలియదు. ఈనాడు రివ్యూ చేయడానికి కనీసం ప్రయత్నం చెయ్యలేదు. కాని ఈనాడు పవర్ టారిఫ్ రద్దు చేయండి. అప్పులను మాఫ్ చేయండని అన్నారు. ఆనాడు, గౌరవ సభ్యులు లక్ష్మీ పార్వతిగారు చెప్పినట్లుగా

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారి అంతరాయం)

రికార్డులు వున్నాయి. చూడండి. రాజేశ్వరరావుగారు చెబుతారు. ఎప్పుడు లాప్స్ అయింది అనేది మీకు తెలియకపోతే, యాక్ట్ ప్రక్కనే వుంది. సర్, లక్ష్మీ పార్వతిగారు చెప్పినట్లు ఆనాడు వి.పి. సింగ్ గారి ప్రభుత్వం వున్నప్పుడు, దేవిలాల్ ఉప ప్రధానిగా వున్నప్పుడు అన్న ఎన్.టి. రామారావుగారు రు. 10,000/- లోపు వున్న రుణాలను మాఫీ చేయిస్తే, మొత్తం దేశ ఆర్థిక విధానాన్ని అస్తవ్యస్తం చేసింది ఈ కాంగ్రెసు పార్టీయే అనేది చెబుతున్నాను. ఈనాడు రుణాలను మాఫీ చేయమని అడిగే హక్కు మీకు ఎక్కడిదని అడుగుతున్నాను.

(కాంగ్రెసు సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

ఒక రాష్ట్రంలో ఒక పాలసీ. జాతీయ పార్టీ అని చెప్పుకుంటున్నారు. జాతీయ పార్టీ అంటే, వారికి పాలసీ లేదా అని అడుగుతున్నాను. ఒక రాష్ట్రంలో ఒక విధానం, ఇంకొక రాష్ట్రంలో ఇంకొక విధానం. ఈ రూరల్ ఇన్‌డెటెడ్‌నెస్ యాక్ట్ గురించి మా ప్రభుత్వం ఏమైనా సరే రివ్యూ చెయడానికి చాలా పట్టుదలగా వుంది. కాని దానికి ప్రత్యామ్నాయమైన ఏర్పాట్లు చేయాలి. ఎందుకంటే, రైతాంగానికి నూటికి నూరు శాతం

ప్రత్యామ్నాయ ఫైనాన్స్ ఏర్పాటు చేయకపోతే చాలా ఇబ్బంది అవుతుంది. ఈనాడు వున్న క్రెడిట్ విధానంలో 20 శాతం మాత్రమే కోఆపరేటివ్ బ్యాంకులు జాతీయ బ్యాంకుల కల్పిస్తున్నవి. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే వరకు ఏ రకమైన ఏర్పాటు చేయాలి. రైతులకు ఈ యాక్టు వల్ల మరెంత నష్టం జరగకూడదు. ప్రమాదం కలగకూడదు అప్పు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడ కూడదు. ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలనే దృక్పథంతో ప్రభుత్వం పని చేస్తోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ప్రతిపక్ష నాయకులందరితో చెప్పడం జరిగింది. అన్ని విధానాలనూ ఆలోచన చేసి ఈ యాక్ట్‌ను రివ్యూ చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందని స్పష్టంగా చెప్పడం జరిగింది.

మిత్రులు జనార్ధన్ రెడ్డిగారు నేను చెప్పింది ఏమీ వినకుండా మళ్ళీ అవే వివరాలను కావాలని కోరుకుంటూ వారు చెప్పారు. ముద్దు కృష్ణమ నాయుడుగారు ఏదో తీర్మానం ప్రతిపాదించానని చెబితే, నేను ఇందుకు స్పష్టంగా చెప్పాను. ముఖ్యమంత్రిగారు ఇప్పటికే ప్రధానమంత్రిగారితో మాట్లాడడం జరిగింది. రేపు రిజల్యూషన్ పెట్టడం జరుగుతుందని చెబితే.....

(తీవ్ర అంతరాయం)

కనీసం వినండి. కనీసం మేము చెప్పేది వినడానికి కూడా ఓపిక లేకుండా ఏదో విమర్శ చేయడానికి మాట్లాడతారు. నేను బాధ పడదలచుకోలేదు. టి.వి.ల ద్వారా రైతాంగం వారి యొక్క విధానాన్ని చూస్తున్నారు. ఇక పోతే ఈనాడు బాల్‌రెడ్డి గారు చెప్పారు. సూచనలు ఇవ్వాలి రైతులకు, ఏ విధమైన వ్యవసాయం చేపట్టాలని. నేను ఈ విషయంపైన కూడా చాలా స్పష్టంగా చెప్పాను. ఇంద్రారెడ్డి గారు పంజాబు రాష్ట్రంలో గుజ్రాల్ గారు రు. 10,000/- రుణాలు మాఫీ చేసారని చెప్పారు. వారు ఆ వివరాలను పంపిస్తే బాగుంటుంది. పంజాబుకు ఇచ్చినప్పుడు మన రాష్ట్రానికి కూడా ఆ విధంగా ఇవ్వమని అడగవచ్చు.

(సభ్యులు సర్వశ్రీ ఇ. ప్రతాపరెడ్డి, ఎం. కోదండ రెడ్డి, గాదె వెంకట రెడ్డి, టి. జీవన్ రెడ్డి, ఎన్. నరసింహా రెడ్డి, ఎం.ఎ. గఫూర్, డి. రాజగోపాల్, ఎస్. సాంబయ్య, ఎస్. వెంకట వీరయ్య, డి.ఎస్. రెడ్యనాయక్ స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు.)

Chairman:- It is very bad, please go back to your seats.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- అధ్యక్షా, రైతుల యొక్క రుణ విమోచన గురించి, ఆత్మహత్యల గురించి 5, 6 గంటల సుదీర్ఘమైన చర్చ తరువాత కూడా ప్రభుత్వం ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఏ రకమైన వాగ్దానాన్ని చేయకుండా వుండడానికి నిరసనగా మేము సభ నుండి వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.కు చెందిన సభ్యులు వాకౌట్ చేసారు.)

3.30 శ్రీ పి. రామయ్య:- ఇంత సుదీర్ఘమయిన చర్చ తరువాత కూడా పేద, మ. సన్నకారు రైతుల ప్రభుత్వ, ప్రైవేట్ అప్పులను మాఫీ చేయాలని, కోరినా ప్రభుత్వం ఆ విషయంలో ఎటువంటి ఆలోచన చేయలేదు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారులను నియంత్రించాలంటే ప్రభుత్వం అందుకు ఎటువంటి సుముఖత చూపడం లేదు. వారిని ఉద్దేశించి ఎటువంటి మాట చెప్పడం లేదు. రైతులను అరెస్టు చేస్తున్నారు. రైతాంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మా పార్టీ వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ.(యం.) కి చెందిన గౌరవ శాసన సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, వాదోపవాదాలు అన్నీ విన్నారు. ప్రతిపక్ష సభ్యులందరూ ప్రస్తావించారు. ప్రధానమయిన ఈ అంశం మీద ప్రభుత్వం చొరవ తీసుకోవలసిన అవసరం ఉంది. వ్యవసాయ శాఖా మాత్యులు ఎన్.టి. రామారావుగారిని పొగిడారు. ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకుంటే వారిని మేము కూడ పొగిడేవారము. ఈనాడు రైతులు ఎందుకు ఆత్మహత్యలు చేసుకుంటున్నారనేది ప్రధానమయిన విషయం. విపరీతమయిన వడ్డీతో అప్పులపాలయి అది చెల్లించకుండా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అందుకు ప్రభుత్వం వెంటనే స్పందించి తగు చర్య తీసుకుంటామని చెబితే మేము అంతా అప్రిషియేట్ చేసే వారము. సుదీర్ఘమయిన ఈ చర్చ తరువాత ఏ చొరవ తీసుకోకుండా సభను తప్పుదోవ పట్టించే పరిస్థితి వచ్చింది. రైతుల ఆత్మహత్యలకు ప్రభుత్వం స్పందించకుండా ఏకపక్ష నిర్ణయంతో ఉండడం పట్ల దానికి నిరసన తెలుపుతూ మేము ప్రొటెస్టు చేస్తూ వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి, ఎన్.టి.ఆర్. తెలుగుదేశం పార్టీ సభ్యురాలు వాకౌట్ చేశారు.)

(అంతరాయం)

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సూచన...

ఛైర్మన్:- క్లారిఫికేషనా లేక ప్రొటెస్టా?

(అంతరాయం)

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):-వాట్ కెన్ యుడూ?

ఛైర్మన్:- వెంకటరెడ్డిగారూ, యూహేవ్ టు కంట్రోల్ యువర్ సెల్ఫ్

శ్రీ గాదె వెంకటరెడ్డి:– ఈజ్ ఇట్ యువర్ ప్రాపర్టీ?

శ్రీ ఎం. కోదండరెడ్డి:– ఒక మాట వినండి. తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఈ రైతుల విషయంలో....

(అంతరాయం)

ఓపికతో వినమనండి...

శ్రీ గాదె వెంకటరెడ్డి:– మాకు మాట్లాడడానికి సమయం ఇవ్వరా?

శ్రీ ఎం. కోదండరెడ్డి:– నేను తమ ద్వారా రిక్వెస్టు చేస్తున్నాను. ఏదో

(అంతరాయం)

ఏదో రాజకీయం చేసుకోడానికి కాదు. భారతీయ జనతా పార్టీ, తెలుగుదేశం పార్టీ మినహా అన్ని రాజకీయ రైతు సంఘాలు ఈనెల 9వ తేదీన తీర్మానం చేయడం జరిగింది రైతు సమస్యల విషయంలో తీర్మానం చేసి సదరు కాపీని పదవ తేదీన ముఖ్యమంత్రి గారి ఇంటికి తీసుకువెళ్ళి ఆ విజ్ఞాపనా పత్రాన్ని అందచేశాము. వారితో 15 నిమిషాలు మాట్లాడిన తరువాత వారు అభయమిచ్చారు. 14 డిమాండ్స్ ఇచ్చాము. అందులో ప్రధానంగా ప్రైవేటు, ప్రభుత్వ అప్పుల విషయం, ఎక్స్‌గ్రేషియా మొదలయినవి ఈ 14 డిమాండ్స్‌లో ఉన్నాయి. ఈ రెండు, మూడు విషయాలకు సంబంధించి వారు వాగ్దానం చేశారు. అది ఈ సందర్భంగా నేను వ్యవసాయశాఖా మంత్రికి గుర్తుకు తెస్తున్నాను. తప్పకుండా దీనిని పరిష్కరించి ఈ శాసన సభలోనే పరిష్కారం చేస్తానని అన్నారు. ఆనాడు ఇంకొక మాట కూడా అన్నాము. 23వ తేదీలోపు మేము ఇచ్చిన డిమాండ్స్‌కి పరిష్కారం చేయనట్లయితే, బంద్‌కి కాల్ ఇచ్చే పరిస్థితి ఉందని చెప్పాము. తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. కేంద్రానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. కాబట్టి మాకు బాధ్యత ఉంది కాబట్టి మేము ప్రధానమంత్రిని కలిసాము. వారు కూడా వాగ్దానం చేసి, అగ్రికల్చర్ మినిస్టర్‌ని రాష్ట్రానికి పంపించి సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నిస్తామని అన్నారు. దురదృష్టం ఏమిటంటే ఇక్కడ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం, అక్కడ కేంద్రంలో ఉన్న ప్రభుత్వం ఈనాడు బంద్‌కి పిలుపును ఇచ్చేవరకు కూడా ఏమీ చేయలేదు. రైతులు నష్టపోయి, అరెస్టు అయ్యే వరకు కూడా రెండు ప్రభుత్వాలు ఏమీ చేయలేదు. ఇక్కడ నుండి స్పష్టమయిన సమాధానం రాలేదు. వ్యవసాయ శాఖామాత్యులు సమాధానం చెప్పకపోగా.....

(అంతరాయం)

ముఖ్యమంత్రికి 10వ తేదీన మెమోరాండం ఇచ్చిన తరువాత వారు క్యాబినెట్ మినిస్టర్స్‌తో

(అంతరాయం)

రైతులకు సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. 10వ తేదీన మెమోరాండం ఇచ్చిన తరువాత, అగ్రికల్చర్ మినిస్టర్‌తోనో, ఫైనాన్సు మినిస్టర్‌తోనో లేదా మరొక మినిస్టర్‌తోనో మాట్లాడితే సమస్య పరిష్కారం అవుతుందని అనుకొన్నాము. ఈరోజు

ఇంత బాధ్యతారహితంగా సమాధానం చెప్పి ఈ శాసన సభని ఒక రాజకీయ ప్లాట్‌ఫార్మ్‌గా ఉపయోగించుకోవడం దురదృష్టకరం. విద్యాధరరావుగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. పూర్తిగా తప్పుడు ఆలోచనతో అర్థం లేకుండా, అవగాహన లేకుండా చేశారు. ఈ అవకాశాన్ని రాజకీయంగా వాడుకున్నారు తప్ప రైతుల సమస్యలు పరిష్కారం చేయడానికి ఏ మాత్రం చిత్తశుద్ధిని చూపలేదని తమ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యుల నుండి యూరియా కుంభకోణం యూరియా కుంభకోణం అని నినాదాలు)

శ్రీ వి. జనార్ధనరెడ్డి:- ఎలకలు, నల్లుల మందు అని ఎందుకు అంటారు? మీ కుంభకోణాలు తక్కువ ఉన్నాయా? ఎవరి దగ్గర ఏమి ఉందో సి.బి.ఐ. ఎంక్వయిర్ చేయమనండి సిద్ధంగా ఉన్నాము.

(అంతరాయం)

దేనికయినా సిద్ధంగా ఉన్నాము. ఏ ఎంక్వయిర్ అయినా చెయమనండి. ఈనాడు ఉదయం మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రతి రైతులు 300 మంది ఆత్మహత్యలకు పాల్పడినారు. వీటిని సర్కారు హత్యలు, చంద్రబాబునాయుడి హత్యలు అని చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వం ఇన్ని జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. దీనికి ఏదయినా సమాధానం చెబుతారేమో, రైతులకు న్యాయం చేస్తారేమో అంటే ముఖ్యమంత్రిగారు తప్పించుకొని వెళ్ళిపోవడం జరిగింది.

3.40 వ్యవసాయశాఖ మంత్రి అన్నీ సత్యదూరమైన మాటలు చెప్పడం జరిగింది.
మ. రైతులు అప్పుల బాధలకు గురై ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. రైతులు వారి పిల్లలను స్కూల్స్‌కి పంపించలేక పోతున్నారు. రైతుల విషయమై రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధవహించి ఆలోచించడం లేదు. రైతుల ఆత్మహత్యలకు ప్రధాన కారణమైన కల్తీ ఎరువులు, విత్తనాలు అమ్మిన వారితో ప్రభుత్వానికి సంబంధాలు ఉన్నాయి. అందుకనే ఎవర్నీ ఇంత వరకు అరెస్టు చేయలేదు. వారిని జైళ్ళలో పెట్టలేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రైతులపై ఎటువంటి దయాదాక్షిణ్యాలు లేవు. రైతుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి లేదు. ఇన్ని గంటల సేపు ఇక్కడ చర్చించినా ప్రభుత్వం దగ్గర నుండి స్పష్టమైన సమాధానం రాలేదు. సభలో ముఖ్యమంత్రి గారు సమాధానం ఇవ్వనందుకు, మంత్రి గారు అవాస్తవాలు, అబద్ధాలు చెప్పినందుకు నిరసనగా మా పార్టీ వాకౌట్ చేస్తోంది.

(కాంగ్రెస్ శాసన సభ్యులు వాకౌట్ చేశారు.)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, మా పార్టీ పేరుని ఇందాకన కొంత మంది సభ్యులు ప్రస్తావించారు; మాపార్టీ పరంగా కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిని 13వ తేదీన కలవడం జరిగింది; రాష్ట్ర రైతాంగం కరువు కాటకాలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారనీ కేంద్రం నుండి ఆర్థిక సహాయాన్ని అందజేయమని కోరాము; వారిని (వ్యవసాయ శాఖ మంత్రి) రాష్ట్రానికి ఆహ్వానించడం కూడా జరిగింది; ఆయన అనివార్య కారణాల వల్ల రాలేదో ఏమో; కాంగ్రెస్, కమ్యూనిస్టు నాయకులు మాట్లాడుతూ బి.జె.పి. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడలేదని అన్నారు; మేము వారి (తెలుగుదేశం) వెంట ఉన్నామని చెప్పడం లేదు; రైతుల బాధని కేంద్ర ప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వానికి నిరంతరం తెలియజేస్తున్నాము. గతంలో వి.పి. సింగ్ గారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు రైతుల ఋణాలను రూ. 10 వేల వరకు మాఫీ చేయించాము.

(అంతరాయం)

వినండి; ఓపికలేకపోతే ఎట్లా? యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా మేము పోరాటం చేసి 5 నుండి 10 వేల రూపాయల వరకు ఋణాలు మాఫీ చేయించాము; రాష్ట్రంలో అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఆనాడు మేము ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ వైఫల్యం చెందింది; తెలుగుదేశం వారు మేము కలిసి పోరాటం చేశాము; కాంగ్రెస్ ఉపయోగించుకోలేదు; మేము ఋణాలు పూర్తిగా మాఫీ చేయమనడం లేదు; వడ్డీని మాఫీ చేయండి. వడ్డీ వ్యాపారస్థులు వీరి రక్తము పీల్చేస్తున్నారు. ఈ వడ్డీ వ్యాపారస్థుల విషయమై ఒక చట్టాన్ని తీసుకురండి. రైతులకు ఉన్న వడ్డీని మాఫీ చేయమని కోరుతున్నాను; రైతులు ఉద్యమం చేస్తున్నారు; వడ్డీ మాఫీ చేయమని మంత్రిగార్ని మరో మారు కోరుతూ, ఈ విషయమై మంత్రి గారు చెప్పాలని విజ్ఞప్తి చేస్తున్నాను;

శ్రీ కె. విద్యాధర రావు:- అధ్యక్షా, ఈనాడు ముఖ్యమంత్రి గారు సభలో లేకుండా వెళ్ళిపోయారని ఆరోపణలను ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ చేసింది. అది హాస్యాస్పదంగా ఉంది. రైతాంగం గురించి ఎంతో ఆందోళన చెందుతూ వరంగల్ లో ఆత్మహత్య జరిగిందంటే వెంటనే ముఖ్యమంత్రి గారు వెళ్ళి పరిస్థితిని సమీక్షించి అనేక చర్యలు తీసుకోవడం జరిగింది; రైతులకు సరైన సూచనలు ఇవ్వడానికి వరంగల్ జిల్లాకి సైంటిస్టులను, అధికారులను పంపించి చర్యలు తీసుకోవడం జరిగింది; రైతాంగం ఋణభారం పెరిగిపోయి నేరుగారి పోతున్నారనే, తీవ్రమైన నిర్ణయాలు తీసుకొంటున్నారని గ్రహించి రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితోనూ, కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఒక ప్రత్యేకమైన ప్యాకేజీని ప్రకటించడానికి చర్యలు తీసుకున్నాము; ఏ ప్యాకేజీ అయితే మూడు సంవత్సరాలు వరుసగా పంటలు కోల్పోతేనే రిజర్వు బ్యాంకు కన్సిడర్ చేస్తుందో దానిని అలా కాకుండా ఒక సంవత్సరం పంట కోల్పోయినా ఇచ్చేటట్లు మన ముఖ్యమంత్రి గారు రిజర్వు బ్యాంకుపై వత్తిడి తెచ్చి

రెండు సంవత్సరాల మారిటోరియం, 7 సంవత్సరాల రీ షెడ్యూల్ మెంట్ చేయడానికి ఆదేశాలు పొందడం జరిగింది. సన్న, చిన్నకారు రైతులు ఎవరికైతే ఇంట్రెస్టు రిబేటు ఉందో వారికి నాలుగు శాతం ఇవ్వడానికి కూడా ఆదేశాలు పొందడం జరిగింది. ఈనాడు లోన్స్ తిరిగి రెన్యువల్ చేయాలనీ, ప్రత్యేకమైన క్రొత్త లోన్స్ ఇవ్వాలని రిజర్వు బ్యాంకు ద్వారా ఆదేశాలు ఇప్పించింది. ఫైనాన్సియల్ ఇన్స్టిట్యూషన్స్ ద్వారా సింపుల్ ఇంట్రెస్ట్ పై 9 సంవత్సరాలు ఋణాలు జమ కట్టించుకొంటూ ప్రత్యుకమైన క్రొత్త ఋణాలు ఇప్పించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఈనాడు కేవలం రాజకీయమే ధ్యేయంగా పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ వారు తమది జాతీయ పార్టీ అని చెప్పుకొంటున్నారు. జాతీయ పార్టీకి జాతీయ విధానం లేదా? ఆంధ్ర రాష్ట్రానికి వచ్చే అప్పులు మాఫీ చేయాలి. ఎలక్ట్రిసిటీ ట్యారిఫ్ రద్దు చేయాలనిక కోరుతున్నారు. అదే, వారి ప్రభుత్వమే ఇతర రాష్ట్రాలలో ఉన్నా అక్కడ ఆత్మహత్యలు జరుగుతున్నా ఏమీ చేయడం లేదు. గతంలో ప్రకృతి వైపరీత్యాలు వచ్చాయి. దివిసీమలో టైడల్ వేవ్స్ వచ్చి అనేక ప్రమాధాలు సంభవించినప్పుడు ఏనాడు రైతాంగాన్ని ఈ విధంగా ఆదుకోలేదు. ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి రైతాంగాన్ని ఆదుకోడానికి చర్యలు తీసుకొన్నారు. ఈ విషయమై సంతోషించాల్సినది పోయి ఏదో మాట్లాడుతున్నారు. 133 కోట్ల రూపాయల యూరియా బస్తాల్లో ఒక్క బస్తామన రాష్ట్ర పరిధిలోకి రాకుండా దిగమింగిన ఆ నాయకులే ఈ ఆరోపణలు చేస్తున్నారు. ఇది ఎంత వరకు సమంజసమో ఆలోచించాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం సాధారణ రైతులకు ప్రభుత్వ సంస్థ నుండి ఋణాలు ఇప్పించడానికి సన్న, చిన్నకారు రైతులకు ఎక్కువ సంఖ్యలో ఇప్పించడానికి ఎక్కువ కృషి చేస్తోందని మనవి చేస్తున్నాను. అగ్రికల్చర్ రూరల్ ఇన్‌డెటెడ్‌నెస్ యాక్టు ఏదైతే ఉందో అది 1989 లో ల్యాప్స్ అయినది. దానిని తిరిగి రెన్యువల్ చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. రెన్యువల్ చేసి యింప్లిమెంట్ చేసే ముందు దాని ప్రభావం రైతాంగం పై పడుతుందని తెలియజేస్తున్నాను. ఈనాడు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయకపోతే ఈ యాక్టు రెన్యువల్ చేసి యింప్లిమెంట్ చేసినట్లయితే రైతాంగానికి ఎవరైతే ఈ 80 శాతం ప్రయివేటు మనీ లెండర్స్ నుంచి ఆర్థిక సహాయం పొందుతున్నారరో వారి వద్ద నుండి ఋణాలు రాకపోతే రైతులు మరింత బాధపడి నష్టపోతారు. ఈ విషయమై ప్రభుత్వం ఆలోచన చేసి వారితో సంప్రదించి ఈ అగ్రికల్చర్ రూరల్ ఇన్‌డెటెడ్‌నెస్ యాక్టు రెన్యువల్ చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకొంది. అనేక చర్యలు తీసుకొంది. రైతులకు ఇన్‌సెంటివ్స్ ఇవ్వడమే కాకుండా రైతులందరికి శిక్షణ, తగు సూచనలు ఇచ్చే విధంగా పరిశోధనతో బాటు ఎక్స్‌టెన్షన్ విభాగం కూడా పరిశీలించే విధంగా చర్యలు తీసుకొంటోంది.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అగ్రోకెమికల్స్ డివిజన్ విషయం చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అగ్రో కెమికల్స్ డివిజన్ విషయం ఆలోచిస్తే, ఈనాడు పబ్లిక్ అండర్‌టేకింగ్స్ దివాళా తీశాయన్న ఉద్దేశ్యంలో ప్రతిపక్ష నాయకులతో

సంప్రదించి ఆగ్రోకెమికల్స్ డివిజన్‌ను మూసి వేయడానికి నిర్ణయం చేయడం జరిగింది; అలాగే బాల్‌రెడ్డి గారు చెప్పిన రెండు సంస్థలను మూసి వేయడం జరిగిందని తెలియజేస్తున్నాను;

3.40

మ. Chairman:- All Papers deemed to have been laid on the table.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

A copy of A.P. Farmers Organisaion Rules, 1997, issued in G.O.Ms.No. 541, Irrigation and Command Area Development (C.A.D.IV) Department, dt. 27-12-1997, as required under Sec. 43(2) of A.P. Farmers Management of Irrigation Systems Act, 1997.

Chairman:- The House is adjourned to meet again tomorrow at 9-00 a.m., i.e., Friday, the 24th of April, 1998.

(The House then adjourned at 3.50 p.m. to meet again at 9-00 a.m. on Friday, the 24th of April, 1998.)

PRINTED BY THE COMMISSIONER OF PRINTING, AT LEGISLATIVE ASSEMBLY PRESS, HYDERABAD.